ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

27-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 85 పేజీలు: 10+4 వెల: 8.00


ఉగ్రదాడిపై దర్యాప్తునకు మేం సిద్ధమే: పాక్ ప్రధాని షరీఫ్

మానస సరోవర్ యాత్రకు రిజిస్ట్రేషన్లు షురూ!

5లో



నేటి సాయంత్రంలోపు పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లిపోవాలి: డిజిపి హారీష్‌కుమార్ గుప్తా

2లో

ఆర్థిక సంఘ నిధులు రూ.1,121.20 కోట్లు విడుదల

పంచాయితీలకు 70%,మండల పరిషత్తులకు 20%

జడ్పీలకు 10% శాతం కేటాయింపు

# పి4తోనే పేదరిక నిర్మూలన



శనివారం బుడగట్లపాలెంలో జరిగిన మత్స్యకారుల సేవ సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## త్వరలో ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తాం

## ముఖ్యమంత్రి చంద్రబాబు

**శ్రీకాకుళం ,ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. జిల్లాలోని ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీపీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నారో కూడా సమీక్ష చేస్తామని ఆయన పేర్కొన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది తన లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో అసమానతలు ఉండవని ఆయన వ్యాఖ్యానించారు. ఇబ్బందులు తెలుసుకుందామనే నేరుగా మీ దగ్గర కి వచ్చా, కార్యక్రమంలో భాగంగా సీ ఎం చంద్ర బాబు బుడగట్లపాలెం మత్స్యకారులతో ముఖా ముఖి అయ్యారు. మొదట పోలేష్, రామలక్ష్మీ దంపతులతో మాట్లాడారు. పోలేష్ మాట్లాడుతూ గ్రామంలో 600 కుటుంబాలు వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, సముద్రంలో అలల ఉధృతి సమయంలో బోట్లు తిరగబడి ప్రమాదాలకు గురవుతున్నామని సీఎంకు వివరించారు. ఫిషింగ్ హార్బర్ఏర్పాటు చేస్తే వేటకు >>2

# రూ.1096 కోట్లతో ఓడరేవులకు లింక్ రోడ్లు

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 6 పోర్టులను సమీపంలోని జాతీయ రహదారుల(ఎన్‌హెచ్'తో అనుసంధానించే రోడ్లను విస్తరించి, అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎన్‌హెచ్‌ల నుండి ఆయా పోర్టులకు చేరేందుకు ప్రస్తుతమున్న ఆర్ అండ్ బీ రాష్ట్ర రహదారులు(ఎన్ హెచ్‌లు)విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. కళింగపట్నం, భావనపాడు, గంగవరం, రవ్వ, నిజాం పట్నం, రామాయపట్నం పోర్టులకు అనుసంధానం చేసే 15 రోడ్లను ఎంపిక చేసింది. వీటిలో కొన్ని 3.75 మీటర్లు, మరికొన్ని 5.5 మీటర్ల వెడల్పుతో ఒకే వరుసలో ఉండగా, ఇంకొన్ని 7 మీటర్ల వెడల్పుతో రెండు వరుసలతో ఉన్నాయి. ఇలాంటి 344.34 కి.మీల మార్గాలను 10 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్నారు. ఇందుకు రూ.1096.18 కోట్లు వ్యయం అవుతుందని ఆర్ అండ్ బీ ఇంజనీర్లు అంచనా వేశారు. శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా పరిధిలోని భావనపాడు, కళింగపట్నం, పోర్టులను కోల్‌కత్తా-చెన్నై జాతీయ రహదారి-16కు అనుసంధానించే 6రోడ్ల విస్తరణకు ప్రతిపాదించారు. ఇందులో కళింగ పట్నం-శ్రీకాకుళం-పార్వతీపురం రోడ్డు, గార-చింతాడ రోడ్డు, కళింగపట్నం-పర్లాకిమిడి రోడ్డు, డోల-పోలాకి-నౌపాడరోడ్డు, కోటబొమ్మాళి-సంత బొమ్మాళి రోడ్డు, నౌపడ-వెంకటాపురం రోడ్లు కలిపి మొత్తం118.60 కి.మీలు ఉన్నాయి. >>2

# పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

**గుంటూరు విద్య,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. మొత్తం 1,56,964మంది విద్యార్థులు ఫీజు చెల్లించి నమోదు అయ్యారు. వీరిలో బాలురు 94,282, బాలికలు 62,682మంది ఉన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా 69సమన్వయ కేంద్రాల ఆధ్వర్యంలో 430పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉర్దూ మాధ్యమంలో హాజరయ్యే 55మంది విద్యార్థుల కోసం నంద్యాల గుంటూరు ప్రాంతాల్లో ప్రత్యేక పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 3,000 మంది విద్యార్థులు అప్లికేషన్ చేసుకున్నప్పటికీ, ఫీజుచెల్లించలేదు, వీరికోసం >>2



శ్రీనివాస రెడ్డి బావమరిది పరమేశ్వర రెడ్డి ఇంటికి విచారణకు వెళ్తున్న సిట్ బృందం

# సాక్షుల మృతిపై రంగంలోకి సిట్

## పరమేశ్వర్ రెడ్డిని విచారించిన బృందం, రంగన్న భార్యకు నోటీసులు

**పులివెందుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకా నంద రెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై విచారణ చేపట్టడానికి సిట్ రంగంలోకి దిగింది. వివేకా హత్య కేసులో మొత్తం ఆరుగురు సాక్షులు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల కీలక సాక్షి అయిన రంగన్న మృతితో ఈ కేసును కూటమి >>2








# మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం

**విజయవాడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగమైన ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పు తీసుకున్న వైకాపా మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతులు తిరిగి చెల్లించకపోవడంతో వారి ఆస్తుల వేలం దిశగా అడుగులు పడుతున్నాయి. కొంతకాలం పాటు కిస్తీలు సక్రమంగా చెల్లించినప్పటికీ ఐదేళ్ల నుంచి ముఖం చాటేశారు. సంస్థ బెంగళూరు బ్రాంచి ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపడంతో పాటు సంప్రదింపులు జరిపినప్పటికీ నిష్ఫలమే అయింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ >>2



# సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6వ వరకు రిమాండ్

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డిని సిట్ అధికారులు విజయవాడకు తీసుకువచ్చారు. నేడు ఆయన్ను ఏసిబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కీలక నిందితునిగా ఉన్నాడు. కేసులో ఎ-6గా ఉన్న ఆయన్ను సిట్ అధికారులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో అరెస్ట్ చేశారు. శనివారం విజయవాడకు తీసుకువచ్చారు. వైఎస్ జగన్ ప్రభుత్వం హయాం నాటి రూ.వేలకోట్ల విలువైన మద్యం కుంభకోణం కేసులో ఏ6గా ఉన్న ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో శుక్రవారం సాయంత్రం ఆయన్ను అదుపులోకి తీసుకుంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారం చేపట్టాక నూతన మద్యం >>2






శనివారం మత్స్యకారుల మహిళలతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# పి4తో పేదరిక నిర్మూలన

>> తగ్గుతాయని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వంలో వలలు, మోటార్లు వంటివేమీ మత్స్యకారులకు అందించలేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మీ సమస్యలు నేరుగా వినేందుకు బుడగట్లపాలెం వచ్చానని, ఏం చేస్తే మీ జీవితాలు బాగుపడతాయో అడిగి తెలుసుకోవడానికే వచ్చానన్నారు. మత్స్యకారుల సేవ పథకంలో భాగంగా రూ.20 వేలు ఆర్థికసాయంగా వేట నిషేధ సమయంలో ఇస్తున్నామని, మీ పిల్లల్ని చదివించుకోవడానికి ఇబ్బంది లేకుండా వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున ప్రతి చదువుకునే బిడ్డకు ఇస్తామన్నారు. త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి, ఇతర వసతులు కల్పిస్తాం : సీఎం అనంతరం మరో మత్స్యకార బృందం వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు కారి రాంబాబు, సీతోగ్య, ఎర్రయ్యతో మాట్లాడారు. ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇతర అవకాశాలు కల్పిస్తే ఎంతమేర ఆదాయం పెరుగుతుందని ఆయన వారిని ప్రశ్నించారు. ఇప్పుడు వచ్చేదానికంటే అదనంగా 50 శాతం వస్తుందని మత్స్యకారులు బదులిచ్చారు. మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని, అందుకే మీకోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెడుతున్నామని సీఎం అన్నారు. అనంతరం ఎండుచేపల వ్యాపారులు లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు.

## రూ.1096 కోట్లతో ఓడరేవులకు లింక్ రోడ్లు

>> విశాఖపట్నంలోని గంగవరం పోర్టును ఎన్‌హెచ్-16తో కనెక్ట్ చేసే 3 రోడ్లను గుర్తించారు. ఎలమంచిలి-గాజువాక రోడ్డు, అనకాపల్లి-పూడిమడక రోడ్డు, పరవాడ-అనకపల్లి రోడ్లను మొత్తం 56.55 కి.మీలు విస్తరిస్తారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రవ్వ పోర్టు నుండి కత్తిపూడి-ఒంగోలు ఎన్‌హెచ్-216కు అనుసంధానం చేసే 3 రోడ్లను ఎంపిక చేశారు. అమలాపురం-చల్లపల్లి రోడ్డు, కాత్రేనికోన-చల్లపల్లి రోడ్డు, అనంతవరం-ఒల్లంకూరు రోడ్లను 42.24 కి.మీల మేర అభివృద్ధి చేయనున్నారు. బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం పోర్టుకు వెళ్ళే గుంటూరు-చీరాల రోడ్డు, రేపల్లె-నిజాంపట్నం రోడ్డు, మాచవరం-అలూ ్లరి-నిజాంపట్నం రోడ్లలో 98.90 కి.మీలు విస్తరించనున్నారు. ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం పోర్టుకు కనెక్ట్ చేసే కందుకూరు-గుడ్లూరు-తెట్టు రోడ్డును 27.95 కి.మీల మేర 10 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నారు.

## సాక్షుల మృతిపై రంగంలోకి సిట్

>> ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. వరుసగా సాక్షులు మృతి చెందడం అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇటీవల చనిపోయిన రంగన్న కేసును పోలీసులు తిరగదోడుతున్నారు. రంగన్నకు ముందు వరుసగా సాక్షులైన కె . శ్రీనివాసరెడ్డి 2019 సెప్టెంబర్ మూడవ తేదీన, వైయస్ జగన్ వాహన డ్రైవర్ నారాయణ యాదవ్ 2019 డిసెంబర్ ఆరవ తేదీన, డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఓ ఎస్ భారతి తండ్రి 2020 అక్టోబర్ మూడో తేదీన, గంగాధర్ రెడ్డి 2022 జూన్ నెల, డాక్టర్ అభిషేక రెడ్డి 2025 జనవరి 10వ తేదీన ఐదుగురు సాక్షులు మరణించారు. దీంతో గత కొంతకాలంగా పులివెందులలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో సిట్ బృందం విచారణను వేగవంతం చేసింది. పట్టణంలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ రెడ్డి బావ మరిది కసునూరు పరమేశ్వర్ రెడ్డి ఇంటికి శనివారం సిట్ బృందము వెళ్లి ప్రత్యేక వాహనంలో విచారణ కోసం లింగాల పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లారు. అక్కడ సుదీర్ఘంగా విచారించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అలాగే ఈ కేసులో మరో కీలక సాక్షి మృతుడు రంగన్న భార్య సుశీలమ్మను విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసు ఇచ్చారు. వివేకా కేసులో సాక్షులుగా ఉన్న వారి మృతి వెనక మిస్టరీ ఏంటి అన్న దానిపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టినట్టు తెలుస్తుంది. రంగన్న పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోనునట్లు తెలియ వస్తోంది.

## పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

>> కన్వీనర్ ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ కేంద్రాల్లో ఫీజు చెల్లించి హాల్ టిక్కెట్ పొందే సదుపాయం కల్పించారు. ఈ అవకాశం కేవలం ఫీజు చెల్లించలేకపోయిన విద్యార్థులకే. కొత్తగా అప్లికేషన్ చేసుకునే అవకాశం లేదు. ఆయా విద్యార్థులు 30వ తేదిన సమీప పరీక్షాల కేంద్రంలో ఫోటో ఆధార్‌కార్డు, ఫీజు సాధారణ విద్యార్థులకు రూ.400లు, ఎస్సీఎస్టీ విద్యార్థులకు రూ.100చెల్లించి హాల్ టిక్కెట్ పొందవచ్చు. స్టడీ మెటీరియల్ అండ్ హెల్ప్‌లైన్ వివరాలు పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ (తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలు), మాదిర ప్రశ్నాపత్రాలు, హెల్ప్‌లైన్ కేంద్రాల వివరాలు ఇవీ అన్నీ www.polycetap.nic.in వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సకాలంలో పొందుతూ పరీక్షా ఏర్పాట్లను

# రూ.1000కోట్ల భూకుంభకోణంపై
# ఇడి సోదాలు

**న్యూఢిల్లీ:** గోవాలో భారీ భూ కుంభకోణం బయటపడింది. సుమారు వెయ్యి కోట్ల విలువైన ల్యాండ్ స్కామ్‌ను గుర్తించారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెండురోజులపాటుపలు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. గురు, శుక్రవారాల్లో తనిఖీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా సోదాలు చేపట్టారు. రోహన్ హర్‌మాల్కర్ ఈ భూ కుంభకోణంలో కీలక సూత్రధారి అని తేలింది. వెయ్యి కోట్ల మేర విలువైన ప్రాపర్టీ డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రోహన్ హర్‌మాల్కర్ 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేవారు. బీజేపీ టికెట్ నిరాకరించడంతో అతను ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచాడు. భూ కుంభకోణం వెనుక అతనే మాస్టర్‌మైండ్ అన్న ఆరోపణలు వస్తున్నాయి. నిజమైన హక్కుదారులకు చెందిన భూమిని అక్రమ రీతిలో, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రెవన్యూ రికార్డులను కూడా తారుమారు చేసినట్లు రోహన్‌పై కేసు బుక్కైంది. వ్యక్తిగత, ఫ్యామిలీ ఎస్టేట్‌లకు చెందిన భూముల్ని.. అక్రమ రీతిలో అమ్మేసి.. తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు అధికారులు పేర్కొన్నారు. అక్రమ భూ మార్పిడి కేసులను పరిష్కరించేందుకు గోవా సర్కారు 2022 జూన్ 15వ తేదీన సిట్‌ను ఏర్పాటు చేసింది. ఫోర్జరీ డాక్యుమెంట్లతో భూమి ఆక్రమణకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు 100కుపైగా ఉన్న ప్రాపర్టీలకు చెందిన 44 ఎఫ్ఐఆర్‌లను సిట్ విచారించింది. పురావాస్తు శాఖకు చెందిన అధికారుల్ని ఈ కేసులో అరెస్టు చేసింది. ల్యాండ్ గ్రాబింగ్ కేసుల్ని విచారించేందుకు బాంబే హైకోర్టు మాజీ జస్టిస్ వీకే జాదవ్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# జమ్ముకాశ్మీర్‌లో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు కూల్చివేత

### ముష్కరుల ఏరివేతలో భాగంగా భద్రతా దళాలు గాలింపు ముమ్మరం

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రమూకల దాడి తర్వాత ముష్కరుల ఏరివేతకు భద్రతా దళాలు గాలింపుచేపట్టాయి. లష్కరే తోయిబా ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు అనుమానితులకోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈక్రమంలోనే వారి ఇళ్లను వెతికి వాటిని ధ్వంసంచేస్తున్నాయి. జమ్ముకాశ్మీర్ వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చేసాయి. షోపియాన్‌లోని చోటిపోరా గ్రామంలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మదక్ష నివాసాన్ని భద్రతా బలగాలు పేల్చేసాయి. మూడునాలుగేళ్లుగా ఉగ్రసంబంధిత కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్నాడని అధికారుల వాదన. కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో చురుకుగా ఉన్న టెర్రిస్ట్ జాహిద్ అహ్మద్ నివాసాన్ని ధ్వంసంచేసారు. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్‌షేక్ నివాసం కూడా పేల్చేసారు. 2023 జూన్‌నుంచి ఇతడు దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఉన్నాడు. కుల్గాంలోని ముర్రాన్‌ప్రాంతంలో ఉగ్రవాది అహసన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో కూల్చారు. అహసన్ 2018లో పాకిస్థాన్ వెళ్లి ఉగ్రశిక్షనను తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత కాశ్మీర్‌లోయలోకి తిరిగొచ్చి ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు నిఘా ఏజెన్సీలు తెలిపాయి. పుల్వామాలోని కాచిపోరా ప్రాంతంలో హారిస్ అహ్మద్ అనే ఉగ్రవాదిఇంటిని బాంబులతో కూల్చేసారు. 2023నుంచి లష్కరే తరపున చురుకుగా పనిచేస్తున్నట్లు అధికారులు అంచనా. ఈ ఐదుగురిపైనా ఇప్పటికే పలు కేసులునమోదయ్యాయి. పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరుల్లో ఆదిల్‌హుస్సేన్ థోకర్ మరో ఉగ్రవాది ఆసిఫ్ షేక్ ఇళ్లు నేలమట్టం అయ్యాయి. వేరువేరు పలేడు ఘటనల్లో ఇవి ధ్వంసం అయ్యాయి. వారి ఇళ్లల్లో అప్పటికే బాంబులు అమర్చి ఉన్నాయని భద్రతా బలగాలను ట్రాప్‌చేయడంకోసమే వాటిని యాక్టివేట్‌చేసారని పోలీసుల అనుమానం. అలాగే కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దరు అనుచరులను భద్రతా దళాలు శనివారం అరెస్టుచేసాయి. ఖైమోహ్‌ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే వారిపేర్లు ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.

## భారత్‌కు వార్నింగ్ ఇస్తున్న బిలావల్ భుట్టో

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ చైర్మెన్ బిలావల్ భుట్టోజర్దారీ ఇండియాకు వార్నింగ్ ఇచ్చారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత సర్కారు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని బిలావల్ ప్రస్తావించారు. సింధూ నదీ వ్యవహారంలో భారత ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయానికి గట్టిగా బదులిస్తామని బిలావల్ తెలిపారు. భారత్ తన నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకున్నట్లు ఆయన ఖండించారు. సింధూ జలాలు మావే అని, అవి ఎప్పటికీ మా నీళ్లే అని, ఆ నదిలో మా నీళ్లు అయినా పారాలి లేక మీ రక్తమైనా పారాలని అని బిలావల్ తన వార్నింగ్‌లో పేర్కొన్నారు. సింధూ నదిపై కొత్తగా కెనాల్స్ నిర్మించే అంశం గురించి ఇటీవల పాకిస్థాన్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. పరస్పర అంగీకారం లేకుండా కెనాల్స్ నిర్మించరాదు అన్న



అభిప్రాయాన్ని అక్కడ స్థానకి ప్రభుత్వాలు నిర్ణయిం చాయి. ఈ నేపథ్యంలో సుకుర్‌లో జరిగిన బహిరంగ సభలో బిలావల్ భుట్టో ప్రసంగించారు. ఈ అంశంలో పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీల మధ్య అగ్రిమెంట్ కుదిరినట్లు పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల ఆమోదం లేకుండా సింధూ నదిపై కొత్తగా కాలువలు నిర్మించరాదు అని పాక్ ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. సింధూ నదిపై మరోసారి దాడి జరుగుతోందని బిలావల్ ఆరోపించారు. ఈసారి భారత్ ఆ ప్రయత్నానికి ఒడి గట్టిందన్నారు. పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అంశంలో పాకిస్థాన్‌ను తప్పుగా ఆరోపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తమ దేశం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మోదీ తన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు పాకిస్థాన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు బిలావల్ పేర్కొన్నారు. దానిలో భాగంగానే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో నదిని రక్షించుకునేందుకు, ఇండియాపై పోరాటం కొనసాగుతుందన్నారు. ఇండియా తన ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు.



వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్‌ఫ్రాన్సిస్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

# పోప్‌ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి

### వాటికన్ వెలుపల బాసిలికాలో అంత్యక్రియలు

**వాటికన్ సిటీ, ఏప్రిల్ 16:** రోమన్ క్యాథలిక్ మతగురువు, వాటికన్‌సిటీ ప్రధాన క్రైస్తవ ప్రచారకుడు పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేలాది మంది అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి సుమారు 2.5 లక్షల మందికి పైగా విశ్వాసులు, ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతలు, ప్రముఖులు హాజరై దివంగత పోప్‌కు తుది వీడ్కోలు పలికారు. భారత ప్రభుత్వం తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఈ అంత్యక్రియలకు హాజరైంది. సెయింట్ పీటర్స్ బాసిలికా ప్రాంగణంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలకు కార్డినల్ జియోవన్నీ బటిస్టా రే నేతృత్వం వహించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కార్డినల్స్, ఆర్చ్‌బిషప్‌లు, బిషప్‌లు, మత గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్డినల్ రే మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ ప్రజల మనిషి అని, అందరి పట్ల విశాల హృదయంతో వ్యవహరించారని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ చివరి క్షణం వరకు తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. "గత ఈస్టర్ ఆదివారం నాడు కూడా తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పటికీ, సెయింట్ పీటర్స్ బేసిలికా బాల్కనీ నుంచి ఆయన మనందరినీ ఆశీర్వదించిన దృశ్యం మన మదిలో చిరకాలం నిలిచిపోతుంది" అని కార్డినల్ రే పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల జరుగుతున్న నష్టాన్ని చూసి పోప్ తీవ్రంగా కలత చెందారని, శాంతి స్థాపన కోసం, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పిలుపునిచ్చారని ఆయన వివరించారు. అంత్యక్రియల ప్రార్థనల అనంతరం, పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో రోమ్‌లోని బేసిలికా డి శాంటా మారియా మగ్గియోరేకు తరలించారు. పోప్ ఫ్రాన్సిస్ తన వీలునామాలో పేర్కొన్న ప్రకారం, వాటికన్ గోడల వెలుపల ఈ బాసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేశారు. శతాబ్ద కాలంలో వాటికన్ వెలుపల ఖననం చేయబడిన తొలి పోప్... పోప్ ఫ్రాన్సిస్ కావడం గమనార్హం. కార్డినల్ కెవిన్ ఫారెల్ ఆధ్వర్యంలో ఖనన ప్రక్రియ పూర్తయింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా శాసనసభ డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా తదితరులు భారత ప్రతినిధి బృందంలో ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులు డి సిల్వా, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, బ్రిటన్ యువరాజు విలియం, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్‌మర్ సహా పలువురు ప్రపంచ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా రోమ్ నగరం అంతటా 2000 మందికి పైగా పోలీసులను మోహరించారు.



పోప్ ఫ్రాన్సిస్ పార్ధీవ్ దేహం వద్ద నివాళి అర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## నేటి సాయంత్రంలోపు పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లిపోవాలి:డిజిపి

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు ఈ నెల 27 లోపు, వైద్యసేవల నిమిత్తం మెడికల్ వీసా మీద వచ్చిన వారు 29వ తేదీలోపు దేశం విడిచి వెళ్ళిపోవాలని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలో అక్రమంగా ఉండే పాకిస్థాన్ జాతీయులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్రంలో వారెక్కడెక్కడఉన్నారో గుర్తించి పాకిస్థాన్‌కు పంపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్థిక సంఘ నిధులు రూ.1,121.20 కోట్లు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఏపీకి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గ్రామీణ సంస్థల కోసం 15వ ఆర్థిక సంఘం గ్రాంట్స్ విడుదల చేసింది. ఈ గ్రాంట్స్ క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.1,121.20 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇందులో పంచాయితీలకు 70%, మండల పరిషత్తులకు 20%, జిల్లా పరిషత్తులకు 10%కేటాయించింది. 2024-25సంవత్సరానికి రెండోవిడతగా కేంద్రంనుండి నిధులు విడుదల య్యాయి. జనాభాఆధారంగా గ్రామీణ స్థానికసంస్థల బ్యాంకుఖాతాల్లో పంచాయితీరాజ్ శాఖ జమచేయనుంది.

## మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం

>> కార్యకలాపాలకు రుణాన్ని వినియోగించారు. రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు, వడ్డీ కలిపి ఇంకా రూ.340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రతిపాదన ఉందని హెచ్‌ఎఫ్‌ఎల్ ప్రతినిధులు అంగీకరించలేదు. రుణం తీసుకున్న మొత్తానికి నెలసరి వాయిదా రూ.3.40 కోట్ల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం భారంగా మారినందున తొలుత తక్కువ మొత్తం తీసుకుని చెల్లింపు మొత్తాన్ని క్రమేణా పెంచాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదననూ హెచ్‌ఎఫ్‌ఎల్ తిరస్కరించింది. రుణాలు చెల్లించడం ఆపేసినందున హెచ్‌ఎఫ్‌ఎల్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ప్రస్తుతం కేసు పెండింగ్‌లో ఉంది. రుణ నిబంధనలకు అనుగుణంగా బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ స్పందన రాలేదు. మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు.

## వైభవంగా శివపంచాయతన కృష్ణశిల దేవాలయ గర్భాలయ త్రిపీఠ స్థాపన

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డునగల శ్రీశివపంచాయతన కృష్ణశిల దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది.

వేదమంత్రాలు, మంగళ వాయి ద్యాల నడమ జగద్గురు శ్రీకంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు శ్రీశంకరవిజయేంద్ర సరస్వతి మహాస్వామి దివ్యానుగ్రహంతో కంచి పీఠ ఆస్థాన సిద్ధాంతి శ్రీలక్కావజ్ఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి పర్యవేక్షణలో నిర్మాణ కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయి.

కాగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవంలో ధర్మప్రచారకులు, తాత్వికులు చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి, జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, పెద్ద సంఖయలో భక్తులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య రా.1.00
అశ్వని రా.12.38
వర్జ్యం ఉ.9.02-10.26
దు.సా.4.41-5.32
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా దాలుస్తాయి.

**వృషభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలు అంతంత మాత్రంగా ఉంటాయి.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తు సేకరణ.

**సింహం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలత. వస్తులాభం.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధన వ్యయం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** కుటుంబంలో ఒత్తిడులు ఎదురైన అనగమించి ముందుకు సాగుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు నిదానంగా కుదురుతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో కొంత చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. సోదరుల కలయిక.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. వస్తు సేకరణ.

**మీనం:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందదారు. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6వ వరకు రిమాండ్

>> విధానం ముసుగులో నెలనెలా రూ.50 నుంచి రూ.60 కోట్ల రూపాయల మేర ముడుపులు కొల్లగొట్టేందుకు జగన్ ముఠా నిర్వహించిన ప్రతిసమావేశంలో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

**శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్ర:** నంద్యాలలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌కు చెందిన డిస్టిలరీలో ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున జే బ్రాండ్లు ఉత్పత్తి చేయించారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు వాటికే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారు. మద్యం సరఫరా ఆర్డర్లను అడ్డుపెట్టుకుని ముడుపులు వసూలు చేయొచ్చనే ఆలోచన అందించటంలోనూ శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్రగా సిట్ ఇప్పటికే గుర్తించింది. ముడుపుల 20 శాతానికి పెంచారు. మద్యం కుంభకోణం కుట్రదారులంతా కలిసి ముడుపుల వసూళ్ల ప్రణాళిక సిద్ధం చేశాక సజ్జల శ్రీధర్‌రెడ్డే హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముడుపులు చెల్లించే కంపెనీలకే మద్యం సరఫరా ఆర్డర్లు ఇస్తామని కాదంటే తీవ్రంగా నష్టపోతారని బెదిరించారు. కొన్ని డిస్టిలరీల ప్రతినిధులు మూలధరపై 12 శాతం ముడుపులు చెల్లించేందుకు అంగీకరించారు. తర్వాత కొద్ది రోజులకే ముడుపుల మొత్తాన్ని 20 శాతానికి పెంచేశారు. 2019లో వైకాపా అధికారం చేపట్టాక నూతన మద్యం విధానం ముసుగులో నెలా నెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు ఎలా కొల్లగొట్టవచ్చనే దానిపై చర్చించేందుకు నిర్వహించిన సమావేశాలన్నింటిలోనూ వైకాంగ్రెసస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి, అప్పట్లో ఆ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి, నాటి ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బడీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. సజ్జల శ్రీధర్‌రెడ్డికి చెందిన ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, సన్‌హాక్ ల్యాబ్స్, డీకార్ట్ లాజిస్టిక్స్ మధ్య రూ.60 కోట్ల రూపాయల మేర డబ్బు రూటింగ్ జరిగింది. డీకార్ట్ లాజిస్టిక్స్ నుంచి ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్‌ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి రూ.5 కోట్ల రూపాయలు జమవగా ఈ అనుమానాస్పద లావాదేవీల్లో శ్రీధర్‌రెడ్డి ప్రమేయముందని సిట్ గుర్తించింది. ఆయన్ని విజయవాడకు తీసుకుని వచ్చిన ఏసీబీ ఆయనను విచారించి, రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపింది. ఈ కేసులో ప్రధాన కుట్రదారుల్లో శ్రీధర్‌రెడ్డిని ఆరో నిందితుడిగా చేర్చిన సిట్ చేర్చింది.. వచ్చే నెల 6 వరకు కోర్టు రిమాండ్ విధించింది. సజ్జల శ్రీధర్ రెడ్డితో కలిపి లిక్కర్ కేసులో ఇప్పటివరకు అరెస్టుల సంఖ్య మూడుకు చేరింది.



పంట కాలువల్లోకి దూసుకెళ్లి ప్రైవేటు బస్సు

# పంట కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

## 30 మందికి గాయాలు

**నాగలాపురంన్రారాయణవనం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం వేంబాగం పంచాయతీ హెచ్‌డిఎసీ కాలనీ సమీపంలో శ్రీసిటీకి చెందిన ఓ ప్రైవేటు బస్సు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా పంట పొలాల్లోని కాలువలోకి బస్సు దూసుకెళ్లడంతో బస్సు లోకి 30మంది కార్మికులకు గాయాలు ఏర్పడినది. గాయపడ్డ వారిలో 10మంది మాత్రమం తీవ్రగాయాలు ఏర్పడడంతో మెరుగైన వైద్యం కోసం స్థానిక పోలీసులు నగరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎస్ఐ సునీల్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు నాగలాపురం మండలం వడ్లకుప్పం గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ అరవింద్ నిర్లక్ష్యంగా బస్సును అతివేగంతో నడపడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులను నగరి, నాగలాపురం ఆస్పత్రికి 108 వాహనాల్లో తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్టు చెప్పారు. స్పందించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం : ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెంటనే క్షతగాత్రుల వివరాలను తెలుసుకొని ఫోన్ పరామర్శించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని నగరి ఏరియా ఆస్పత్రి డాక్టర్ ప్రభావతితో పాటు నాగలాపురం డాక్టర్లతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించి అవసరమైతే తిరుపతి రుయాకు తరలించాలని సూచించారు.



## అక్రమ కేసులతో కార్యకర్తలను వేధిస్తున్నారు : సజ్జల

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి పాలన అన్యాయంగా సాగుతోందని వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఆధారాలు లేని కేసులు పెట్టి వైకాంగ్రెస్ పార్టీ నాయకులను వేధిస్తున్నారని అభియోగించారు. వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాంగ్రెస్ పార్టీ నాయకులపై పెట్టిన కేసుల్లో ఎక్కడా ఆధారాలు లేవని, కేసులు పెట్టడం కోసం ఫిర్యాదులు సృష్టిస్తున్నారని తెలిపారు. కేసులు పెట్టిన పోలీసులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నా పోలీసులు తీసుకోవడం లేదని, వాటిపైనా కోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తామని అన్నారు. అధికార పార్టీ సోషల్ మీడియాలో అన్యాయంగా విమర్శలు చేస్తుంటే కనీసం పట్టించుకోవడం లేదని, ప్రతిపక్షం వాళ్ల పోస్టు పెడితే వెంటాడి మరీ కేసులు పెడుతున్నారని అన్నారు. డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుతో ఉద్యోగుల్లో తీవ్ర భయం పట్టుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారితే ఇప్పుడు కేసులు పెట్టిన పోలీసులు, వారిని ప్రోత్సహించిన వారి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. రాజధాని విషయంలో ఎంతవరకు అవసరమో అంత వరకే కట్టుకుంటే సరిపోతుందని, అనవసరంగా అప్పులు చేసి వాటిని మరలా ప్రజల నుండి వసూలు చేసే పనిపెట్టుకుంటే ఇప్పటికే అల్లాడుతున్న ప్రజలు మరీ ఇబ్బందుల్లో పడతారని తెలిపారు.

## ఎన్ఐ యాక్టు కేసులో హోటల్ ఎండి అరెస్టు

**తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో పేరెన్నికగన్న ఓ హోటల్ ఎండిని ఎన్ఐ యాక్టులో తిరుపతి పోలీసులు అరెస్టుచేశారు. తదుపరి అతనిని కోల్‌కతా కోర్టు ఆదేశాలతో ఆ రాష్ట్రపోలీసులకు అప్పగించారు. తిరుపతికి చెందిన పారిశ్రామికవేత్త మయూర హోటల్‌ను నిర్వహించారు. ఆయన సారథ్యంలో ఆయనకు చెందిన చక్కెరఫ్యాక్టరీకూడా నడిచేది. అయితే కరోనా సమయంలో తీవ్రంగా ఆర్థికంగా నష్టాలు రావడంతో హోటల్, చక్కెరఫ్యాక్టరీ మూసివేశాడు. గత కొన్నేళ్ళుగా ఆయన బాధితులకు దూరంగా ఉంటున్నాడు. కోల్‌కతకు చెందిన టెరాయ్ ఓవర్సీస్‌సంస్థకు 2014లో చక్కెర సరఫరాకోసం భారీ మొత్తంలో నగదు తీసుకున్నాడు. అందులో భారీగానే తిరిగి చెల్లించాడు. ఇంకా బకాయిలు ఉండటంతో రుణదాత కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం ఆదేశాలతో తిరుపతి పోలీసులు ఆయనను ఆ పోలీసులకు అప్పగించింది.

# మత్స్యకారుల సేవలో పథకం కింద తడ జాలర్లకు రూ. 3.32 కోట్లు లబ్ధి



కలెక్టర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యేల చేతులమీదుగా మెగా చెక్కు అందుకుంటున్న తడ పులికాట్ జాలర్లు

**తడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార సముద్ర చేపల వేట నిషేధ భృతి పంపిణీ చేసింది. ఇందులో తిరుపతి జిల్లాకు సంబంధించి తడ మండలంలోని పులికాట్ జాలర్లకు రూ. 3.32 కోట్ల సాయం అందజేసారు. జిల్లాలో తడ మండలంలోనే అధికంగా లబ్ధిదారులు ఉండడంతో శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి తడ జాలర్లు ఉత్సాహంగా తరలివెళ్ళారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ చేతులు మీదుగా మెగా చెక్కు అందుకున్న వారిలో తడ జాలర్లే ఎక్కువగా ఉన్నారు. మండలంలో మొత్తం 1661 మందికి ఈ సాయం అందింది. 316 బోట్లు ద్వారా తడ మండలంలోని 16 కుప్పాల జాలర్లు వేటకు వెళ్ళుతూ విరామ సమయంలో ఈ లబ్ధి పొందారు. 57 మంది లబ్ధిదారుల పేర్లు వివిధ కారణాలతో తొలగించబడ్డాయి. 3 కోట్ల 32 లక్షల 20 వేల రూపాయిలు తడ మండలానికి సంబంధించి సాయం అందింది. సూళ్ళూరుపేట నియోజకవర్గంలో సూళ్ళూరుపేట మండలానికి సంబంధించి 24 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు 20 వేల రూపాయిలు చొప్పున సాయం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో వేట నిషేధ సమయంలో ఇంత పెద్ద మొత్తం సాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాల్యెం గ్రామంలో మత్స్యకార భృతిని అందజేయగా తిరుపతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 3947 మంది లబ్ధిదారులు ఉండగా వారికి 7 కోట్ల 89 లక్షల 40 వేల రూపాయిలు సాయం అందించారు. ఇందులో అత్యధిక లబ్ధిదారులు తడ మండలంలోనే ఉండడం చేత పులికాట్ జాలర్లను కూడా ఇందులో చేర్చడం పట్ల పులికాట్ జాలర్ల సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బొమ్మన్ శ్రీధర్, వివిధ గ్రామాలకు చెందిన బొమ్మన్ పళణి, జయపాల్, సుధాకర్, తడ దేశప్పన్, పరమన్, రామాపురం దేశప్పన్, తదితరులు పాల్గొన్నారు.

# షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు భూకేటాయింపులపై సమగ్ర విచారణ చేయండి: డిసిఎంపవన్ కళ్యాణ్

### - తిరుపతిలోని దివ్యరామం క్షేత్రంలో చెట్లు నరికేయడంపై విచారణకు ఆదేశం
### - శేషాచలంలో ఫెన్సింగ్ ధ్వంసంపైనా నివేదిక కోరిన డిప్యూటీ సిఎం



**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని ఆరోపణలపై విచారణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు, విచారణంశాలపై తక్షణం నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. షిరిడీ సాయి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ భూముల క్రమబద్ధీకరణ చట్టం 1980 నిబంధనలు పూర్తిగా గాలికి వదిలేశారని, అటవీ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించి కేటాయింపులు జరిపారనే అభియోగాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ దృష్టిపెట్టారు. ఈ అంశంపై అధికారులతో సమీక్షించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, కేటాయింపుల ప్రక్రియపైనా వివరాలు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. తిరుపతిలోని శేషాచలం అడవులకు ఆనుకుని ఉన్న ఉపాధ్యాయనగర్ గ్రాండ్ వాల్ట్ రోడ్డులో అటవీ సరిహద్దు కంచె ధ్వంసం కావడంతో వన్యప్రాణులు దప్పిక కోసం, తిండి కోసం బయటకు వస్తూ ప్రాణాపాయ పరిస్థితిలోకి వెళ్తున్నాయని కథనాలపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి అటవీ, బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ పరిధిలో ఉన్న ఫెన్సింగ్ కు తగిన మరమ్మతులు చేయాలని అటవీ అధికారులను ఆదేశించారు. శేషాచలం పరిధిలో మానవ ఆవాసాలకు అనుసంధానం అయిన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నీటి తొట్టెల ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే వన్యప్రాణుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శేషాచలం పరిధిలో ఉన్న కంచె పాడవడానికిగల కారణాలను తా లి య ం జే య ా ల ని ఆదేశించారు. దివ్యారామం చెట్లు నరికేయడంపై పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. తిరుపతిలో శేషాచలం అడవుల పరిధిలో అటవీ శాఖ అత్యంత సుందరంగా నిర్మించిన దివ్యారామం క్షేత్రంలో జంగిల్ క్లియరెన్స్ సందర్భంగా చెట్లు నరికేయడంపై ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై తిరుపతి దివ్యారామంలో చెట్లు నరికివేతలో నిబంధనల ఉల్లంఘనపై విచారణ అధికారిగా పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావును నియమిస్తూ అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము ఉత్తర్వులు జారీ చేశారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు, వీటి వల్ల ప్రజాదరణ తగ్గదు

### - మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**విజయవాడ ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ కేసులతో తమ పార్టీ కార్యకర్తలను భయపెట్టలేరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సారసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఒక వ్యాఖ్య చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ఏమవుతుందని ప్రశ్నించారు. జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచి వేయలేరని ఆయన స్పష్టం చేశారు. గతంలో తనను 16 నెలలు జైలులో పెట్టారని పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో పార్టీ ఉందని, ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారని పేర్కొన్నారు. జగన్ వ్యాఖ్యలు హేతుబద్ధమైనవి, మద్యం కేసుతో పాటు సీనియర్ పోలీసు అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను అరెస్టు చేయడంపై ఆయన స్పందించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. ఇందుకోసం కొందరు రిటైర్డ్ పోలీసు అధికారులను కూడా ఉపయోగించుకుంటున్నారని చెబుతారు. ఆ తర్వాత తమ రెడ్‌బుక్‌ను పై స్థాయికి తీసుకురావడానికి ప్రయత్నాలు ఆరంబించారు. దీనికి తగ్గట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కూడా ఈ కేసుపై చర్చించారని అనుకోవాలని పైకి పోలవరం బనకచర్ల తదితర అంశాలపై షాను కలిసినట్లు ఎల్లో మీడియాలో వార్తలు రాయించుకున్నారు. ఆ పత్రికలలోనే జగన్‌పై మద్యం కేసు విషయంపై కూడా మాట్లాడారని తెలిపారు అంటే గంలో కాంగ్రెస్‌తో కుమ్మక్కై పెట్టినట్లుగానే ఈసారి బీజేపీతో ఒప్పందమై ఇలాంటిదేదో చేయాలని చూస్తున్నట్లు ఉన్నారు. 2014 టర్మ్‌లో బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడు ప్రధాని మోడీని చంద్రబాబు కలిసినప్పుడల్లా కేవలం జగన్ కేసులపై ఏదో ఒకటి చేయాలని కోరుతుండేవారిన అప్పటి బీజేపీ అధ్యక్షుడు ఇప్పటి టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆ రోజుల్లో పలుమార్లు చెప్పేవారు అదే తరహాలో ఇప్పుడు కూడా బీజేపీ పెద్దలతో సంప్రదించి తన కుట్ర ప్లాన్ అమలు చేయాలని తలపెట్టినట్లు అనుమానాలు వస్తున్నాయి. జగన్‌పై 2011 లో పెట్టిన కేసులు ఏమిటి? ఆయన కంపెనీలలో కొందరు పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని అందులో క్విడ్ ప్రోక్ జరిగిందని సీబీఐ ఆరోపించింది. అయితే ఇందుకు సంబంధించిన ఏ కంపెనీ కూడా జగన్‌పై ఫిర్యాదు చేయలేదు. అలాగే ప్రభుత్వం, మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలతో జగన్‌కు సంబంధం లేదు. అయినా తన కంపెనీలు ఏర్పాటైన మూడేళ్ల తర్వాత కక్షపూరితంగా కేసులు పెట్టారు. జగన్‌ను ప్రజా క్షేత్రంలో ఓడించాలేమన్న భయంతో చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఏపీలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంపై వచ్చిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా వ్యవహరించి కాంగ్రెస్‌కు అండగా నిలిచారు.

# మామూళ్ల కోసం వచ్చిన అధికారులపై ఎదురు తిరిగిన మెడికల్‌షాపు నిర్వాహకులు

## ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఘటన

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** మాముళ్ళ కోసం ఔషధ నియంత్రణ అధికారులు తరచుదాడులు చేస్తున్నారంటూ ఎన్టీఆర్ జిల్లా నందిగామల్లో ఔషధ నియంత్రణ అధికారులకు మెడికల్ షాపుల యాజమానులు ఎదురుతిరిగారు. మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారుల దాడులు చేస్తున్నారు. అయితే చీటికి మాటికి వారు తనిఖీలు పేరిట విసిగిస్తున్నారంటూ మెడికల్ మెడికల్ షాపుల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ అధికారుల తనిఖీలను వారు అడ్డుకుంటున్నారు. అయినప్పటికి అధికారులు తనిఖీలకు రావడంతో మందుల షాపుల యాజమానులు అడ్డుకున్నారు. దాంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఔషధ నియంత్రణ అధికారుల దాడులను దుకాణాల యజమానులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వ్యతిరేకించారు. దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న సమయంలో గొడవ ప్రారంభం కాగా మెడికల్ షాపుల యజమానులు అందరు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులపై ఎదురుదాడికి దిగడంతో అక్కడ గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాయిడు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులకు అండగా నిలిచి గొడవ జరగకుండా చర్యలు తీసుకున్నారు. అధికారుల తనిఖీలతో నందిగామలో మెడికల్ షాపులన్నింటినీ మూసివేశారు. దీనివల్ల మందుల కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారు. తమ విధులను అడ్డుకున్న షాపుల యజమానులు, ఛాంబర్ ప్రతినిధులపై ఔషధ నియంత్రణ అధికారులు పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఔషధ ఇప్పటికే ఫిర్యాదు చేసారు. పట్టణంలో మెడికల్ షాపుల యజమానుల మధ్య వ్యాపారపరంగా పోటీ ఉండటం, సమన్వయలోపంతో ఈ గందరగోళానికి కారణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో . ఒకరిపై ఒకరు అధికారులకు ఫిర్యాదు చేసుకోవడంతో అధికారులు తనిఖీలకు వచ్చారు. ఈ సమయంలోనే దుకాణాల యజమానులు అధికారులకు అడ్డం తిరగటంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. తమ విధులను నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నందిగామలోని రెండు మెడికల్ షాపుల్లో ఔషధ నియంత్రణ అధికారులు దాడులు చేశారు. ఈ సమయంలో అధికారులకు, దుకాణాల యజమానులకు మధ్య వాగ్వాదం నెలకొంది. మామూలు కోసమే అధికారులు దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మెడికల్ షాప్‌ల యజమానుల సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు ఆరోపించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ నెలవారీగా తీసుకునే మామూళ్లు చాలక అదనంగా డిమాండ్ చేస్తున్నారని మెడికల్ షాపుల యజమానులు సురేష్‌పై విరుచుకుపడ్డారు. మామూళ్ల అడిగినంత ఇవ్వకపోతే ఈగల్ టీం సిబ్బందిని పంపీ తనిఖీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని, జిల్లాలోని వివిధ మెడికల్ దుకాణాలపై దాడులు సందర్భంలో వాటి నిర్వహకులు ఎదురు తిరుగుతున్నారు.

# తిరుమల సమాచారం

## మే 11నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:చి** చిటిటిడి ఆధ్వర్యంలోని తిరూచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో మేనెల 11వతేదీ నుండి 13వరకు మూడురోజులు వసంతోత్సవాలు నిర్వహించచనున్నారు. మేనెల 10వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. భక్తులు 150 రూపాయలు చెల్లించి ఒక్కొక్కరు వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. వసంతోత్సవాల్లో భాగంగా మేనెల 12వతేదీ ఉదయం 9.45గంటలకు అమ్మవారి స్వర్ణరథోత్సవం నిర్వహిస్తారు. వసంతోత్సవాలు జరిగే మూడురోజులు మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి అమ్మవారి ఉత్సవమూర్తి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతారు. కాగా మేనెల 6వతేదీ అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది.

## వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు

**తిరుమల,ఏప్రిల్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులతో బాటు వారాంతపుకావడం, శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. శనివారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఐదుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగా శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. వేసవిసెలవులు కూడా కావడంతో రద్దీ విపరీతంగా ఉంది. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఒక్కోవాహనం క్షుణ్ణంగా తనిఖీకి 15నిమిషాలు సమయం పడుతోంది. టోల్‌గేట్ తనిఖీలకు ఉదయం నుండి వాహనాలు బారులుతీరాయి.

## నాయీబ్రాహ్మణుల వేతనం పెంపుతో పూజలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడితోబాటు ఇతర దేవాలయాలలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణుల జీతాలను భారీగా పెంచుతూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తిరుమల, తిరుపతిలోని నాయీబ్రాహ్మణుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాయీబ్రాహ్మణుల పెంచిన వేతనాలు 25వేల రూపాయలు విడుదల చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, దేవాదాయమంత్రి ఆనం రామనారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఉదయం అలిపిరి పాదాల మండపం వద్ద కల్యాణకట్ట నాయీబ్రాహ్మణుల సంఘం కార్యదర్శి జి.ప్రసాద్, అధ్యక్షుడు శ్రీహరి ,శేఖర్, గిరిధర్, కల్యాణకట్ట నాయీబ్రాహ్మణులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చారని తెలిపారు.

## ఆక్టోపస్ నిఘాలో తిరుమల - కొనసాగుతున్న తనిఖీలు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రనిఘావర్గాల ముందస్తు సమాచారంతో హిందువుల పుణ్యక్షేత్రం తిరుమలకు నాలుగంచెల భద్రత కొనసాగుతోంది. కొండపై జిఎన్‌సి టోల్‌గేట్ నుండి ఔటర్, ఇన్నర్ రింగురోడ్డులు పూర్తిగా ఆక్టోపస్ బలగాలు నిఘాలో ఉన్నాయి. తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ ,ఆక్టోపస్ బలగాలు నిరంతరం తుపాకులతో పహరాకాస్తున్నారు. కొండంతా నాలుగువేలకుపైగా సిసికెమెరాలు నిఘా ఉంచడంతోబాటు పరిసరాలన్నీ పూర్తిగా భద్రతలవలయంలో ఉన్నాయి. మూడురోజుల క్రిందట జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడితో హిందూపుణ్యక్షేత్రం తిరుమలలో హైఅలర్ట్ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం నుండి రెండో, మొదటి ఘాట్‌రోడ్లు పూర్తిగా బాంబుడిస్పోజల్ పోలీసులు, ఆర్మ్‌డ్‌రిజర్వు పోలీసులు, ఎస్‌టిఎఫ్ దళాలు తుపాకులతో, పోలీసు జాగిలాలతో కొండక వస్తున్న ప్రతి భక్తుడిని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగాతనిఖీ చేసి పంపుతున్నారు. అనుమానం కలిగితే ఘాట్‌రోడ్లపై మధ్యలోనే ఆపివేసి తనిఖీలుచేస్తుండటం భద్రతను అప్రమత్తం చేసింది. తిరుమలకు ప్రదాన ప్రవేశమార్గం అలిపిరి టోల్‌గేట్‌లో భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ మరింత నిశితంగా యాత్రికుల లగేజీలు, వాహనాలను, యాత్రికులను తనిఖీ చేస్తున్నారు.

లింకురోడ్డు వద్ద తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో అడిషనల్ ఎస్పీలు రవిమనోహరచారి. వెంకట్రావు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్‌ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రల పర్యవేక్షణలో పోలీసులు నిశితంగా భక్తులను తనిఖీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం తిరుమలలోని మేదరమిట్ట, అర్చకుల నిలయం సమీపం ప్రాంతం, ఎస్వీమ్యూజియం, ఔటర్‌రింగురోడ్డు, పాపవినాశనమ్ మార్గంలో ఆక్టోపస్ బలగాలు, పోలీసులు ఒక్కసారిగా రోడ్లపైకి చేరుకుని ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. తిరుమల, తిరుపతిలో పోలీసు అధికారులు హైఅలర్ట్ ప్రకటించి ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు పోలీసులు తనిఖీల్లో నిమగ్నమయ్యారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడంతోబాటు భక్తులు బసచేసే యాత్రికుల వసతి సముదాయలు, పలుచోట్ల పార్కింగ్‌లలో ఆపిన వాహనాలను మెటల్‌డిటెక్టర్‌లతో పరిశీలిస్తుండటం విశేషం.

## తప్పిపోయిన బాలుడు

### తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాత వార్త ప్రతి నిధి:** కర్నాటక శివమొగ్గకు చెందిన ఓ భక్తుల కుటుంబం తిరుమలకు రావడం, శుక్రవారం రాత్రి మాధవనిలయం వద్ద మాన్విత్(06)తప్పిపోయాడు. తల్లిదండ్రులు తిరుమల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శనివారం ఉదయం 8గంటలలోపు బాలుడ్ని గుర్తించారు. రాత్రి తల్లిదండ్రుల చెంత నుండి కనిపించకుండా పోయిన బాలుడు ఆర్టీసి బస్టాండుకు సమీపంలో ఉండగా శనివారం ఉదయం కమాండ్ కంట్రోల్ సిబ్బంది గుర్తించారు. తిరుమల 2టౌన్‌పోలీసులు బాలుడ్ని అప్పగించారు.



## అలిగి వచ్చిన విశాఖ మహిళ అప్పగింత

**తిరుమల, ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబసమస్యలతో ఇంటినుండి అలిగి తిరుమలకు వచ్చిన ఓమహిళను తిరుమల పోలీసులు గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు. విశాఖపట్నం అక్కయ్యపాళెంకు చెందిన రమ్యరాజు(40) ఇంట్లో సమస్యలతో గురువారం రైలులో తిరుమలకు చేరుకుంది. విశాఖలో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తిరుమలకు చేరుకున్న మహిళ శుక్రవారం మధ్యాహ్నం ఓ ఫోన్ నుండి ఇంటికి ఫోన్‌చేసి వివరాలు తెలిపింది. విశాఖ 4వ టౌన్ పోలీసులు తిరుమల పోలీసులకు సమాచారం అందించారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆరుగాలం కష్టమంతా వృధాఅయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపారనష్టాన్ని మిగిల్చింది. వరుణాగ్రహానికి చేతికందొచ్చిన పంటనేలపాలైంది. కష్టాలకు ఎదురీది పంటలు సాగుచేసిన రైతులను అకాల వర్షాలు నట్టేట ముంచాయి. నోటికాడి బుక్క నీటిపాలడంతోదిక్కుతోచక తలలుపట్టుకున్నారు. అకాల వర్షాలు అన్నదాతల ఆరుగాల కష్టాన్ని ఆగంఆగం చేస్తున్నాయి. పొట్టదశలో ఉన్నపైరు, కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఉన్నధాన్యం నీటి పాలవుతుండటాన్ని చూసి రైతన్న గుండె చెరువవుతోంది. రాలిపోతున్న మామిడి కాయలు, నాశనమవుతున్న కూరగాయలతో ఆశలు అడియాశలవుతున్నాయి. రబీ సీజన్‌లో పంటలు వేసిన మొదట్లో సాగునీటి కొరతతో రైతులు కష్టాలుపడ్డారు. కానీ ప్రస్తుతం కోతల సమయంలో అకాల వర్షాలు వారికి శరాఘాతంగా మారాయి. మధ్యలో మార్చిలోనూ వడగళ్ల వానలతో పంటలు దెబ్బతిన్నాయి. మండు వేసవిలో భారీవర్షాలు, ఈదురుగాలులు అన్నదాతల వెన్నువిరుస్తున్నాయి. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. సాధారణంగా నవంబర్ నుంచి మే వరకు యాసంగి కొనసాగుతుంది. అయితే వాతావరణ మార్పులు రైతుల ఆశలకు గండి కొడుతున్నాయి. అకాలవర్షాలు, వడగళ్లతో ప్రధానంగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, మామిడిపంటలకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. కొన్నేళ్లుగా ఈనష్టాలు ఆనవాయితీగా మారాయి. పంట నష్టాలకు ప్రభుత్వాలు విపత్తు నిర్వహణ నిధులనుంచి సాయం అందించాలి. అకాల వర్షాల విషయంలో మాత్రం సరిగా అందడంలేదు. వ్యవసాయశాఖ నిబంధనలు కూడా అసంబద్ధంగా ఉంటున్నాయి. ఒక రైతుకు సంబంధించి మూడోవంతు కంటే ఎక్కువ పంట నష్టం జరిగితేనే సాయం పొందేందుకు అర్హులుగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఆలోపు నష్టపోయిన వారికి ఎలాంటి సాయం అందడం లేదు.

# పంట పరిహారం అందేనా!

**సిహెచ్ వి వి రఘుబాబు**

అన్నదాతను ప్రకృతి పరీక్షిస్తోంది. విత్తు నాటిన నుండి పంట చేతికొచ్చేంత వరకూ ఏదోఒక రూపంలో రైతులను దెబ్బతీస్తోంది. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కురిసిన అకాల, వడగండ్ల వానలు రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఈ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లింపు ప్రశ్నార్థకంగా మారింది. నష్టపరిహారం కోసం రైతులు ఎదురు చూపులు చూస్తున్నారు. అయితే ప్రభుత్వాల ఆంక్షలు, మార్గదర్శకాలతో పంట దెబ్బతిన్న పలువురు రైతులకు పరిహారం ఎంతవరకూ అందుతుందనేది సందేహాస్పదమే అవుతోంది. రెండు రాష్ట్రాల్లో వడగండ్ల వానకు ఆహార ధాన్యాలతో పాటు, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, మొక్కజొన్నతో పాటు, మామిడి, అరటి, కూరగాయల తోటలు నేలవాలాయి. దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయలు చెల్లిస్తామని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఇంత వరకూ దానిపై ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోపక్క పంటకీలక దశలో వర్షాలు కురుస్తుండటంతో దిగుబడులు భారీగా తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు తీసుకొచ్చి పంటలుసాగుచేస్తే నష్టాలే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెల్లించే పరిహారం కాసింత ఊరటనిచ్చే అవకాశంఉన్నా రైతులకు మాత్రం నిరాశే మిగులుతోంది. ఇటీవల కురిసిన పంట నష్టంపై సమగ్రంగా పరిశీలించి అంచనా వేయడంలో సైతం రైతులకు అన్యాయమే జరుగుతోంది. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టంపై వ్యవసాయ శాఖలు సర్వేలుచేస్తున్నాయి. గత నెల నుండి ఇటీవల వరకూ రాష్ట్రంలో ఈదురుగాలలతో కూడిన అకాల, వడగండ్ల వానాలు పడ్డాయి. ఈ నేపథ్యంలో పంట నష్టాలపై సర్వే చేసి దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వం వ్యవసాయ శాఖను ఆదేశించింది. గ్రామాల వారీగా, సాగుదారులైన రైతులు, కౌలురైతులతో సహా సర్వేచేపట్టి నష్టం వివరాలు పూర్తిగా పంపాలని స్పష్టంచేసింది. ఇందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

ఇటీవల పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికారులు సర్వే చేసి వివరాలను సేకరించారు. కాగా పంట నష్టం అంచనాకు, బాధిత రైతులను పరిహార జాబితాలో చేర్చడానికి 33 శాతం పంట నష్టాన్నే అధికారులు ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. అంటే వేసిన పంటలో 33శాతానికి మించి నష్టం జరుగుతుందో ఆ పంటను, సంబంధిత రైతులపేర్లను పరిహారం జాబితాలో చేర్చుతారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో పంట



నష్టం వివరాలను అధికారులు ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. క్లస్టర్ల వారీగా పంట గ్రామాల్లో ఏ పంటలు, ఎంత మేరకు సాగయ్యాయి, అందులో దెబ్బతిన్న పంట ఏవి తదితర సమాచారాన్ని సేకరించారు. ఈ విధంగా సేకరించిన వివరాలతో పాటు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలు, బ్యాంకు అకౌంట్ వివరాలు, ఆధార్ కార్డు వివరాలను ప్రత్యేక వెబ్ పోర్టల్‌లో పొందుపరుస్తున్నారు. వీటిని మండల, జిల్లాస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు మదింపు చేసి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. తదుపరి వీరు ఇచ్చే నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వనుంది. కాగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు రైతు సంఘాల అంచనా. అయితే వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రాష్ట్రం మొత్తం మీద ఇప్పటికే గత నెలలో కురిసిన వర్షాలకు తెలంగణలో ఇన్‌పుట్ సబ్సిడీకింద ఎకరానికి 10 వేల రూపాయలు చొప్పున మార్గర్శకాలకు అనుగుణంగా పంపిణీచేస్తామన్నా అది పూర్తిస్థాయిలో ఇంకా అమలు కాలేదు. తదుపరి రెండు దఫాలుగా కురిసిన వడగండ్ల వానాలు కారణంగా దెబ్బతిన్న పంటకు ఇంతవరకూ పరిహారం అంద లేదు, అదే ఆంధ్రప్రదేశ్‌లో అయితే అసలు పంట నష్ట పరిహారం పంపిణీ కాలేదు. మార్చి 21 నుండి ఈ నెల 15 వరకు కురిసిన వడగళ్ల వానలతో జరిగిన పంటనష్టంపై వ్యవసాయ శాఖ నివేదికలు తెప్పించింది. దాదాపు 16 జిల్లాల్లోని 78 మండలాల్లో సుమారు 15,600 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. దెబ్బతిన్న పంటల్లో 9500 ఎకరాల్లో వరి, 4900 ఎకరాల్లో మొక్కజొన్న, 380 ఎకరాల్లో మామిడి ఇతర పంటలు ఉన్నాయి. వరి, మొక్కజొన్న, మిర్చి, జొన్న, శనగ ఉండగా, ఉద్యాన పంట అయిన మామిడి, సపోటా, కూరగాయలు తదితర తోటలకు నష్టం వాటిల్లింది. పంట నష్టంపై పూర్తి నివేదిక అందగానే నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించినాఅది కార్యరూపం దాల్చలేదు. గత ఏడాదిలో అకాల వర్షాలకుదెబ్బతిన్న పంటకు ప్రభుత్వం రూ.10వేలు పరిహారం పంపిణీ చేసింది. ఈసారి అకాల వర్షాలకు కూడా రూ.10వేలు ఇచ్చేందుకు వ్యవసాయశాఖ ప్రతిపాదనలు పంపించింది. చాలా మంది రైతులకు రైతుభరోసా జమకాలేదని, కనీసం పరిహారం పెంపుతోనైనా ఉపశమనం కలుగుతుందని రైతాంగం ఆశతో ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలోనే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో అధికారులు వేసిన అంచనాల్లో కూడా గందరగోళం నెలకొంది. ఆయా జిల్లాల్లో వ్యవసాయశాఖ అధికారులు ఏటల నుండి రమారమి అంచనాలతో నివేదికలు రూపొందించారు. కొన్ని చోట్ల అయితే అది కూడా జరగలేదు. ఈ విధంగా వివిధ జిల్లాల్లో అధికారుల ప్రాథమిక అంచనాలకు వాస్తవంగా దెబ్బతిన్న విస్తీర్ణానికి ఎక్కడా పొంతన లేకుండా పోయిందని రైతుల వాదన. కాగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు మామిడి, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతన్నలకు తీవ్రనష్టం వాటిల్లింది. మామిడి, ధాన్యం, మొక్కజొన్న, కాకరవంటి పంటలు పూర్తిగా దెబ్బతిని, కోట్లాది రూపాయల నష్టంవాటిల్లింది. గాలివాన బీభత్సం వల్ల మామిడి పండ్లు నేలరాలి పోయాయి. ఎన్టీఆర్ జిల్లాలో ఈదురుగాలులకుమామిడి, బొప్పాయి నేలవాలింది. అనంతపురం జిల్లాలో భారీ ఈదురుగాలులకు మామిడి పంట నేలరాలింది. మామిడి పంట మరో నాలుగైదు రోజుల్లో కోయాల్సి ఉండగా ఇంతలోనే ఈదురు గాలులకు కాయలన్నీ రాలిపోవడం దురదృష్టకరం. విజయవాడ శివారుప్రాంతాల్లో ఈదురుగాలులకుమామిడి పంట దెబ్బతింది. ఎక్కువస్థాయిలో చెట్టు నుంచి కాయలు రాలి కిందపడ్డాయి. రేపో, మాపో పంటను కోసి మార్కెట్‌కు తీసుకువెళ్లామని రైతులు భావించేలోపే అకాలవర్షం వారి ఆశలను నేలకూల్చింది. అసలే ఈ ఏడాది అంతంతమాత్రంగా మామిడి దిగుబడులు రాగా, ఉన్న పంట కాస్తా వర్షార్పణమైంది. లక్షల రూపాయలు వెచ్చించి మరీ కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న మామిడి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. భారీవర్షాలతో దెబ్బతిన్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులకు రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఇక వరి, మొక్కజొన్న పంట వేస్తే ఎకరానికి రూ.23వేల వరకు పెట్టుబడి వస్తోంది. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటకు ప్రభుత్వం ఎకరాకు పరిహారం రూ.20 వేలు చెల్లించాలని రైతుసంఘాలు కోరుతున్నారు. పంట నష్టం లెక్కింపును దెబ్బతిన్న పంటలో 33 శాతం కాకుండా ఎంత మేరకు నష్టం జరిగిందో అంచనావేసి దానిప్రకారం పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. రెండు సీజన్లకు సంబంధించిన పెట్టుబడి సాయం దక్కలేదని, కనీసం పంట పరిహారమైన పెంచి అప్పుల నుంచి ఆదుకోవాలనే డిమాండ్ ఉంది. ●


జమ్ముకాశ్మీర్

పహల్గావ్‌లో జరిగిన దాడి తర్వాత దాయాది దేశంలో వణుకుపుడుతున్న సంగతి మనం దరం చూస్తూనే ఉన్నాం. ముందు నుంచి వాచాలత్వం ఎక్కువ ఉన్న పాకిస్థాన్ పాలకులు ఈసారికూడా అదే వంత పాడారు. పాక్ మాజీ ప్రధాని భుట్టో తరహాలోనే ఆయన తనయుడు కూడా ఈసారి తన నియంతృత్వాన్ని చాటుకున్నారు. మా నీళ్లైనా పారాలి లేకుంటే భారతీయుల రక్తమైనా పారాలి అంటూ అసందర్భపు ప్రేలాపనలు చేసారు. ఒక్కసారిగా భారత్ చేపట్టిన కార్యాచరణతో మింగుడుపడని పాకిస్థాన్‌కు ఏంచేయాలో అర్థం కానిస్థితిలోనే ఇలా వాచాలత్వం ప్రదర్శిస్తున్నారు. ఓపక్క పాక్‌తో తెగతెంపులు చేసుకుంటూనే భారత్ తనదైన శైలిలో యాంటి టెర్రర్ ఆపరేషన్ చేపడుతోంది. ఉగ్రవాద సానుభూతిపరులు, ఉగ్రవాద కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నవారిని క్రోడీకరించింది. పహల్గావ్ తర్వాత ఇక మొత్తం ఆపరేషన్ షురూ చేసింది. ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లను గుర్తించి వాటిని పేల్చివేసింది. ఒక్కొక్కరి ఇంటిని గుర్తించి వెనువెంటనే వాటిని ధ్వంసం చేసింది. అంతేకాకుండా బండిపోరాలో ఎన్‌కౌంటర్‌లో లష్కరే టాప్ కమాండర్‌ను అంతం చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌వైపు ఫోకస్ పెంచింది. అటుగా వస్తున్న సరిహద్దు కవ్వింపు చర్యలను పూర్తిస్థాయిలో నియంత్రిస్తూనే మరోవైపు దేశంలో ఉగ్రవాదుల ఏరివేత, నిర్మూలన పెద్దఎత్తునే చేపట్టింది. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడన్న సామెతగా జమ్ము కాశ్మీర్‌లో నెలకొన్న పేదరికం కారణంగా మిలిటెంట్ గ్రూపులు స్థానికులను ప్రలోభాలకు గురిచేసి సైనికదళాల ఆనుపానులు తెలుసుకుంటున్న సంగతి తెలిసిందే. ఏళ్లతరబడి ఇదే కుట్రలను అమలు చేస్తూ ఉగ్రముష్కరులు తమకుట్రలు అమలు చేస్తూ వచ్చారు. ఇప్పుడు భారత్ దళాలు చేపట్టిన ఏరివేతలో ఉగ్రవాదులతోపాటు వారి సానుభూతిపరులపైనా ఫోకస్ పెంచడంతో ఇప్పుడు జమ్ముకాశ్మీర్‌లో ఈ కుటుంబాలు బిక్కుబిక్కుమని కాలంగడిపే రోజులు వచ్చాయి. ఇదొక నిరంతర కార్యాచరణగా కొనసాగితే తప్ప జమ్ము కాశ్మీర్‌లో అధికరణం రద్దుకు సాధికారత ఉండదు.

# మూలాలను పెకలించాల్సిందే!

**ఎ.వి.వి ప్రసాద్**

అలాగే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఆరాష్ట్ర అసెంబ్లీకి కూడా పరమార్థం ఉండదనే చెప్పాలి. ఇందుకోసం కేంద్రం చేపట్టిన కార్యాచరణకు విధిగా ఇప్పుడు అక్కడ ఎన్నికైన పాలకులు కూడా శ్రద్ధచూపించాలి. జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్, షోపియాన్, బండిపోరా, రాజౌరి వంటి ప్రాంతాల్లోనే ఎక్కువగా ఈ ఉగ్రకదలికలు చోటు చేసుకుంటున్నాయని కేంద్ర సర్కారు ఎప్పుడో గుర్తించింది.



ఉగ్రవాదులు

ఉగ్రవాదులతో పాటు ఉగ్ర సానుభూతి పరులపైనా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాల్సిన అవసరాన్ని ఇప్పటి పరిస్థితులు చాటి చెపుతున్నాయి. సరిహద్దుల మీదుగా పాకిస్థాన్‌కు వెళ్లి అక్కడ ఉగ్రశిబిరాల్లో శిక్షణ పొంది సొంత గడ్డపైనే మిలిటెన్సీని అమలు చేస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోను క్షమించేది లేదని అటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఇటు ప్రధాని నరేంద్రమోడీ సైతం తీవ్రంగానే పరిగణిస్తున్నారు. అంతేకాదు ప్రతి రక్తం బొట్టుకు ఉగ్రవాదులు మూల్యం చెల్లించుకుంటారని, అంతేకాకుండా వారికి ఆశ్రయం ఇస్తున్న, సహకరిస్తున్న దాయాదికి సైతం ఇక నూకలు చెల్లాయన్న సంకేతాలు బలంగానే పంపించారు. పహల్గావ్ దాడి జరిగి ఇప్పటికి నాలుగురోజులు గడుస్తున్నాయి. ముందు సరిహద్దు గడ్డపై ఉన్న ఉగ్రవాదుల ఏరివేతను ఎలాగూ విజయవంతం చేసుకోగలిగే భారత్ ఇప్పుడు దాయాది పై చేపట్టే కార్యాచరణ ఎలా ఉంటుందన్నదే ఆసక్తికరంగా మారుతోంది. ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లు భద్రతా బలగాలు పేల్చివేస్తే మరో రెండు ఇళ్లు ఉగ్రవాదులే స్వయంగా పేల్చుకున్నట్లయింది. భద్రతా దళాల కోసమని అమర్చిన శక్తివంతమైన పేలుడు సామగ్రి యాక్టివేట్ అయినట్లు గుర్తించిన వెంటనే అక్కడి నుంచి వచ్చేసిన మన బలగాలు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాయి. ఇక అప్పటి నుంచే ఏరివేత భారీఎత్తున కొనసాగిస్తోంది. ఈసంగతి అటుంచితే పుల్వామా దాడి తర్వాత మెరుపు దాడులతో పాక్‌ను గడగడలాడించిన భారత్ ఇప్పుడు అంతకంటే ఎక్కువ మందిని అంటే 26 మందిని పొట్టనపెట్టుకున్న పహల్గావ్ ముష్కరులను ఎట్టిపరిస్థితుల్లోను వదిలిపెట్టకూడదన్న లక్ష్యంతోనే ఉంది. మంచిదే. ఉగ్రమూకలకు భారత్‌లో స్థానం అనేదే ఉండకూడదు. మూలాలను సైతం పెకిలించాల్సిందే. అయితే ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్ అమాయక ప్రజలు బలయిపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యత కూడా కేంద్రం పైనే ఉంది. ఉగ్రవాదానికి మూలాలు పాకిస్థాన్‌లో ఉన్నాయన్నది జగమెరిగిన సత్యమే. అక్కడ శిక్షణ ఇచ్చి అభివృద్ధి చెందుతున్న భారత్ పైకి ఉసిగొల్పడం అనేది నిత్యకృత్యంగా మారింది. దాయాది దేశంలో ప్రభుత్వం నడుస్తున్నా సైనిక పాలనకే ఎక్కువ మొగ్గు. అందువల్లనే అక్కడ ఐఎస్‌ఐకి ఎక్కడ లేని ప్రాధాన్యం లభిస్తుంది. ఆ నిఘా సంస్థకు పట్టుకున్న జాడ్యం వల్లనే ఇప్పుడు మనదేశంలో ఇలా అమాయక పౌరులు బలైపోతున్నారు. పైగా హిందువులను వేరుచేసి మరీ వారిని కాల్చివేస్తున్నారంటే వారిలో కరుడుగట్టిన ఇస్లామిక్ వాదం ఏమేర ఉందో తెలుస్తుంది. అటు దాయాదిపై కార్యాచరణ చేపట్టడంతోపాటు ఇటు సొంతగడ్డపై ఉన్న ముష్కరులను సమూలంగా ఏరివేయకపోతే భారత్‌కు ఎప్పటికీ దాయాది నుంచి ఈ ముప్పు కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదుల ఏరివేతకంటే వారికి సహకరిస్తున్న సానుభూతి పరులే ఇప్పుడు భారత్‌కు అతిపెద్ద ముప్పు అని పాలకులు గ్రహించాలి. ముష్కరుల ఇళ్లను ఎలా కూల్చివేస్తున్నారో అదేరీతిలో సానుభూతిపరులకు సైతం గుణపాఠం చెప్పకపోతే దాయాది నుంచి ఇలాంటి అసాంఘిక మూలాలు ఎప్పటికీ భారత్‌కు ముప్పుగానే పరిణమిస్తాయి. ●

పాకిస్థాన్

మా దేశంలో ఉగ్రవాదానికి తావు లేదని, అసలు ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావరాలు మా దేశంలో లేనేలేవని బుకాయిస్తూ వచ్చిన పాకిస్థాన్ ఎట్ట కేలకు నోరుజారో, లేక నాలుక్కరు చుకునోకాని తప్పును అంగీకరించింది. గడచిన మూడుదశాబ్దాలుగా తమ దేశంలో ఉగ్రవాదులున్నారని, వారిని పెంచి పోషించిందికూడా తామేనంటూ సాక్షాత్తూ ఆదేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టం చేసారు. ఈ చెత్త పనులన్నీ కూడా తాము అమెరికా కోసం మాత్రమే చేసామని నేరం అమెరికాపై నెట్టేసారు. సీమాంతర ఉగ్రవాదాన్ని విభజన నాటి నుంచే కొనసాగిస్తున్న దాయాది దేశం అంతర్జాతీయ వేదికలపై కూడా భారత్‌ను తిట్టిపోస్తూండటం, వాటిని భారత్ కడిగిపారేయడం వంటివి జరుగుతున్నాయి. ఐక్యరాజ్యసమితిలో తరచూ భంగపాటుకు గురవుతున్నా ఉగ్రవాదాన్ని తాము ప్రోత్సహించడం లేదని, తమ దేశంలో లేనేలేదని చెప్పుకుంటూ వచ్చింది. అప్పటి పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ హయాం నుంచి ఇప్పటి షెహబాజ్‌షరీఫ్ సంకీర్ణ సర్కారు వరకూ కూడా ఇదేపాట పాడింది. అయితే పహల్గావ్ దాడి తర్వాత ఒక్కసారిగా ఆదేశంలో వణుకు బయలుదేరిందనే చెప్పాలి. పీవోకేపై మెరుపు దాడులు జరుగుతాయనో లేక ఏ క్షణంలో అయినా యుద్ధం ప్రకటించవచ్చనే ఆందోళనతోనో కాని పాకిస్థాన్ పౌరుల్లోను, పాలకుల్లోను కూడా నరనరాల్లోను భయంపీడిస్తోంది. అందుకే రక్షణమంత్రి ఇప్పుడు కొత్త పల్లవి అందుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రసంస్థలకు నిధులు సమీకరించడం, ఉగ్రవాదులకు శిక్షణ, ఉగ్రవాదానికి మద్దతివ్వడం, ఉగ్రసంస్థల కార్యాలయాలకు స్థావరాల వసతి కల్పించిన పాక్ ఇప్పుడు పహల్గావ్ దాడి ఒక కుట్రగా అభివర్ణిస్తూ అంతర్జాతీయ విచారణకు ఆదేశించాలని అందుకు తాము పూర్తిగా సహకరిస్తామంటూ కొత్తరాగం అందుకుంది. ఇవన్నీ ఇలా ఉంటే దాయాది దేశ రక్షణమంత్రి మాత్రం ఉన్నదున్నట్లు చెప్పేసారనే మనం అనుకోవాలి. అమెరికా, బ్రిటన్‌తోసహా ఇతర పశ్చిమ దేశాలు, పాశ్చాత్య దేశాల ఒత్తిడితోను, వాటిప్రాపకం కోసమే ఇదంతా చేసామని అంగీకరించారు. దీనివల్ల మూడు దశాబ్దాలుగా ఎన్నో ఇబ్బందులు పడినట్లు కూడా

# ఔను..వాళ్లున్నారు!

**గన్ని మోహన్**

చెప్పిన రక్షణమంత్రి ఇది పొరపాటు కార్యాచరణేనని ఆ తర్వాత తెలుసుకున్నామన్నారు. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ చేరకపోయి ఉంటే ఇప్పుడు తిరుగులేని ట్రాక్ రికార్డు ఉండేదన్నారు. పాక్ రక్షణమంత్రి వైఖరి ఇలాఉంటే సాక్షాత్తూ ఆదేశ ఉపప్రధాని ఇషాక్‌ధర్ మాత్రం నరనరానా తన ఇస్లామిస్టు వాదాన్ని జీర్ణించుకున్నారు.



ఖవాజా ఆసిఫ్

పహల్గాంవ్‌లో దాడిచేసిన వారుబహుశా స్వాతంత్ర్య సమరయోధులై ఉంటారని చెప్పడం ఆ దేశ మత ఛాందసవాదానికి పరాకాష్ట. తాజాగా పాక్ రక్షణమంత్రి పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్ర సంస్థల వివరాలు వెల్లడి తోపాటు లష్కరే తోయిబాకు గతంలో పాకిస్థాన్‌తో కొన్ని సంబంధాలు కూడా ఉన్నాయని అంతర్జాతీయ ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూలో అంగీకరించారు. అయితే ఈఉగ్రవాద సంస్థ ఇప్పుడు పాకిస్థాన్‌లో అంతమైందని, అలాంటప్పుడు అనుబంధ సంస్థ అంటూ చెపుతున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఎక్కడిదని ఆయన ఎదురు ప్రశ్నలు వేసారు. లష్కరేనే లేనప్పుడు ఇక ఆఫ్‌షూట్ సంస్థ ఎక్కడి నుంచి వస్తుందని కొంతమేర తప్పించుకునే వైఖరి ప్రదర్శించినా మొత్తంగా తమదేశం ఉగ్రవాద, సంస్థలతో ఉన్న అనుబంధాన్ని మాత్రం ఒప్పుకున్నారు. కేవలం పశ్చిమదేశాల ప్రాపకం కోసమే ఇదంతా చేస్తున్నామని, అయితే ఇది తప్పుఅని తెలుసుకున్నామని, అందుకే పాకిస్థాన్ ఇప్పటికీ భారీ మూల్యం చెల్లించుకుంటున్నదని అన్నారు. సోవియట్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలోను, 9/11దాడుల్లో పాక్ చేరకపోయి ఉంటే తమ దేశానికి నిష్కళంకమైన ట్రాక్‌రికార్డు ఉండేదని చెప్పారు. సోవియట్‌కు వ్యతిరే కంగా జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ అమెరికాకు మద్దతిచ్చింది. అలాగే అల్‌ఖైదా2001సంవత్సరం సెప్టెంబరు 11న న్యూయార్క్‌లో జరిపిన దాడి తర్వాత ఆఫ్ఘానిస్థాన్‌పై దాడికి కూడా అమెరికాకు మద్దతిచ్చింది. ఆఫ్ఘానిస్థాన్‌లో ఉన్న సోవియట్ సేనలతో పోరాడేందుకు అమెరికా ఉగ్రవాదులను ప్రాక్సీలుగా ఉపయోగించుకుందని ఖవాజాఆసిఫ్ వెల్లడించారు. ఇప్పుడు పాకిస్థాన్‌లో సంక్షోభం సృష్టించే ప్రయత్నంలో భాగంగా భారతదేశం పహల్గావ్ ఉగ్రదాడిని పావుగా ఉపయోగించుకుంటున్నదని ఆసిఫ్ ఆరోపించారు. పాకిస్థాన్ వీధుల్లో యధేచ్ఛగా ప్రభుత్వ బందోబస్తుమధ్య తిరుగుతున్న హాఫీజ్‌సయీద్ ఫోటోలు ఇటీ వలి అంతర్జాతీయ మీడియాలోసైతం వచ్చాయి. వీటిని చూసి అయినా రక్షణమంత్రి తమ దేశం గడ్డ మీద ఉన్న ఆసంస్థ చీఫ్ హాఫీజ్ సయీద్ కనుసన్నల్లోనే ఈ దాడి జరిగిందన్నది ఒప్పుకోవలిసిందే. ఇదంతా ట్రాష్ అంటున్న రక్షణమంత్రి లష్కరేకు తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మాత్రమే చెప్పారు. తమ గడ్డపై లేదని మాత్రం స్పష్టత ఇవ్వలేకపోయారు. హాఫీజ్ నేతృత్వంలో పహల్గావ్ దాడి జరిగిందన్నది మాత్రం నగ్నసత్యం. వీటన్నింటినుంచి బయటపడేందుకు ఇప్పుడు ఈదాడిపై అంతర్జాతీయ దర్యాప్తు అవ సరమని, అందుకు తమదేశం పూర్తిగా సహకరిస్తుందని మరో వాదనను తెరపైకి తెచ్చింది. సింధుజలాల ఒప్పందం ఏకపక్షం అని భారత్‌లాగే తమకు సైతం చట్టాలున్నాయంటూ పాక్ మంత్రులు కొందరు అసందర్భపు ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. అలాగే లండన్‌లోని పాక్ హైకమిషన్ వద్ద ఉన్న పాక్ ఆర్మీ అధికారి పహల్గాంవ్ దాడికి నిరసన తెలుపుతున్న ప్రవాస భారతీయులను గొంతుకోస్తామని సంజ్ఞలుచేస్తూ హెచ్చరించడం కూడా ఆదేశం భారత్‌పట్ల అనుసరిస్తున్న వైఖరిని తేటతెల్లం చేస్తుంది. మొత్తంగా చూస్తే తమ దేశంలో అసలు ఉగ్రస్థావరాలే లేవని పొరుగు దేశం బాహ్యాప్రపంచాన్ని నమ్మించే విఫలయత్నం చేస్తుందని మాత్రం స్పష్టం అవుతోంది. ●

# ప్రతీకారేచ్ఛలో భారత్.. సంకటంలో పాక్



సుంకవల్లి సత్తిరాజు

పహాల్గాం సంఘటన తర్వాత భారత్ పాక్‌పై తీసుకుంటున్న చర్యలకు ప్రతీకారంగా పాక్ కూడా భారత్‌పై ప్రతిచర్యలకు పూనుకుంది. పాకిస్థాన్ గగనతలంపై భారత విమానాలకు అనుమతి రద్దు చేసింది. భారత దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించింది. సైన్యానికి సెలవులు రద్దు చేసి భారత్‌తో యుద్ధానికి సై అంటూ సంకేతాలు పంపించింది. పహాల్గాం సంఘటనపై భారత్‌కు సంఘీభావం తెలిపిన ప్రపంచదేశాలు భారత్, పాక్ మధ్య యుద్ధం సంభవిస్తే ఎవరి పక్షం వహిస్తాయో ఇప్పుడే చెప్పలేం. అమెరికా, రష్యాలు భారత్ వైపే నిలబడే అవకాశాలున్నాయి. పాక్‌తో అంటకాగుతున్న చైనా ఈ విషయంలో భారత్‌కు మద్దతిస్తుందని చెప్పలేం. ఇస్లామిక్ దేశాలు భారత్‌కు మద్దతిస్తాయా లేదా అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఏదిఏమైనప్పటికీ పాక్ వైఖరి ప్రపంచాన్ని మరోమారు యుద్ధ వాతావరణంలోకి నెట్టింది. భారత్, పాక్‌ల మధ్యయుద్ధం గనుక సంభవిస్తే పాకిస్థాన్ మనుగడ ప్రమాదంలో పడుతుందని విస్పష్టంగా చెప్పగలం. ఉగ్రవాదుల ఘాతుకాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. అందుకు తగ్గట్టుగానే ఉగ్రవాదులను భారత్‌పై ఎగదోస్తున్న పాకిస్థాన్‌పై మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన చర్యలకు ఉపక్రమించింది. ఎప్పటి నుంచో అనేకమంది భారతీయ మేధావులు, రాజకీయ పండితులు ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. సింధునదీ జలాలను పాక్ వైపు పోకుండా నిరోధించాలని సూచించిన దేశభక్తుల ఆశలు నెరవేరబోతున్నాయి. భారత్ నిర్ణయంతో ట్రాన్స్ హిమాలయన్ రివర్ "ఇండస్' ప్రస్తుతం ఒక చర్చనీయాంశంగా మారింది. 'ఇండియా' అనే పేరుకు కారణమైన ఇండస్ నది దురదృష్టవశాత్తూ పాకిస్థాన్‌కు ఆయాచితవరంగా మారడం, ఇండస్ జలాలు అత్యధిక శాతం పాక్‌వైపు తరలిపోవడం బాధాకరమే అయినప్పటికీ, ఇప్పటివరకు "ఇండస్ వాటర్ ట్రీటీ'ని అమలు చేసినందుకు కనీస కృతజ్ఞత చూపని పాక్‌కు భారత్ ప్రస్తుత నిర్ణయంతో తగిన శాస్తి జరిగిందనే చెప్పాలి. సింధునది ఒప్పందం నుండి భారత్ వైదొలగడం సముచిత నిర్ణయమే. అయితే భారత్ నిర్ణయం ఆచరణ సాధ్యమా? కాదా? అనే అంశం అంతర్జాతీయ చట్టాలు తేల్చాలి. ఇటీవల ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్‌లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ మైదానంలో కాల్పులు జరిపి 28మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న పైశాచిక సంఘటనను భారతదేశం తీవ్రంగా పరిగణించింది. పర్యాటకులను చంపే ముందు కూడా వారిని మతం పేరుతో పరీక్షచేయడం అత్యంత దారుణం. ఇందుకు ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని మోడీ తీవ్రంగా హెచ్చరించడమే కాకుండా, పాక్‌పై పలు ప్రతీకార చర్యలు తీసుకోవడం గమనార్హం. పాక్ పౌరులు భారత్‌లో ప్రవేశించడంపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడమే కాకుండా అనేక కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ పాక్‌ల మధ్య గతంలో కుదిరిన సింధు నదీ జలాల ఒప్పందం నుండి వైదొలగడం వీటిలో అత్యంత ప్రధానమైనది. భారత్ పాక్‌ల మధ్య 1960లో సింధునది నీటి పంపిణీకి సంబంధించిన ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, నాటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌లు సంతకాలు చేయడం జరిగింది. ఈ ఒప్పందంపై ఇప్పటి ప్రపంచ బ్యాంకుగా పిలుస్తున్న అప్పటి "ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఐ.ఆర్.బి.డి) మధ్యవర్తిగా వ్యవహరించింది. "ఇంటర్ వాటర్ ట్రీటీ' నిబంధనలకు అనుగుణంగా భారత్ నిరాటంకంగా పాకిస్థాన్‌కు గత 64 సంవత్సరాలకు పైబడి నీటిని సరఫరా చేస్తున్నది. సింధునది చైనా ఆధిపత్యం క్రింద నలిగిపోతున్న టిబెట్‌లోని మానస సరోవరం వద్ద పుట్టి, కేవలం 8 శాతం చైనాలో ప్రవహిస్తూ, పాక్ లోని 80 శాతం భూములను సస్యశ్యామలం చేస్తున్నది. పాక్ విద్యుత్ అవసరాలను, సాగు నీరు తదితర అవసరాలను తీరుస్తూ ఆ దేశ స్థూల జాతీయోత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్నది. అత్యధిక శాతం నీరు పాక్‌కు తరలిపోతు



న్నది. దక్షిణ ఆసియాలోను, భారత ఉపఖండంలోను అత్యంత పొడవైన నది సింధు. సింధునది పాక్ ప్రజల జీవనాడిగా ప్రసిద్ధి గాంచింది. భారత్ లో అతి పొడవైన నదిగా "గంగానది" ప్రసిద్ధి చెందింది. 'ఇండియా'కు ఆ పేరు రావడానికి సింధునది(ఇండస్) కారణం. నాగరికతకు సంకేతమై, 'ఇండియా'అనే పేరుకు మూలాధారమైన సింధు నది దేశ విభజన తర్వాత అత్యధికభాగం దాయాది దేశానికి ధారాదత్తం చేయబడింది. ప్రపంచంలోని అతి పెద్ద నదుల్లో ఒకటిగా గుర్తింపబడింది. సింధు నదికి సంబంధించిన అనేక ఉపనదులు భారత్ లోని జమ్ము కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌ల మీదుగా ప్రవహించి పాకిస్థాన్‌లో ప్రవేశిస్తాయి. పాకిస్థాన్ మాత్రం ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసిన చందంగా భారత్ వలన మేలు పొంది, తిన్నింటి వాసాలు లెక్కబెడుతూ, భారత్‌కు పక్కలో బల్లెంలా తయారైనది. పాక్ దుశ్చర్యలను అరికట్టడానికి, భారత్ కఠినమైన నిర్ణయాలు తీసుకోకతప్పదు. మారుతున్న పరిణామాల నేపథ్యంలో పాక్‌ను కట్టడి చేయడంలో ప్రపంచ దేశాల సహకారాన్ని తీసుకుంటూనే, మరోవైపు పాక్ తెంపరితనాన్ని ఆణచడానికి భారత్ తనకున్న మార్గాలను అన్వేషించాలి. సింధునదీ జలాల పంపిణీపై గతంలో జరిగిన ఒప్పందంనుండి ప్రస్తుతం వైదొలగడాన్ని అంతర్జాతీయ చట్టాలు అంగీకరించవని పాక్ పేర్కొంటున్నది. అయితే ఇప్పటి వరకు పాక్‌తో ఎన్ని యుద్ధాలు జరిగినా, ఉగ్రవాదుల ఊచకోతకు భారత పౌరులు, జవాన్లు తమ ప్రాణాలను కోల్పోయినా, భారత్ మాత్రం తన భూభాగం నుండి పాక్‌వైపు ప్రవహిస్తున్న సింధునదీ ప్రవాహాన్ని నిలువరించలేదు. ఇది భారత్‌దేశం ప్రదర్శిస్తున్న మానవత్వానికి, సహనానికి మచ్చుతునక. అయితే సహనం హద్దులు దాటినప్పుడు దండోపాయమే శరణ్యం. సింధు నదీ జలాల ఒప్పందానికి భారత రాష్ట్రపతి ఆమోదముద్ర లేదని కొంత మంది వాదన. అయితే ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే అంతర్జాతీయ న్యాయస్థానం అంగీకరిస్తుందా? అనే అనుమానం ఉంది. పాక్, చైనాలు భారత్‌తో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించడంలో లేని అభ్యంతరం ఇండియా ఉల్లంఘిస్తే తప్పేమిటి? అగ్రదేశాలు అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడే ఉంటున్నాయా? అంతర్జాతీయ న్యాయస్థానం అగ్రరాజ్యాలను అదుపులో ఉంచగలుగుతుందా? భారత్ తన దేశ శ్రేయస్సును ఆశించి సింధు జలాల ఒప్పందం నుండి వైదొలగడంలో తప్పేముంది? పాక్‌కు సింధునదీ జలాల పంపిణీ నిలుపుదల చేసిన భారత ప్రభుత్వం దీనిపై వచ్చే అంతర్జాతీయ న్యాయపరమైన చిక్కుల గురించి కూలంకషంగా అధ్యయనం చేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలోను, భారత్ భూభాగాల విషయంలో చైనా ప్రదర్శిస్తున్న వైఖరి విషయంలోను భారత్ తన వ్యూహాన్ని మార్చుకోవాలి. 1965లో ఇరుదేశాల మధ్య యుద్ధం జరిగింది. 1971లో బంగ్లాదేశ్ విమోచన కోసం మరోసారి ఇరు దేశాలు యుద్ధానికి తలపడ్డాయి. ఈ రెండు యుద్ధాల్లో పాక్ భారత్ చేతిలో చిత్తుగా ఓడిపోయి, ప్రపంచ దేశాలను శరణుకోరడంతో భారత్ శాంతించింది. ఈ సందర్భంగా జరిగిన ఇరు దేశాల ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కి భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు అండగా నిలుస్తున్నది. 1999లో కార్గిల్‌లో చొరబాట్లకు పాల్పడి, చావు దెబ్బతిన్న పాక్ ఇంకా గుణపాఠం నేర్చుకోలేదు. 2016లో జరిగిన పఠాన్ కోట ఎయిర్ బేస్‌పై దాడి, యూరి పట్టణంపైదాడి, 2019లో పుల్వామా దాడివంటి పలు పాక్ ప్రేరిత ఉగ్రవాద విధ్వంస కార్యకలాపాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పదేపదే భారత్‌ను కవ్విస్తూ, కయ్యానికి కాలు దువ్వడం పాక్ తెంపరితనానికి నిదర్శనం. లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, వాజ్ పేయి, మోడీలు పాకిస్థాన్ చర్యలకు ధీటైన సమాధానం చెప్పారు. అయినప్పటికీ భారత్‌లో పాక్ ఆగడాలు ఆగడం లేదు. పాక్ వైఖరిలో మార్పు రావడం లేదు. ఉగ్రవాదం వలన భారత్ తన అపారమైన వనరులను అభివృద్ధికి వెచ్చించలేకపోతున్నది. రక్షణ రంగానికి అధిక నిధులను కేటాయించవలసి వస్తున్నది. ఉగ్రవాదులకు ఊతమిస్తున్న పాక్ ఆర్థికంగా పీకల్లోతు కష్టాల్లోకి నెట్టబడింది. పాక్ భవితవ్యమే అగమ్యగోచరంగా మారింది. పాక్ ప్రజలుకూడా పాక్ ప్రేరిత ఉగ్రవాదంపట్ల అసహనంగా ఉన్నమాట వాస్తవం. భారత్ పాక్‌ల మధ్య యుద్ధం సంభవిస్తే పాక్ ఉనికి ప్రమాదంలో పడుతుంది. రణమా? శరణమా? అనే విషయం మతోన్మాద పాక్ తేల్చుకోవాలి. ●

## సిక్కింలో విరిగిపడిన కొండచరియలు

### చిక్కుకుపోయిన 1000 మంది పర్యాటకులు

**గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 26:** ఈశాన్య భారతదేశంలోని ఉత్తర సిక్కింలో ప్రకృతి వైపరీత్యం కారణంగా పెద్ద సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. మునిశిథాంగ్ ప్రాంతంలోని లాచెన్‌మంగ్‌గాంగ్ రోడ్డు, లెమా/బాబ్ వద్ద గురువారం భారీ కొండ చరియలు విరిగిపడ్డాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ విపత్తు సంభవించింది. గ్యాంగ్‌టక్ నుండి మంగ్గాన్ వరకూ సుమారు 100 కి.మీ. ప్రాంతంలో నిరంతర వర్షాలు కురుస్తున్నందున పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు అధికారులు. కొండచరియలు విరిగిపడిన కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 1,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారని పోలీసు అధికారులు ధృవీకరించారు. కఠినమైన వాతావరణ పరిస్థితులు, కొండచరియలు విరిగిపడటం వల్ల చుంగ్‌థాంగ్‌లో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 200 పర్యాటక వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అధికారులు ప్రయాణికులను సమీపంలోని గురుద్వారాకు తరలించి బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకూ ఉత్తర సిక్కింకు పర్యాటకులను పంపవద్దని అధికారులు అన్ని టూర్ ఆపరేటర్లను ఆదేశించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు సందర్శకులు, స్థానికులు నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



## బందర్ అబ్బాస్ పోర్టులో భారీ పేలుడు

**టెహ్రాన్, ఏప్రిల్ 26:** ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నగరంలో శనివారం భారీ పేలుడు సంభవించింది. పేలుడు తర్వాత పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. ఈ పేలుడులో ఇప్పటివరకు 406 మంది గాయపడినట్లు సమాచారం. వారందరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బందర్ అబ్బాస్ నగరంలోని రాజాయ్ ఓడరేవులో ఈ పేలుడు చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. పేలుడుతో పెద్ద ఎత్తున పొగ ఈ ప్రాంతాన్ని కమ్మేసింది. రాజాయ్ ఓడరేవు ఇరాన్ ఓడరేవుల్లో ఒకటి. పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తో అనుబంధంగా ఉన్న సినా కంటైనర్ యార్డ్‌లో శనివారం పేలుడు జరిగిందని ఇరాన్‌కస్టమ్స్ అథారిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. పేలుడు కారణంగా ఓ భవనం కుప్పకూలిపోయింది. ఇరాన్ స్టేట్ టెలివిజన్ ప్రాథమిక నివేదిక ప్రకారం సంఘటనా స్థలంలో మండే గుణం ఉన్న పదార్థాలు ఉన్నాయని, నిల్వలో నిర్లక్ష్యం వహించడమే ఈ పేలుడుకు కారణమని పేర్కొంది. పోర్ట్‌లో జరిగిన ఈ భారీ పేలుడు కారణంగా ఓ భవనం కూలిపోయిందని తెలుస్తున్నది. కిలోమీటర్ల దూరం పాటు భవనాల కిటికీలు ధ్వంసమయ్యాయి. పలు భవనాలు దెబ్బతిన్నట్లు సమాచారం.




## మానస్‌సరోవర్ యాత్రకు రిజిస్ట్రేషన్లు షురూ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** కైలాస మానససరోవర్ యాత్ర ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు కొనసాగుతుందని విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఏడాది 50 మంది యాత్రికుల ఐదు బ్యాచ్‌లు ఉత్తరాఖండ్ నుంచి లిపులేఖ్ పాస్ మీదుగా యాత్రకు వెళ్తాయని పేర్కొంది. మరో 50 మంది పర్యాటకుల పది బ్యాచులు సిక్కిం నుంచి నాథు లా పాస్ మీదుగా ప్రయాణిస్తాయని పేర్కొంది. ఆసక్తి ఉన్న వారు యాత్ర కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్‌ని ప్రారంభించింది. దరఖాస్తులను కంప్యూటర్ జనరేటెడ్, ర్యాండమైజ్, జండర్ బేస్డ్ విధానంలో ఎంపిక చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించనున్నారు. కొవిడ్ మహమ్మారి కారణంగా 2020 నుంచి కైలాస మానస సరోవర యాత్ర నిర్వహించని విషయం తెలిసిందే. ఈ సారి నిర్వహించనున్న యాత్రపై ద్రవ్యోల్బణం ప్రభావం పడే అవకాశం ఉన్నది. కైలాస మానస సరోవర్ యాత్ర కోసం పర్యాటకులు కుమావున్ మండల్ వికాస్ నిగమ్ కి రూ.35 వేలకు బదులుగా రూ.56 చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ప్రయాణం, వసతి, ఆహారం తదితరాల కోసం వికాస్ నిగమ్ వెచ్చిస్తుంది. దాంతో పాటు వైద్య పరీక్షలు, చైనా వీసా, పోర్టర్, టిబెట్ అటానమస్ రీజియన్, చైనా బోర్డర్ ఫీజులను ప్రత్యేకంగా చెల్లించాల్సి ఉంటుంది. కుమావున్ మండల్ వికాస్ నిగమ్ లిపులేఖ్ పాస్ ద్వారా కైలాస్ మానస సరోవర్ యాత్ర కోసంఏర్పాట్లు చేస్తుంది. ఈ సారి రిజిస్ట్రేషన్‌తోపాటు, యాత్రికులు ఆహారం, ప్రయాణం, వసతి కోసం కేఎంవీఎన్‌కు రూ. 56వేలు చెల్లించాలి. ఈ యాత్ర ఢిల్లీ నుంచి ప్రారంభమై ఫితోరగఢ్‌లోని లిపులేఖ్ పాస్ ద్వారా యాత్ర సాగుతుంది. యాత్ర తొలి బృందం జూలై 10న లిపులేఖ్ పాస్ ద్వారా చైనాలోకి ప్రవేశిస్తుంది.

# ఉగ్రదాడిపై దర్యాప్తునకు మేం సిద్ధమే..

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** పహల్గాం దాడి తర్వాత భారతదేశానికి ప్రపంచ దేశాల మద్దతు పెరుగుతోంది. దీనితో పాకిస్తాన్‌పై క్రమంగా ఒత్తిడి పెరుగుతోంది. దీనితో ఇప్పటి వరకు మౌనంగా ఉన్న పాకిస్తాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ నోరు మెదిపారు. పహల్గాం దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అక్కడితో ఆగకుండా ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్, భారత్‌పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తత గురించి మాట్లాడారు. "జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ఓ విషాదకర ఘటన జరిగింది. దీంతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఈ ఉగ్రదాడిపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తునకు మేము సిద్ధంగా ఉన్నాం. శాంతికే మేము ప్రాధాన్యత ఇస్తాం అని షరీఫ్ అన్నారు. ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్న విషయాన్ని దాచిపెట్టి, ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కూడా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వం విషయంలో ఎన్నటికీ రాజీపడం. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ, ఇండియా ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఇలాంటి చర్యలతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. మేము చర్చల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాం అంటూ భారతను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. ఇప్పటికే పలువురు పాక్ మంత్రులు భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది ప్రాణాలను బలితీసుకుని నరమేధం సృష్టించారు. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫోర్స్ ఈ దాడులకు పాల్పడినట్లు ప్రకటించుకుంది. దీంతో సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు ఆంక్షలు విధించింది. పాక్ పౌరులు తక్షణమే భారత్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించింది. దీనితో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

# ఉగ్రమూకల రహస్య స్థావరం ధ్వంసం



**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాం ఘటనతర్వాత ఉగ్రమూకలను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు ముమ్మరంచేసాయి. ఇందులో కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతా దలాలు గుర్తించి ధ్వంసంచేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆప్రాంతంనుంచి భారీగా ఆయుధాలు మందుగుండుసామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు ఉత్తర కశ్మీర్ జిల్లాలోనిసెడోరి నాలా అటవీప్రాంతంలో భద్రతా దళాలు సోదాలునిర్వహించాయి. దీనితో ఈప్రాంతంలో కుట్రలు చేస్తున్నట్లు అనుమానాలు రావడంతో సైన్యం వారి స్థావరాలను ధ్వంసంచేయడం ఉగ్రవేటలో మరో భాగమని చెపుతున్నారు. పహల్గాం దాడి తర్వాత రాష్ట్రం అంతటా మిలిటెంట్లకోసం జల్లెడ పడుతున్నారు. కుల్గాం ఇల్లాలో ఉగ్రవాదులతోకలిసి పనిచేస్తున్న ఇద్దరిని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేసాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే వారిపేర్లు ఇతర వివరాలు మాత్రం వెల్లడించలేదు.

### భారీగా మందు గుండు సామగ్రి స్వాధీనం

# నిరసనకారుల గొంతు కోస్తానని సంజ్ఞలు చేసిన పాక్ ఆఫీసర్







**లండన్, ఏప్రిల్ 26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది మరణించడంపై భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా భారతీయ నిరసనకారులను పాకిస్థాన్ అధికారి బెదిరించాడు. గొంతు కోస్తామన్నట్లుగా సంజ్ఞ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శుక్రవారం లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల ప్రవాస భారతీయులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సుమారు 500 మంది బ్రిటీష్ హిందువులు ఇందులో పాల్గొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిని వారు ఖండించారు. ఉగ్రవాదం, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ మద్దతు ఇస్తోందని విమర్శించారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగాలని డిమాండ్ చేశారు. అక్కడ దేశ భక్తి గీతాలు ప్లే చేశారు. కాగా, లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్‌లో ఉన్న ఆ దేశ ఆర్మీ, ఎయిర్ అడ్వైజర్ కల్నల్ తైమూర్ రహత్ ఈ సందర్భంగా భారతీయ నిరసనకారులను బహిరంగంగా బెదిరించాడు. గొంతు కోస్తామన్నట్లుగా సంజ్ఞ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్మీ అధికారి తీరుతోపాటు ఆ దేశంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# కారు చోరీచేసి మళ్లీ అదే యజమానికి అమ్మకం



**లండన్, ఏప్రిల్ 15:** బ్రిటన్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్ ప్రాంతానికి చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఈవాన్ వాలెంటైన్‌కు చెందిన నల్ల రంగు హోండా సివిక్ కారును ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంటి ముందు పార్క్ చేసి ఉంచగా గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినా, అధికారులు కారు తిరిగి దొరికే అవకాశాలు చాలా తక్కువ అని నిరాశ వ్యక్తం చేశారు. అయితే అదృష్టం కొద్దీ బీమా కంపెనీ నుండి పూర్తి పరిహారం అందింది. దీనితో తనకు ఎంతో ఇష్టమైన అదే మోడల్, అదే రంగు హోండా సివిక్ కారును మళ్లీ కొనాలని ఈవాన్ నిర్ణయించుకున్నారు. కొద్ది రోజుల తర్వాత ఆన్‌లైన్ కార్ సేల్స్ ప్లాట్‌ఫామ్‌లో బ్రౌజ్ చేస్తుండగా, అచ్చం తన పాత కారులాంటి ఒక వాహనం కనిపించింది. రూపం, రంగు, మోడల్ అన్నీ కూడా ఏ మాత్రం తేడా లేకుండా ఉండటంతో ఆ వాహనాన్ని సుమారు రూ. 22 లక్షల కు కొనుగోలు చేశారు. కారు ఇంటికి వచ్చాక మొదటిదైన ఆనందం కనిపించినా, క్రమంగా కొన్ని అనుమానాలు ఈవాన్ మదిలో మొదలయ్యాయి. కారులో ఉన్న పాత వస్తువులు టెంట్ మేకు, క్రిస్మస్ చెట్టు ఆకులు, చాక్లెట్ రేపర్లు అతడికి చాలా పరిచయంగా అనిపించాయి. ఇవన్నీ గతంలో తన కారులో వదిలిపెట్టినవే అని గుర్తుకు వచ్చాయి. ఈ అనుమానంతో కారులోని శాటిలైట్ నావిగేషన్ సిస్టమ్ హిస్టరీని చెక్ చేసిన ఈవాన్, అక్కడ తన పాత చిరునామాలు, ప్రయాణ మార్గాలు కనిపించటంతో షాక్‌కు గురయ్యారు. తాను కొత్తగా కొనుక్కున్నది అసలు కొత్త కారు కాదని తాను పోగొట్టుకున్నకారునే మళ్లీ కొనుక్కున్నట్లు గ్రహించాడు. ఒకవైపు మళ్లీ తన కారును తిరిగి పొందిన ఆనందం, మరోవైపు దొంగల చేతిలో మోసపోయిన బాధ ఆతడిని గందరగోళంలోకి నెట్టేసాయి. దొంగలు కారు నంబర్ ప్లేట్‌ను మార్చి, మైలేజీని ఫేక్ చేసి, అసలు వివరాలు దాచిపెట్టి దానిని రీసెల్ చేయడంతో తన కారును ఈవాన్ గుర్తించలేకపోయాడు. కారు పోయి నదానికంటే చోరీకి గురయిన తన కారును తిరిగి తానే 22 లక్షలకు కొనుగోలు చేయడంతో సొమ్ముపోయిందని తల పట్టుకున్నాడు.

# సరిహద్దుల్లో కవ్విస్తున్న పాక్ జవాన్లు



**శ్రీనగర్, ఏప్రిల్ 26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నియంత్రణ రేఖ వెంట మరోసారి కాల్పుల కలకలం రేగింది. రెచ్చగొట్టే ధోరణితో పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడింది. వెంటనే భారత సైన్యం అప్రమత్తమై ప్రతిదాడులు జరిపింది. సమర్థంగా తిప్పికొట్టింది. ఏప్రిల్ 2526 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు శనివారం వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పలు పోస్టుల నుంచి పాక్ ఆర్మీ కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు. ఏప్రిల్ 24, 25 అర్ధరాత్రి వేళ కూడా పాక్ ఎల్‌ఓసీ వద్ద కాల్పులు జరిపింది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. దీంతో ఆ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. అలాంటి పరిణామాల వేళ సరిహద్దుల్లో కాల్పులు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. మరోవైపున పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు శుక్రవారం ప్రార్థనల అనంతరం ప్రదర్శనలుచేపట్టారు. చేతికి నల్లరంగు బ్యాండ్లు ధరించి నిరసన తెలిపారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజా దాడి నేపథ్యంలో పాక్‌పై దౌత్యపరంగా, సైనిక పరంగా కఠిన చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు పహల్గాంలో దాడికి పాల్పడిన వ్యక్తు లు తమను తాము ముస్లింలుగా చెప్పుకొం టున్నప్పటికీ వారి చర్య ఇస్లామ్ మతానికి పూర్తి విరుద్ధమైనదని ఢిల్లీలోని చారిత్రక జామా మసీద్ షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారీ వ్యాఖ్యానించారు.



# పాక్‌పై సొంత పౌరులే జోకులు..

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి మాట్లాడుతూ సింధూ నదిలో ప్రతి చుక్కా తమదేనని, భారత్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. భారత్ తమకు నీళ్లు ఆపేస్తే నదుల్లో మళ్లీ రక్తం పారుతుందని మరో నేత హెచ్చరించారు. కాగా వారి మాటలపై స్పందిస్తూ పాక్ నెటిజన్లు తమ ప్రభుత్వంపై అసంతృప్తిని తెలిపేలా జోకులు పేల్చుతున్నారు. భారత్ తీసుకున్న పలు చర్యలపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఓ వ్యక్తి స్నానం చేస్తున్న సమయంలో నీళ్లు ఆగిపోయిన ఫొటోను షేర్ చేస్తూ 'సబ్బు కళ్లల్లోకి వెళ్లింది.. భారత్ నీళ్లువదులు' అని నెటిజన్ రాసుకొచ్చారు. పాకిస్తాన్ వైమానిక దళాన్ని ట్రోల్ చేస్తూ ఓ నెటిజన్ పేపర్‌తో తయారుచేసిన ఫైటర్ జెట్ లాంటి నిర్మాణంతో తయారుచేసిన మోటార్‌సైకిల్‌ను నడుపుతున్న పాక్ వ్యక్తి ఫొటోను షేర్ చేశారు. అలాంటి మరికొన్ని కొన్ని సరదా మీమ్స్ ఇవి..

'మమ్మల్ని చంపేస్తారా? మా ప్రభుత్వం రోజూ చంపేస్తోంది. లాహోర్ తీసుకుంటారా? అరగంటలో అక్కడేమీ లేదని తిరిగి ఇచ్చేస్తారు'

'భారత్.. పాకిస్థాన్‌ను స్వాధీనం చేసుకోవాలని అనుకుంటోంది. అదే జరిగితే ప్రజలపై డబ్బు ఖర్చు చేయడానికి, ప్రపంచ దేశాలను రుణ మాఫీలు చేయమని అడిగే అవసరం ఇక్కడి ప్రభుత్వానికి ఉండదు'.

## వాటికన్‌లో ట్రంప్, జెలెన్‌స్కీ భేటీ.. సానుకూలంగా చర్చలు



**వాటికన్, ఏప్రిల్ 26:** వాటికన్‌సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంతిమయాత్ర ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ప్రతినిధులు దాదాపు 164 మంది హాజరయ్యారు. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు ఇందులో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో కాసేపు సమావేశమైనట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధం ముగింపు, ఖనిజాల ఒప్పందం మొదలైన విషయాల గురించి వారి చర్చించినట్లు, ఇద్దరి మధ్య చర్చలు సానుకూలంగా సాగాయని అధ్యక్ష కార్యాలయాలు వెల్లడించాయి. అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌నకు, జెలెన్‌స్కీకి వాగ్వాదం జరిగిన తర్వాత వారు కలవడం ఇదే మొదటిసారి. ఇటీవల యుద్ధం ముగింపు గురించి ట్రంప్ మాట్లాడుతూ ఈ వారంలోనే ఓ ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పోప్ అంత్యక్రియల కార్యక్రమంలో వీరిద్దరు ఒకే దగ్గర కూర్చోకపోవడంతో వీరి మధ్య ఇంకా మనస్పర్థలు ఉన్నాయన్న వార్తలు వచ్చాయి. వీటిపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్ స్పందిస్తూ.. కార్యక్ర మంలో ఫ్రెంచ్ అక్షర క్రమంలో అంత్యక్రియలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేశారని అంతకుమించి వేరే కారణం లేదని స్పష్టతనిచ్చారు. శుక్రవారం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని అన్నారు. ఒబామా హయాంలోనే సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించిందని తెలిపారు. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్‌స్కీ సహా ప్రతిఒక్కరూ త్వరలో అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్‌కు సూచించారు.

## గుజరాత్‌లో 450 మంది అక్రమ బంగ్లా శరణార్థులు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 26:** గుజరాత్‌లో అక్రమంగా ఉంటున్న సుమారు 450 మంది బంగ్లాదేశీ శరణార్థులను అరెస్టు చేశారు. అహ్మదాబాద్ సిటీలో నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్ ద్వారా వీళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ తెల్లవారుజామున పోలీసులు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టినట్లు క్రైం బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియాన్ తెలిపారు. చాలా వరకు బంగ్లాదేశ్‌కు చెందిన శరణార్థుల్ని పట్టుకున్నామని, వాళ్లను దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకవేళ సరైన డాక్యుమెంట్లు లేకపోతే వాళ్లను డిపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. అహ్మదాబాద్ క్రైం బ్రాంచ్, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు, ఎకనామిక్ అఫెన్స్ వింగ్, ఆరో జోన్‌తో పాటు హెడ్‌క్వా ర్టర్స్‌కు చెందిన పోలీసులు ఈ కూంబింగ్ ఆపరే షన్‌లో పాల్గొన్నారు. కాంకరియా ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆ అక్రమ వలసదారుల్ని బంధిం చినట్లు తెలిపారు. సూరత్‌లో కూడా గత రాత్రి కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఎస్ఓజీ, డీసీబీ, ఏహెచ్‌టీయూ, పీసీబీ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించింది. దాదాపు వంద మందికిపైగా బంగ్లాదేశీలను అరెస్టు చేశారు. అక్ర మంగా ఇండియాలోకి ప్రవేశించిన బంగ్లాదేశీలు ఫేక్ డాక్యుమెంట్లతో సూరత్‌లో నివసిస్తున్నట్లు తెలిసింది. విచారణ తర్వాత అందర్నీ బం గ్లాదేశ్‌కు పంపనున్నట్లు స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు డీసీపీ రాజ్‌దీప్ సింగ్ నాకుం తెలిపారు.

## భారత్‌కు కోడలిని..ఇక్కడే ఉంటా..

### సీమా హైదర్



**లక్నో, ఏప్రిల్ 26:** భారత్‌లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సీమా హైదర్ విజ్ఞప్తి చేశారు. తాను ఖచ్చితంగా పాక్ కూతురినే అయినప్పటికీ ప్రస్తుతం భారత్‌కు కోడలినని ఈ క్రమంలో భారత్‌లో ఉండనివ్వాలని కోరారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంది. సార్క్ వీసాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే భారత్‌కు వచ్చిన వారంతా వారంలోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఆ తర్వాత సీమా హైదర్‌ను పాక్‌కు పంపాలనే డిమాండ్ మొదలైంది. వైరల్ అవుతున్న వీడియోలో సీమా హైదర్ మాట్లాడుతూ 'నేను పాక్‌కు వెళ్లాలనుకోవడం లేదు. ఇప్పుడు వారి ఆశ్రయంలో ఉన్నానని మోదీ జీ, యోగి జీకి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను పాకిస్తాన్ కూతురిని, కానీ ఇప్పుడు నేను భారత్ కోడలిని. నన్ను ఇక్కడే ఉండనివ్వండి' అని పేర్కొంది. సచిన్ మీనాను వివాహం చేసుకున్న తర్వాత తాను హిందూ మతాన్ని స్వీకరించానని హైదర్ తెలిపింది. గ్రేటర్ నొయిడా నివాస సచిన్ మీనాతో ఆన్‌లైన్ పబ్జీ గేమ్ ద్వారా కనెక్ట్ అయ్యింది.

## అయోధ్య భక్తులకోసం భారీ ఓపెన్ పార్కింగ్

**అయోధ్య, ఏప్రిల్ 25:** అయోధ్య రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు శుభవార్త. ఐదు అంతస్తుల భవన సముదాయంలో భక్తుల సౌలభ్యం కోసం ఆధునిక ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మించాలని ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంఝా జంతారా సమీపంలోని 35 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పార్కింగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పార్కింగ్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ మోడ్ కింద నిర్మితమవ్వనుంది. ఈ ప్రాజెక్టును ప్రజా పనుల శాఖకు చెందిన సీడీ2 యూనిట్ నిర్మించనుంది. ఈ ప్రాజెక్ట్ ఖర్చు అంచనా రూ.16,557 కోట్లు. అయోధ్యలో ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మాణం వల్ల భక్తుల రద్దీని అరికట్టడం సులువు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే ట్రాఫిక్ నిర్వహణ కూడా ఈజీ అవుతుందని యోచిస్తున్నారు. శ్రీరాముడి ఆలయం ప్రారంభోత్సవం తర్వాత అయోధ్యకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రతిరోజూ లక్షలాది మంది రామయ్య దర్శనం కోసం వస్తున్నారు. దీంతో అయోధ్యలో పార్కింగ్, ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవడం పెద్ద సవాలుగా మారింది. ఈ ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మాణం వల్ల అయోధ్యలో ట్రాఫిక్ తగ్గుతుంది. అలాగే భక్తులు తమ వాహనాలను సురక్షితంగా, క్రమపద్ధతిలో పార్క్ చేసుకోవచ్చు. ఈ పార్కింగ్ ప్రాజెక్ట్ స్థానిక వ్యాపారాన్ని కూడా పెంచుతుంది. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 475 వాహనాలను పార్క్ చేయవచ్చు. ఇందులో చిన్న, పెద్ద వాహనాలకు ప్రత్యేక ప్రాంతాలను కేటాయించనున్నారు. ఐదు అంతస్తుల భవనంలో పార్కింగ్ స్థలంతో పాటు రెండు వసతి గృహాలు, 13 దుకాణాలు ఉంటాయి. దుకాణాల్లో స్థానిక ఉత్పత్తులు, ప్రసాదం, ఇతర వస్తువులను విక్రయిస్తారు. ఈ ప్రాజెక్టును ఈపీసీ మోడ్ కింద పూర్తి చేస్తారు.

# వేల్పూరులో చోరీ,
## బంగారు ఆభరణాలు అపహరణ



**తణుకు, ఏప్రిల్ 26(ప్రభాత వార్త):**
తణుకు మండలం వేల్పూరు గ్రామంలో శనివారం జరిగిన చోరీలో బంగారు ఆభరణాలతోపాటు నగదును దుండగులు అపహరించుకుపోయారు. ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన దుండగులు శుక్రవారం అర్ధరాత్రి ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలో దాచుకున్న 12 కాసుల బంగారు ఆభరణాలతోపాటు రూ. 50 వేలు నగదును అపహరించుకుపోయారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేల్పూరు గ్రామంలో బాలాజీ నగర్ 11వ రోడ్డులో నివాసం ఉంటున్న చొప్ప కృష్ణకాంత్ వారం రోజుల క్రితం కుటుంబంతో సహా హైదరాబాదు వెళ్లారు. శనివారం ఇంటికి వచ్చేసరికి తలుపు పగలగొట్టి, బీరువాలోని వస్తువులు అపహరణకు గురైనట్లు గుర్తించారు. తణుకు రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని బాధితుల నుంచి వివరాలు సేకరించారు. క్లూస్ టీం సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు. చోరీ జరిగిన ఇంట్లో, ఆరుబయట సీసీ కెమెరాలు ఉనప్పటికీ దుండగులు వాటిని ధ్వంసం చేసి డీవీఆర్ వారితో పట్టుకుపోయినట్లు బాధితరులు చెబుతున్నారు. బాధితుడు చొప్ప కృష్ణకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తణుకు రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# హార్బర్ నిర్మిస్తాం... నల్లి క్రీక్ తవ్వుతాం...

- ◆మత్స్యకారులను ఆదుకున్న ఘనత కూటమిదే...
- ◆గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు 18 వేల కోట్లు బకాయిలు...
- ◆ ఐదేళ్లుగా ఇరిగేషన్ పై పైసా ఖర్చు పెట్టలేదు...
- ◆నరసాపురం నియోజకవర్గం ముదునూరి హయాంలోనే వెనక్కి పోయింది.
- ◆ మంత్రి నిమ్మల రామానాయుడు




**నరసాపురం ప్రభాతవార్త :**
వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం ఇచ్చి రాజకీయాల్లో 35 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్టీ రామారావు దేనని ఆ క్రమంలో చంద్రబాబు నాయుడు బీసీలకు వెన్ను దన్నుగా నిలిచారని మత్స్యకారులను రాజకీయంగా విద్యాపరంగా వృత్తిపరంగా ఆదుకున్న ఘనత ఆయనదేనని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం రాత్రి మిషన్ హై స్కూల్ రోడ్లో జనసేన పార్టీ కార్యాలయము వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మత్స్యకారులు వేటకు వెళ్ళని సమయంలో 61 రోజులకు 20 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి నిలబెట్టుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష 29 వేల మందికి 258 కోట్లు ఈరోజు విడుదల చేయడం జరిగిందన్నారు. నియోజవర్గంలో గతంలో 1635 మందికి కోటీ 60 లక్షలు ఇవ్వగా కూటమి ప్రభుత్వం 1785 మందికి మూడున్నర కోట్లు ఈరోజు విడుదల చేయడం జరిగిందన్నరు. నరసాపురం నియోజకవర్గం ప్రసాద్ రాజు హయాంలోనే ఎంతో వెనకబడిందని జిల్లా కేంద్రం మెడికల్ కళాశాల హార్బర్ నల్లి గ్రీక్ వశిష్ట వారది ఇలా అనేకం వెళ్లిపోయాయి తప్ప ఏ పని జరగలేదన్న రు. వైసిపి హయాంలో 18 వేల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు బకాయపడటంతో ఇప్పుడు ఏ పని చేయాలన్నా నిధుల సమస్య వస్తోందన్నారు. అయినా సరే కూటమి ప్రభుత్వం ఆర్థిక సమస్యలను దాటుకుని ప్రజా సంక్షేమానికి వసతులకు రైతుల ప్రయోజనాలకు నిధులు ఇవ్వడంలో ఏమాత్రం వెనకడుగు వేయడం లేదన్నారు. నియోజవర్గంలోనే సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నాయకర్ కూడా నర్సాపురం అభివృద్ధికి నిరంతరం కష్టపడుతూ అవసరమైనప్పుడల్లా మంత్రులను అధికారులను కలుస్తూ ఈ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ సభాధ్యక్షులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మత్స్యకారుల జీవన విధానం సముద్రపు వేట అనునిత్యం ప్రాణాలతో చెలగాటమేనన్న రు. వారి సమస్యల పరిష్కారానికి బియ్యం తిప్ప హార్బర్ నిర్మాణానికి క్రీక్కు తిరిగి తవ్వకు నిధులు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలపై వేదికపై నుండే రామానాయుడు సంబంధిత మంత్రులతో మాట్లాడి హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు పుత్తూరి రామరాజు కొవ్వలి రామ్మోహన్ నాయుడు జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షులు మైల వసంతరావు కోటిపల్లి వెంకటేశ్వరరావు వాతాడు కనకారావు పివిఆర్ ఆర్డిఓ దాసిరాజు కోడి విజయభాస్కరరావు వలవల నా ని గుబ్బల నాగరాజు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా చెక్కు విడుదల చేశారు.

# స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో తల్లిదండ్రుల అవగాహనా సదస్సు

**ప్రభాతవార్త నరసాపురం రూరల్:**
నరసాపురం మండలము సీతారామపురం గ్రామములోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో పాలిటెక్నిక్ విభాగములో తల్లిదండ్రుల మరియు వారి పిల్లల అవగాహనా సదస్సు జరిగినది. ఈ అవగాహనా సదస్సులో కాలేజీ యాజమాన్యం అయిన ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ గారు, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి గారు, కోశాధికారి కొండవీటి త్రినాధస్వామి గారు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.గోపీచంద్ గారు మరియు స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.యమ్.ఎస్. కిరణ్మయి గారు పాల్గొన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సుకి ఉన్న ప్రాధాన్యతను మరియు ఉద్యోగ ఆకాశాలు చాలా మెరుగ్గా ఉన్నాయని వివరించారు. అదే విధముగా పాలిటెక్నిక్ విద్యార్థులకు లభించే ప్రత్యేకమైన స్కాలర్ షిప్ ల గురించి పూర్తి వివరాలు తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.గోపీచంద్ పాలిటెక్నిక్ మరియు ఇంటర్మీడియట్ కోర్సుల మధ్య వ్యత్యాసాలను సంపూర్ణముగా తెలియజేశారు. ఛైర్మన్



కె.వి.సత్యనారాయణ మాట్లాడుతూ మానవుని అభివృద్ధి సాంకేతిక విద్యతో ముడిపడి ఉన్నదని మరియు అటువంటి సాంకేతిక విద్యను తల్లిదండ్రులు వారి పిల్లలను ఇటువంటి మార్గమును ఎంచుకునెలా ప్రోత్సాహించినందుకు అభినందించారు. కోశాధికారి కె.త్రినాధస్వామి మాట్లాడుతూ సాంకేతిక విద్యలో ఉన్న అవకాశాలను వివరిస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. డైరెక్టర్ అడ్డాల శ్రీహరి గారు మాట్లాడుతూ సాంకేతిక విద్యలో సెల్ ఫోన్ కి ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ దానిని సరైన మార్గములో సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. మరియు సదస్సుకు హాజరైనటు వంటి తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఈ సదస్సుకి సుమారు 500 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సదస్సుకు హాజరైన వారందరికీ కాలేజీ యాజమాన్యం వారు భోజన సదుపాయములు ఏర్పాటు చేసారు. ఈ నెల 30వ తేదీన జరగబోవుచున్న పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షలకు తమ కళాశాల పరీక్ష కేంద్రముగా ఇవ్వడం జరిగినదని కళాశాల ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ తెలియజేశారు.



# చిత్తపూరు బూరుగూడెం రోడ్డుకు అంచనాలు తయారు చేసి పది నెలలు పూర్తి



**ప్రభాతవార్త, చాట్రాయి :**
చిత్తపూరు బూరుగుగూడెం రోడ్డుకు అంచనాలు తయారు చేసి నేటికీ 10 నెలలు పూర్తి అయింది. తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మందపాటి బసవరెడ్డి మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి చిత్తపూరు బూరు గూడెం రోడ్డును డబల్ రోడ్డు గా మార్చి మోక్షం కలిగించాలని కోరిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కు లేఖ రాసిన విషయం విధితమే.దీంతో ఆర్ అండ్ బి అధికారులు ఉరుకులు పరుగులు మొదలుపెట్టారు. ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబురావు చిత్తపూరు నుండి బురుగుగూడెం వరకు అంచనాలు వేసేందుకు కొలతలు కొలిచారు. చిత్తపూరు, జనార్ధన వరం, చాట్రాయి ప్రధాన గ్రామాలలో ప్రధాన రహదారులకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం తో పాటు లోతట్టు ప్రదేశాలను గుర్తించి సిమెంట్ రోడ్డు వేసేందుకు అంచనాలు తయారు చేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబురావు తెలిపారు. రోడ్డు కొలతలు కూడా ప్రారంభం కావడంతో ఈ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేశారు. రోడ్లు పల్లంగా ఉండటం వల్ల గ్రామాలలో మురికి నీరు నిలువ ఉండి ప్రజలు ఇబ్బందుల నుండి విముక్తి కలుగుతుందని అందరూ భావించారు.గ్రామాలలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల మురికి నీరు రోడ్డుపై ఉండి అనేక వ్యాధులు వస్తున్నాయని ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ప్రధాన రహదారుల్లో మురికి నీరు నిల్వ ఉండే అవకాశాలు ఉండవని అందరూ భావించారు. మంత్రి పార్థసారథి దీనిపై స్పష్టమైన వైఖరితో ఉన్నారని ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అవుతుందని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన ధన్యవాదాలు వ్యక్తం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ 10 నెలలు పూర్తయినప్పటికీ రోడ్డుకు నిధులు మంజూరు అయిన దాఖలాలు లేవు. హడావిడి చేయడమే తప్ప పనులు చేసే పరిస్థితి ఈ ప్రభుత్వంకు లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి పార్థసారథి చొరవ తీసుకొని ఈ రోడ్డుకు మోక్షం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సేవలోనే నిజమైన.....ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## మజ్జిగ చలివేంద్రాలను ప్రారంభించిన మంత్రి రామానాయుడు.....



**పాలకొల్లు ప్రభాతవార్త :**
ధర్మారావు ఫౌండేషన్ చేపట్టే సేవా కార్యక్రమాల ద్వారా నిజమైన సంతృప్తి, ఆనందం సంతోషాన్ని పొందుతానని అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో ప్రతి ఏటా వేసవిలో మండుటెండలో పట్టణవాసులతోపాటు , గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మజ్జిగ చలివేంద్రాలను శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. లజపతిరాయ్ పేట సమీప భీమవరం రోడ్డులో, గాంధీ బొమ్మల సెంటర్, పెద్ద గోపురం కూడలి ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మదర్ తెరిసా స్ఫూర్తితో తన తండ్రి పేరిట 2005లో ధర్మారావు ఫౌండేషన్ ఏర్పాటు చేశానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఆనాటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ప్రతి వేసవిలో ఆసుపత్రి, ఇతర పనుల నిమిత్తం గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చే వారితో పాటు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు గారు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి, ధనాన్ని ప్రకాష్, మేడిశెట్టి కేశవ, అల్లం తాతాజీ, అన్న బత్తుల దుర్గారావు, జనసేన నాయకులు బోనం నరసయ్య తులా రామలింగేశ్వరరావు సడిగం సురేంద్ర కొమ్ముల దినేష్ బిజెపి నాయకులు ఎర్రంశెట్టి పద్మారావు ఉన్నమట్ల కబడ్డి జక్కంపూడి కుమార్ కొల్లి కొండ కుమార్ బందెల భాస్కరరావు నడిపల్లి రామాంజనేయులు కిలారి రామారావు ఆరు మిల్లు చిన్ని మామిడి శెట్టి పెద్దిరాజు బోనం నాని పీతల శ్రీనివాస్ కొండేటి నరేష్ పాలవలస తులసీరావ్ ఉగాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు




# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కథ సజీవం.....కథా కుసుమాలు ఆవిష్కరణ





**ప్రభాతవార్త నరసాపురం :**
స్థానిక అల్లూరి సంస్కృతి కేంద్రంలో శనివారం పాలకోడేటి సత్యనారాయణ అధ్యక్షతన సాహిత్య సభ కథా రచయితల సత్కారం జరిగాయి. ఈ సందర్భంగా కథాకుసుమాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. కథకుల రచన విశిష్టత కథలోని జీవాన్ని రచయిత జొన్నవిత్తుల సమీక్షించారు. ఈ సందర్భంగా పలు కథలలోని అంశాలను ఆయన విసదీకరించారు. చక్రావధానులు రెడ్డప్పదవేజీ ఎం సుగుణ రావు ఎం సుధీర్ మోహన్ బాబు శ్రీ నక్కంటి సుబ్బారావు సరసి ఎంకే నాగేశ్వరరావు జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి తదితరులు మాట్లాడారు. పలువురు కథకులను ఈ సందర్భంగా పరిచయం చేశారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో కార్యక్రమంలో వివిధ రచయతల పుస్తక ఆవిష్కరణ జరిగింది తమ్మ సత్యనారాయణ వ్రాసిన భక్త మార్కండేయ పద్య నాటకం జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి విరచిత సాక్షాత్కారం నవల డాక్టర్ ఎం సుగుణ రావు విరచింత ఫైనల్ డయాగ్నోసిస్ నవల ఆవిష్కరనలు జరిగినవి.తమ్మ సత్యనారాయణ తను రచించిన భక్త మార్కండేయ లోని పద్యాలను రాగాయౌక్తం పాడి సభికులను అలరింపచేశారు



## ప్రమాదంలో మృతి చెందిన
# ఉపాధి హామీ కూలీలకు సంతాప సభ నిర్వహణ

**మొగల్తూరు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త) :**
216 నేషనల్ హైవే నల్ల వారి తోట సమీపంలో వ్యాను ఢీకొని మరణించిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలను ఆదుకోవాలని శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ అన్నారు స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర పురంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో ఆయన పాల్గొని ప్రమాదంలో మరణించిన కడలి పావని గుబ్బల మాణిక్యాలరావు గొబ్బల గంగాదేవి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అందజేసిన రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషన్ ఏ మాత్రం సరిపోదని ఆయన అన్నారు ఇటువంటి దుర్ఘటనలు అదురుగా జరుగుతుంటాయి దీనిని ప్రత్యేక కేసుగా పరిగణించి ప్రభుత్వ సహాయం మరింత పెంచడానికి జిల్లా కలెక్టర్ మరియు కేంద్ర మంత్రివర్యులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించిన మాణిక్యాలరావు కుటుంబానికి వైద్యం అంబులెన్స్ ఖర్చులు చెల్లించకపోవడం దారుణమని అన్నారు తీవ్రమైన గాయాలతో హాస్పటల్లో చికిత్స పొంది కోలుకుంటున్న గుడాల సత్యనారాయణకు ప్రభుత్వ సహాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం తగదన్నారు మృతుల కుటుంబాల వారికి ఉ ద్యోగాలు కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాతిరెడ్డి జార్జి బల్ల చిన్న వీరభద్రం ఇంజేటి శ్రీనివాస్ ఒడుగు శ్రీనివాస్ ఆ దూరి సాంబమూర్తి వీరా పాండురంగారావు తదితరులు స్థానికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# యజ్ఞోపవీతం కత్తిరించటం అమానుషం

**ఆగిరిపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**
కర్ణాటక రాష్ట్రంలో పరీక్ష సెంటర్ల వద్ద విద్యార్థుల యజ్ఞోపవీతం కట్ చేసి పడవ వేయడం సనాతన ధర్మాన్ని అవమానపరచమేనని ఆగిరిపల్లి గాయత్రి బ్రాహ్మణ సేవా సమితి తీవ్రంగా ఖండించింది. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాల ప్రకారం ఆగిరిపల్లి లో సంఘ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండించారు. కర్ణాటక ప్రభుత్వం స్పందించి పరీక్ష రాయకుండా ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ముందుగా పహల్గాం ఉగ్రవాదు ల దాడిలో మరణించిన వారికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ విచక్షణారహితంగా ప్రశ్నలు అడిగి మరీ సనాతులను చంపటం దారుణమైన చర్య అన్నారు కులమతరహితంగా దేశంలోని ప్రజలందరూ ఏకమై ఖండించాలని, సమాజం కోసం అందరూ ముందుకు వెళ్లి పోరాడాల్సిన బాధ్యత ఉందని రాజకీయ అతీతంగా అందరూ పోరాడాలని సంఘం వారు కోరారు. ఈ కార్యక్రమం రాష్ట్ర బ్రాహ్మణ సంఘసేవా సమాఖ్య కమిటీ సలహాదారు కొంపల్లి శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఆగిరిపల్లి గాయత్రీ మిత్ర మండలి సభ్యులు ఆర్వీన్ రాజశేఖర్ దేవులపల్లి శ్రీనివాసు మూర్తి నల్లాన్ చక్రవర్తుల నమ్మాళ్వార్ దేవులపల్లి నరసింహమూర్తి గుడిపూడి అనంతకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముక్తేశ్వర స్వామికి అన్నాభిషేకం.

**ఆగిరిపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
స్థానిక మెట్ల కోనేరు వద్ద గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం మాస శివరాత్రి సందర్భంగా అన్నాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. శని త్రయోదశి కలిసి రావడంతో ఉదయం నుంచి భక్తులు శనీశ్వరుడికి అభిషేకములు చేసి శనిదానములు ఇవ్వడం జరిగింది. అనంతరం ముక్తేశ్వర స్వామికి అభిషేకములు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు సాయి నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఉగ్రవాదం నశించాలి - మానవత్వం వర్ధిల్లాలి

**చింతలపూడి.. ప్రభాత వార్త :**
చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పహల్గాములో జరిగిన అమానుష ఉగ్రవాద దాడిని ఖండిస్తూ, ఉగ్రవాదం నశించాలి మానవత్వం వర్ధిల్లాలని అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనలొ అమాయక పర్యాటకులు 26 మంది ప్రాణాలు కోల్పోవడం మనస్సు కలిసి వేసిందని, ఇది కేవలం వ్యక్తులపై దాడి కాదని, యావత్తు భారత ప్రజాస్వామ్య విలువలపై దాడిగా భావిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా భారత ప్రభుత్వం, ప్రజలు శాంతి ఐక్యముతో కృషి చేయాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యన్.జె.కే.నరేంద్ర కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, శ్రీ.వి. మదన్మోహన్ డాక్టర్ డి .దేవానందం, శ్రీ.బి శ్రీనివాసరావు, డాక్టర్.అంజాద్ బి సరస్వతి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వంటగాస్ వినియోగించని లబ్ధిదారులసమాచారం సేకరించండి
## జె.సి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం ఏప్రిల్ 26ప్రభాతవార్త :**
ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్స్ పొంది వినియోగించని లబ్ధిదారుల సమాచారాన్ని సేకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.కుమార్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి, బిపిసిఎల్, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉజ్వల 2.0 పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొంది నాటి నుండి రెండు సంవత్సరాలుగా రీఫిల్ తీసుకోని లబ్ధిదారుల జాబితాను గ్రామాల వారీగా సిద్ధం చేస్తాయాలన్నారు.



## 30 న చందనోత్సవం .

అత్తిలి – ఏప్రిల్ 26 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం గుమ్మంపాడు శివారు శ్రీహరి ప్రహ్లాద పురంలో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం లో అక్షర త్రుటి య సందర్భంగా స్వామి వారి చందనోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ పూలవర్తి గిరిజ తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారి నిజ స్వరూపాన్ని దర్శించవలసిందిగా భక్తులను కోరారు.

## వేసవి విజ్ఞాన శిబిరం.

అత్తిలి – ఏప్రిల్ 26 ( ప్రభాత వార్త ): వేసవి సెలవులు దృష్ట్యా అత్తిలి శాఖా గ్రంధాలయంలో ఈ నెల 28 నుండి జూన్ 6 వరకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అత్తిలి శాఖా గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు , వలంటీర్ల సహాయంతో పుస్తక పఠనం, క్రాఫ్ట్ , చిత్రలేఖనం వంటి అంశాలను నేర్పటంతో పాటు , క్రీడల్లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని కోరారు.

## ఉగ్రవాదులకు వ్యతిరేక నిరసన.




అత్తిలి – ఏప్రిల్ 26 ( ప్రభాత వార్త ): జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదులు పర్యాటకులను హత్య చేసినందుకు నిరసనగా అత్తిలి మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసనగా కొవ్వొత్తుల తో ర్యాలీని నిర్వహించారు. పర్యాటకులను హత్య చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ర్యాలీ లో యూటీఎఫ్ నాయకులు కెవి. రామకృష్ణ , గుబ్బల రాధాకృష్ణ , యుటిఎఫ్ అధ్యక్షుడు స్వామి అయ్యప్ప, గోపినాథ్ ,కె. నాగభూషణం , సి ఐ టి యు నాయకులు,ముస్లిం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ హెచ్చుతగ్గుల సమస్యను పరిష్కరించారు.



లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామంలోని ... ప్రజలు గత కొంతకాలంగా కరెంట్ లోఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతుండటంతో.. కొత్తపల్లి సర్పంచ్ గుర్రాల కృష్ణకుమారి సత్యనారాయణ ఆధ్వర్యంలో రంగాపురం AE కె.శ్రీనివాసరావు, లైన్ మెన్ శ్రీకాంత్ వారి సిబ్బందితో రెండు ట్రాన్స్ ఫార్మర్ లను బిగించి కరెంట్ హెచ్చుతగ్గుల సమస్యను పరిష్కరించారు.

## ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం అడ్మిషన్లు

### -ఎంఈఓ బ్రహ్మాచారి



చాట్రాయి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి చేరాలనుకునే పేద విద్యార్థులు కోసం ప్రభుత్వం 25 శాతం సీట్లు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందని మండల విద్యాశాఖ అధికారి వి.బ్రహ్మాచారి చెప్పారు. ఈనెల 25 నుండి మే 15 వరకు https://cse.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఒకటో తరగతికి ప్రవేశ దరఖాస్తులు చేసుకోవాలని రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయింపు జరుగుతుందని అని చెప్పారు. మండలంలోని నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమకు సమీపంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో సీట్లు పొందవచ్చని ఆయన చెప్పారు. పాఠశాల పేరుతో దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వమే ఆ పాఠశాలకు అడ్మిషన్ పంపిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టకుండా ఉచిత సీటు పొందాలని ఆయన కోరారు.

## అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు



చాట్రాయి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ లు వద్ద వాహనాలు తనిఖీ చేసినట్లు చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ చెప్పారు. తెలంగాణ ఆంధ్ర బోర్డర్ కృష్ణారావు పాలెం వద్ద ఉండగా వాహనాలను తనిఖీలు చేసి పంపినట్లు అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అక్రమంగా మద్యం గాని, ఇతర వస్తువులు గాని తీసుకు వెళ్తున్నట్లు తనిఖీల్లో తేలితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మే 3 న రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సమావేశం.

**భీమవరం ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం మే 3వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి తెలిపారు. మే 3 ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి తెలిపారు.

## వాహనదారులు నియమ నిబంధనలను పాటించాలి.

ఆగిరిపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని హెల్మెట్ ఉండడం వలన ఏదైనా ప్రమాద సమయంలో వారికి ప్రాణ రక్షణ కలుగుతుందని ఎస్సై కే శుభ శేఖర్ అన్నారు. డి.ఎస్.పి ప్రసాద్ రూరల్ సీఐ కె రామకృష్ణ ఆదేశాలపై శుభశేఖర్ వారి సిబ్బందితో పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను అనుసరించి వాహనదారులు వాహనాలను నడపాలని వేగం వద్దు ప్రాణం ముద్దు అనే విషయాన్ని గ్రహించాలని అన్నారు.ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవడం వలన మీకు మీ ప్రాణానికి ప్రాణ రక్షణగా ఉంటుందని గ్రహించాలన్నారు. అలాగే ప్రజలు ప్రతి ఒక్కరూ కూడా ఆండ్రాయిడ్ ఫోన్లను వినియోగిస్తున్న నేపథ్యంలో డిజిటల్ విధానాన్ని అవలంబిస్తున్న కారణముగా సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా మీ యొక్క ఫోనుకు లింకులను గాని మెసేజ్లు ద్వారా గాని ఏపీకే యాప్ల ద్వారా పంపించే వాటిని నమ్మి ఓపెన్ చేస్తే మీ యొక్క బ్యాంకులో ఉన్నటువంటి డబ్బులు తస్కరిస్తారని, ఎవరైనా అపరిచితులు వ్యక్తుల నుంచి పంపించేటటువంటి లింకులను గాని మెసేజ్లు గాని ఓపెన్ చేయవద్దని, బొంబాయి కలకత్తా చెన్నై తదితర ప్రాంతాల నుండి సిబిఐ అధికారులు అని చెప్పి ఫోన్లు చేసి డిజిటల్ అరెస్ట్ అనగా మీరు మీ బ్యాంక్ అకౌంట్ నుండి గాని లేదా మీకు వచ్చిన పార్సెల్ లు మత్తుపదార్థాలు ఉన్న కారణంగా మీపై కేసులు నమోదు చేసినట్లు మీరు డబ్బులు చెల్లించిన యెడల కేసులు తొలగిస్తామని బెదిరించే వారి యొక్క మాటలు నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దని అలా ఎవరైనా ఫోన్ చేసిన యెడల దగ్గరలో వారి యొక్క నెంబర్లను 1930 వారికి తెలియజేయాలని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెనువెంటనే 1930 కి ఫోన్ చేసి తెలియచేసిన యెడల మీకు సహాయ సహకారాలు అందిస్తారని ఈ సందర్భంగా ఎస్ఐ శుభ శేఖర్ తెలియ చేసినారు.

## మంచినీటి చెరువులు నిండాకే చేపల చెరువులకు నీరు

### సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కామినేని




కైకలూరు **ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)** : మంచినీటి చెరువులు నిండాకే చేపల చెరువులకు నీరు వదులుతామని, మొదటి ప్రాధాన్యత త్రాగునీటి చెరువులకే ఇస్తామని ఆ తరువాత చేపల చెరువులకు ఎంతకాలమైనా నీరందిస్తామని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. శనివారం కైకలూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ అడవి కృష్ణ సభా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే శ్రీనివాస్ పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో చర్చించారు. ప్రధమంగా జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సంఘటన గురించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా మంచినీటి చెరువులు నింపే బాధ్యత ఆయా గ్రామాల సర్పంచులదేనన్నారు. పోల్ రాజ్, శ్యాంప్ డ్రైన్, వార్లకోడు ఆక్రమణలను కూడా ప్రక్షాళన చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తున్నామని, హైవే పనులు నవంబర్ కల్లా పూర్తి చేస్తారని పేర్కొన్నారు. ఆటపాక పక్షులు కేంద్రానికి కోటి రూపాయలు రహదారిని నిర్మించామని, కొల్లేటికోట శ్రీ పెద్దింట్లమ్మ దేవస్థానం నందు కోటిన్నర పెట్టి సిమెంట్ రోడ్లు వేసినట్లు చెప్పారు. త్వరలో హౌసింగ్ లోన్ల గురించి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామాత్యులు కొ లుసు పార్థసారథి వస్తున్నారని తెలిపారు. కొల్లేరు అంటే పర్యావరణం పక్షులు కాదని అక్కడ రెండు లక్షల జనాభా కూడా ఉన్నారని, వారికి 15 వేల సొంత పొలాలు ఉన్నాయని తెలుపుతూ కొల్లేరు కు శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఉప్పుటేరును కూడా ప్రక్షాళన చేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో అందరం కలిసి పనిచేద్దామన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కైకలూరు వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,పూల రాజీ ,టౌన్ సిఐ పి కృష్ణ, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రణితను

### సత్కరించిన సీఐ విజయ్ కుమార్

పెనుమంట్ర, ఏప్రిల్-26, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో ప్రధమ స్థానం (600/589) సాధించిన విద్యార్థిని చెల్లుబోయిన ప్రణిత ను పెనుగొండ సీఐ రాయుడు విజయ కుమార్ తన కార్యాలయంలో శనివారం సత్కారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణితను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మరిన్ని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రణీత ను సి ఐ విజయకుమార్ ఆశీర్వదించారు. ఆమె తండ్రి హోంగార్డ్ ప్రభాకర్ ను విజయ్ కుమార్ సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో పెనుగొండ ఎస్ఐ గంగాధర్, పెనుమంట్ర ఎస్ఐ స్వామి, ఆచంట ఎస్ఐ కట్టా వెంకట రమణ పాల్గొన్నారు.



ఈమెకు మార్టేరు వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ గుడిమెట్ల రామ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గణితశాస్త్రంతో మేధస్సుకు పదును



భీమవరం ఏప్రిల్ 26 ప్రభాతవార్త :గణితశాస్త్రంతోనే మేధస్సుకు పదును అని, కష్టతరంగా ఉన్న అర్థం చేసుకుంటే చాలా సులభంగా సాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ శ్రీనివాస రామానుజన్ అవార్డు గ్రహీత రేపాక వెంకన్న బాబు అన్నారు. భీమవరం సర్ సివి రామన్ స్కూల్లో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 85వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకన్న బాబు మాట్లాడుతూ ప్రపంచ గణిత శాస్త్రవేత్తలకు దీటుగా మన భారతదేశ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ నిలిచారని అన్నారు. ప్రతి రంగానికి ప్రతి అంశానికి గణితం ఎంతో అవసరమన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థులు ఆసక్తి చూపితే జీవితం కూడా ఒక లెక్క ప్రకారం క్రమశిక్షణతో నడుస్తుందని అన్నారు. అనంతరం వెంకన్న బాబు ను సత్కరించారు. కార్యక్రమంలో కే పార్వతి, శైలజ, దుర్గాదేవి, సూర్జహాన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

పెనుమంట్ర, ఏప్రిల్-26, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంధాలయంలో ఈనెల 28వ తేదీ నుండి వచ్చేనెల ఆరవ తేదీ వరకు విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు పి టి ఎస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు విద్యార్థిని, విద్యార్థులకు “ ఉయ్ లవ్ రీడింగ్ “ అనగా వివిధ కథలు పుస్తకాలు చదివించుట మరియు డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్, చేస్, మొదలైన వాటి పై అవగాహన కల్పించ బడునని తెలిపారు. ఈ ఉచిత శిక్షణ ను పిల్లలు వేసవి శెలవుల లో ఉపగించుకోవలసినదిగా ఆయన కోరారు.

## శ్రీవెంకటేశ్వర స్వామివారికి చక్రస్నానం



భీమవరం ఏప్రిల్ 26 ప్రభాతవార్త :భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సంప్రదాయ బద్ధంగా చక్రస్నానం నిర్వహించారు. ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు, మహా పూర్ణాహుతి, ధ్వజారోహణ నిర్వహించారు. అనంతరం శ్రీవెంకటేశ్వర స్వామివారికి చక్రస్నానం నిర్వహించారు. వందలాది మంది భక్తులు చక్రస్నానం చేశారు. అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, అర్చకులు శ్రీనివాస చార్యులు, మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపిడకల రామారావు, జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, మామిడిశెట్టి జయ కుమార్, కట్టా లక్ష్మణ స్వామి, ప్రగఢ సుబ్బారావు పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

## ఈనెల 30వ తేదీన ఈకేవైసీ చేయించుకోవాలి

పెనుగొండ, ఏప్రిల్-26, ప్రభాతవార్త: పెనుగొండ మండలంలోని ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులందరూ ఈ నెల 30వ తేదీలోపు ఆయా గ్రామాలలో రేషన్ షాపు డీలర్ల వద్దకు వెళ్లి ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని పెనుగొండ తాసిల్దార్ అనిత కుమారి శనివారం తెలిపారు. ఇందుకు వీఆర్ఏలు, వీఆర్వోలు, ఎండియూలు సహకరించాలని కోరారు.

## మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెంలో శనివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ లకు నడపటానికి వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని సీఐ వి కృష్ణబాబు హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని నడిపితే జరిగే పరిణామాలను వివరించారు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని సీఐ కృష్ణ బాబు సూచించారు.

## మద్దిలో పంచామృత అభిషేకం



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ప్రతి శనివారం నిర్వహించు అభిషేక సేవ సందర్భంగా ఆలయ ముఖ మండపంపై స్వామివారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించారు. మజ్జిగ చలివేంద్రం వద్ద భక్తుల దాహార్తి తీరుతున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల,విరాళాల ద్వారా రూ. 1,34,242లు సమకూరింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ పర్యవేక్షకులు కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారుణి ఆర్ వి చందన తెలిపారు.

## ఉగ్ర మూకలను సమిష్టిగా ఎదుర్కోవాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: దేశంలో అలజడులు సృష్టించేందుకు ఉగ్రమూకలు చేస్తున్న ప్రయత్నాలను సమిష్టిగా ఎదుర్కోవాలని వైయస్సార్సీపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, మృతులకు నివాళులు అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు మాట్లాడుతూ కాశ్మీర్ ఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ జోనల్ చైర్మన్ బి వి ఆర్ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, ఏలూరు జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీను,పి పి ఎన్ చంద్రరావు,బత్తిన చిన్న,వందనపు వెంకటేశ్వరరావు,కుక్కల ధర్మరాజు, గురజాల పార్థసారథి,వామిశెట్టి హరిబాబు,చిప్పాడ వెంకన్న,గెడ్డాడ శ్రీను,రాఘవ రాజు ఆది విష్ణు, చనమాల శ్రీను,పలువురు కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మృతులకు నివాళులర్పించారు.

## మద్యం షాపులకు దరఖాస్తు స్వీకరణ

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ జంగారెడ్డిగూడెం,ఏలూరు,ఏలూరు రూరల్ పరిధిలోని వచ్చే 23,24,25 మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియకు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ స్టేషన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని సీఐ కె.శ్రీను బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు మే 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా ఆసక్తి గలవారు దరఖాస్తు రుసుము 2లక్షలు చెల్లించి దరఖాస్తును చేసుకోవచ్చునని సీఐ శ్రీనుబాబు తెలిపారు.

## శివాలయంలో అభిషేకం ,హెూమం.



అత్తిలి – ఏప్రిల్ 26 ( ప్రభాత వార్త ): అత్తిలి కొండల రాయుడు ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల సత్యనారాయణ రాజు అద్వర్యం లో తణుకు మండలం కొమరవరం లో గల శివాలయంలో మాస శివరాత్రి సందర్భంగా స్వామి వారికీ అభిషేకం , హెూమ కార్యక్రమాన్ని నిర్వహించారు. వంద లీటర్ల చెరుకు రసం , 20 లీటర్ల ఆవుపాలు , 10 లీటర్ల రోజ్ వాటర్, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## మానవత్వం లేని ఉగ్రవాదులను మట్టుబెట్టాలి




వేలేరుపాడు, ప్రభాత వార్త : కాశ్మీర్ లోని పహాల్గామ్ లో టూరిస్ట్ ప్రయాణికులను దయాదాక్షిన్యం లేకుండా 26 మందిని కాల్చి చంపడం బాధాకరం అని, అలాంటి ఉగ్రవాదులను కనికరం లేకుండా మట్టుబెట్టె దిశగా భారత్ ఆలోచించాలని వేలేరుపాడు మండలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. మృతుల కుటుంబాలకు భారత ప్రభుత్వం అండగా ఉండాలని వారి కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడివి. దుర్గారావు, కురుమెల్ల.శ్రీను, మజ్జి. శ్రీను, మల్లికార్జునరావు, లాల్ బహుదూర్, భోగర.వెంకటేశ్వర్లు, మరియు ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు ఎమ్మెల్యే అంజిబాబు అభినందనలు



భీమవరం ఏప్రిల్ 26 ప్రభాతవార్త :కష్టపడి ఇష్టపడి చదివితే అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబరచవచ్చునని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జెఈఈ మెయిన్స్ – 25 ఆలిండియా స్థాయిలో ప్రతిభ చాటిన భీమవరం తిరుమల విద్య సంస్థల విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు శనివారం వారి క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆలిండియాలో 1000 లోపు ర్యాంకులు 7 గురు విద్యార్థులు, 2000 లోపు ర్యాంకులు 12 మంది, 5 వేలు లోపు 20 మంది, 10 వేలు 46 మంది, 15 వేల లోపు 71 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం మన జిల్లాకే గర్వకారణమని అన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్ సాయిరాజు మాట్లాడుతూ జెఈఈ మెయిన్స్ లో తమ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని, 160 మంది విద్యార్థులు 35 వేల లోపు ర్యాంకులు సాధించారని, డి సుశాంత్ 276 ర్యాంక్, పిఎస్ వర్మ 337 ర్యాంకు సాధించారని తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. ఏవో రంగ శ్రీనివాస్, చెరుకువాడ రంగసాయి, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, చింతలపాటి బంగార్రాజు, సూరిశెట్టి కల్పన, ఎల్ సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పుటేరు ఆక్రమణలు తొలగించకపోతే కొల్లేరు ముంపు తప్పదు



**కైకలూరు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)** :ఉప్పుటేరులో ఆక్రమణల కారణంగా 10 వేల క్యూ సెక్కులు ప్రవహించవలసిన ఉప్పుటేరు 6 వేల క్యూ సెక్కులు మాత్రమే ప్రవహిస్తుందని ,ఇది ఇలానే కొనసాగితే కొల్లేరు ముంపు మరొకసారి తప్పదు అని శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు,ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం ఉప్పుటేరు అక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం వచ్చే నాటికీ ఆక్రమణల తొలగించాలని, అందుకు డ్రైనేజి, రెవిన్యూ, పోలీస్ శాఖలకు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. లేని పక్షంలో చట్టం తమ పని తాము చేసుకుంటూ పోతుందని పేర్కొన్నారు. కొల్లేరు సమస్య పై 5గురు ఎమ్మెల్యే లు, ఇద్దరు ఎంపీ లు కొల్లేరు సమస్యపై నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. దానికి ప్రతి ఫలమే ఈ నెల 16న సుప్రీంకోర్టులో వచ్చిన తీర్పు అన్నారు.త్వరలోనే సుప్రీంకోర్ట్ వారు పంపించే కమిటీ వస్తాదని అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ భలే యేసు రాజు, కొల్లి వరప్రసాద్ (బాబి), పూల రాజీ, పెనుమత్స త్రినాధ రాజు, ప్రసాద్ రాజు,కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యర్రాయిచెరువులో ఇరువర్గాల మధ్య ఘర్షణ, ఉద్రిక్తత

**తణుకు, ఏప్రిల్ 26(ప్రభాత వార్త):**
తణుకు మండలం యర్రాయిచెరువు గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరువర్గాలు బాహాబహీకు దిగాయి. దీంతో తణుకు రూరల్ పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన కారులను చెదరగొట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి... యర్రాయిచెరువు గ్రామం పరిధిలో తణుకు మండలం వేల్పూరు పాలెంతోపాటు ఇరగవరం మండలం కొమరవరం, యర్రాయిచెరువు పాలేలు ఉన్నారు. ఈ మూడు పాలేలకు సంబంధించి గ్రామంలో ఉన్న ఉమ్మడి చెరువును ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు వినియోగించుకుంటున్నారు. అయితే చెరువు మొత్తం వేల్పూరు పాలెం గ్రామస్థులకు చెందినది కావడంతో ఇటీవల కాలంలో చెరువు గట్టున ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు మూడు పాలేలకు చెందిన గ్రామస్తుల్లో ఎవరు చనిపోయినా దిన కార్యక్రమాలకు ఈ చెరువును వినియోగించుకుంటూ ఉంటారు. అయితే శుక్రవారం అర్థరాత్రి దేవాలయం నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో గ్రావెల్ దించారు. దీంతో యర్రాయిచెరువు, కావలిపురం పాలేలకు చెందిన గ్రామస్థులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకు దిగారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన కారులను చెదరగొట్టారు. మరోవైపు శనివారం సైతం గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో తణుకు రూరల్ సీఐ కృష్ణకుమార్, ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించినట్లు సీఐ కృష్ణకుమార్ తెలిపారు.

# తలసీమియా బాధితుల కోసం మే 8న 3కె, 5కె, 10కె రన్

25 బెర్తుల కెపాసిటీతో తలసేమియా బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించడం చాలా ఆనందంగా వుంది. తలసీమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహిస్తున్నాం. ఇందులో పాల్గొని



తలసీమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి. ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రెస్ మీట్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ, మా ఆహ్వానాన్ని మన్నించి ఈ ప్రెస్ మీట్‌కి విచ్చేసిన మీడియా వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఎస్ఎస్ తమన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. ఫిబ్రవరి 15న విజయవాడలో జరిగిన మ్యూజికల్ నైట్ లో తలసేమియా సెంటర్‌ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాము. 25 బెర్తుల కెపాసిటీతో ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసీమియా సెంటర్ ప్రారంభించడం చాలా ఆనందంగా వుంది. ఈవ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి. అది జరగకపోతే ప్రాణాలకే ముప్పు. అలాగే వారు వాడే మందులు కూడా చాలా ఖర్చు అవుతుంది. మనం చేసే గొప్ప సేవ రక్తదానమే. అందరూ 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరుతున్నాను. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. తలసీమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహిస్తున్నాం. ఇందులో పాల్గొని తలసీమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగునిస్తుంది. నేను వాళ్ళ కోసం ఎన్నో కిలో మీటర్లు పరిగెత్తడానికి రెడీ. మీరందరూ కూడా రెడీ అయి ఈ రన్‌లో పాల్గొనమని కోరుతున్నాను. అందరికీ కృతజ్ఞతలు అన్నారు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మేడమ్ భువనేశ్వరి డెడికేషన్‌తో మ్యూజికల్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ, లోకేష్ ముందు పెర్ఫామ్ చేయడం మెమరబుల్ ఎక్స్పీరియన్స్. తలసీమియా సెంటర్‌ని ప్రారంభించడం నాకు చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. చాలా హై ఇచ్చింది.

# 'సారంగపాణి జాతకం' సక్సెస్ సెలబ్రేషన్స్


సెన్సిబుల్ డైరెక్టర్ ఇంద్రగంటి మోహన కృష్ణ దర్శకత్వంలో సక్సెస్ ఫుల్ హీరో ప్రియదర్శి చేసిన చిత్రం సారంగపాణి జాతకం. శ్రీదేవీ మూవీస్ బ్యానర్ మీద శివలెంక కృష్ణప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీలో రూపా కొడవయూర్ హీరోయిన్‌గా నటించారు. ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ, ప్రియదర్శి వెర్సటైల్ హీరో అని నేను ముందు నుంచీ చెబుతూనే ఉన్నాను. ఇప్పుడు ఆడియెన్స్ కూడా చెబుతున్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్‌తో ఇది నా మూడో సినిమా. హ్యాట్రిక్ హిట్ అయినందుకు ఆనందంగా ఉంది. సినిమా బాగుందని ఎంతో మంది ఫోన్‌లు, మెసెజ్‌లు చేస్తున్నారు. ఇంతలా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కి థాంక్స్. 20 ఏళ్లుగా నన్ను ఈ ప్రేక్షకులు ప్రేమిస్తూ, ఆదరిస్తూనే ఉన్నారు. మా సినిమాకు బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. ఈ ప్రయాణంలో నాకు తోడు నిలిచిన నా టీంకు థాంక్స్. రూపా, వెన్నెల కిషోర్, వైవా హర్ష, శ్రీనివాస్ అవసరాల చివర్లో వచ్చి క్రెడిట్ తీసుకెళ్లిన తనికెళ్ల భరణి ఇలా అందరూ అద్భు



తంగా నటించారు. ఇది సకుటుంబ సపరివారసమేతంగా చూడదగ్గ చిత్రం. ఇది థియేటర్లోనే చూడాల్సిన చిత్రం. మా సినిమా అద్భుతంగా ప్రారంభం అయింది. ఈ మూవీని మరింత పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాన్న అని అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ, మా సారంగపాణి జాతకం టీం గెలిచింది. అంటే నేను కూడా గెలిచాను. వైజాగ్‌లో ప్రీమియర్లు వేసినప్పుడు ఫుల్ పాజిటివ్ వైబ్స్ వచ్చాయి. బుక్ మై షోలో మా చిత్రం ట్రెండ్ అవుతోంది. రివ్యూలు కూడా అద్భుతంగా వచ్చాయి. మా సినిమాను ఇంతలా ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. సినిమా గెలిచింది.. మేం గెలిచాం అని అన్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, సారంగపాణి జాతకం ఎప్పుడూ వాయిదా పడుతోందని అంతా అన్నారు. కానీ సరైన టైంకి వచ్చిందని ఇప్పుడు అంటున్నారు. మా చిత్రానికి అద్భుతమైన స్పందన వస్తోంది. దీనిప్రభంజనం ఇప్పుడే ప్రారంభం అయింది. మౌత్ టాక్‌తో ఈ చిత్రం మరింత ముందుకు వెళ్తుందని అంతా అంటున్నారు. మా సినిమాకు మీడియా ఎనలేని ప్రోత్సాహాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఇంత ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్.

# బెస్ట్ ఫిలిం కేటగిరీలో నామినేషన్ పొందిన కిరణ్ అబ్బవరం 'క' మూవీ

కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన సూపర్ హిట్ మూవీ "క" ప్రతిష్టాత్మక 15వ దాదాఫాల్కే ఫిలిం ఫెస్టివల్‌లో బెస్ట్ ఫిలిం కేటగిరీలో నామినేషన్ పొందింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మూవీ టీమ్ తమ హ్యాపీనెస్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. "క" సినిమాకు డెబ్యూ డైరెక్టర్స్ సుజీత్, సందీప్ రాసిన స్ట్రాంగ్ స్టోరీ, మ్యాజికల్ స్క్రీన్ ప్లే, సరికొత్త బ్యాక్ డ్రాప్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది. గతేడాది దీపావళికి రిలీజైన "క" సినిమా పెద్ద చిత్రాల పోటీని తట్టుకుని బాక్సాఫీస్ విన్నర్‌గా నిలిచింది. ఈ సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటించారు. "క" సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు.





నభా నటేష్ నయా లుక్

# 'శర్వా 38'లో అనుపమ పరమేశ్వరన్

చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ శర్వా 38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్‌ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హైవోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మీ రాధా మోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతుంది. ప్రీప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసుకుంది. ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్ శర్వా సరసన హీరోయిన్‌గా నటించడానికి ప్రాజెక్ట్ లోకి



వచ్చారు. పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు పేరుగాంచిన అనుపమ చేరిక సినిమా కథనానికి డెప్త్ జోడిస్తుంది. కథలో అనుపమ పాత్ర చాలా కీలకంగా వుండబోతోంది. అనౌన్స్ మెంట్ పోస్టర్ అనుపమన రగ్గడ్ ఇంటెన్స్ అవతార్‌లో 1960ల నాటి సినిమా వరల్డ్ కి సరిపోయేలా దుస్తులు ధరించి కనిపించారు. పోస్టర్ ఆమె పాత్ర కథాంశానికి తీసుకువచ్చే బలం, సంక్లిష్టత గురించి తెలియజేస్తోంది. 1960ల చివరలో ఉత్తర తెలంగాణమహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన శర్వా 38 ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హైస్టేక్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది. ఈ సినిమా కోసం శర్వా స్పెషల్‌గా మేకోవర్ అయ్యారు. శర్వా 38కి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు, సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. నటీనటులు: చార్మింగ్ స్టార్ శర్వా, అనుపమ పరమేశ్వరన్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సంపత్ నంది
నిర్మాత: కేకే రాధామోహన్, బ్యానర్: శ్రీ సత్యసాయి ఆర్ట్స్
సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, డిపిఒ: సౌందర్ రాజన్ ఎస్,
సంగీతం: భీమ్స్ సిసిరోలియో
ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె
పిఆర్ఒ: వంశీ శేఖర్.

# జార్జియా లొకేషన్స్ రెక్కీలో బోయపాటి శ్రీను పుట్టినరోజు వేడుకలు

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, రామ్ ఆచంట, గోపీ ఆచంట, 14 రీల్స్ ప్లస్, ఎమ్ తేజస్విని నందమూరి ప్రజెంట్స్ అఖండ 2: తాండవం జార్జియా లొకేషన్స్ రెక్కీలో బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను పుట్టినరోజు వేడుకలు గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరిబాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ చిత్రం నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ జార్జియాలో జరగనుంది. ప్రస్తుతం దర్శకుడు బోయపాటి శ్రీను అక్కడ అద్భుతమైన ప్రదేశాల కోసం రెక్కీ చేస్తున్నారు, బాలకృష్ణ, ఇతర ప్రముఖ తారాగణం సభ్యులు పాల్గొనే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. జార్జియా సీనరిక్ బ్యూటీ నేపథ్యంలో ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా ఉంటాయి. జార్జియాలో జరుగుతున్న రెక్కీల మధ్య బోయపాటి శ్రీను తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఇది సినిమా పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలోకి రానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట,



గోపి ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్
సమర్పణ: ఎం తేజస్విని నందమూరి
సంగీతం: థమన్ ఎస్, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్
ఎడిటర్: తమ్మిరాజు
ఫైట్స్: రామ్‌లక్ష్మణ్
ఎఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'కాంత' ఫస్ట్ లుక్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ కాంత. అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్లను రిలీజ్ చేసిన తర్వాత మేకర్స్ ఇప్పుడు ఈ చిత్రం నుండి మరొక ముఖ్యమైన పాత్రను పరిచయం చేశారు. వెరీ ట్యాలెంటెడ్ సముద్రఖని పుట్టిన రోజును పురస్కరించుకుని, టీం అతని ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. అద్భుతమైన మోనోక్రోమ్ ప్యాలెట్‌లో ప్రజెంట్ చేసి ఈ పోస్టర్‌లో సముద్రఖని ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. ఈ పోస్టర్ ఇది సినిమా కాల నేపథ్యాన్ని అద్భుతంగా చూపింది. అతని ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్‌తో స్టైలింగ్, అతని పాత్ర కథనంలోపవర్ ఫుల్‌గా ఉంటుందని సూచిస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో వున్నాయి. కాంతా గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. సినిమా విడుదల తేదీ త్వరలో అనౌన్స్ చేయనున్నారు. తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే



సాంకేతిక సిబ్బంది:
దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్
బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సాయికృష్ణ గద్వాల్, సుజయ్ జేమ్స్
లైన్ ప్రొడ్యూసర్: శ్రవణ్ పాలపర్తి, డిఒపి: డాని శాంచెజ్ లోపెజ్, ఆర్ట్ డైరెక్టర్:రామలింగం
రచయిత: తమిళ్ ప్రభ
సంగీతం: ఝను చంతర్
ఎడిటర్: లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్, కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, అర్చనరావు, హర్మాన్ కౌర్
పీఆర్వో: వంశీ శేఖర్.

# మే 9న 'సింగిల్' రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ మూవీ రిలీజ్ డేట్‌ని అఫిషియల్‌గా అనౌన్స్ చేశారు. సింగిల్ మే9న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన హిస్టారిక్ డేట్ అనౌన్స్‌మెంట్ వీడియో ఆకట్టుకుంది. హీరో శ్రీవిష్ణు మే9న రిలీజైన కల్ట్ సూపర్ హిట్ మూవీస్ గురించి చెబుతుండగా చివర్లో నిర్మాత అల్లు అరవింద్ జైలర్ హుకుం స్టయిల్‌లో మే 9న రిలీజ్ డేట్‌ని లాక్ చేయడం ఇంట్రస్టింగ్‌గా వుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన రెండు పాటలు చార్ట్ బస్టర్ హిట్స్



అయ్యాయి. ఈ చిత్రంలో కేతికా శర్మ, ఇవానా ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ విశాల్ చంద్ర శేఖర్. సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడిటింగ్ ప్రవీణ్ కెఎల్. ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. నటీనటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు.

సాంకేతిక సిబ్బంది: సమర్పణ: అల్లు అరవింద్, రచన, దర్శకత్వం: కార్తీక్ రాజు, నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి బ్యానర్లు: గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్, సంగీతం: విశాల్ చంద్ర శేఖర్, డిఓపి: ఆర్ వెల్‌రాజ్
ఎడిటర్: ప్రవీణ్ కెఎల్, డైలాగ్స్: భాను భోగవరపు నందు సవిరిగాన, ఆర్ట్: చంద్రికా గొర్రెపాటి, కాస్ట్యూమ్ డిజైనర్: అయేషా మరియం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అజయ్ గద్దె
డైరెక్షన్ టీం: రామ నరేష్ నున్న, ప్రసన్న నెట్టెం, శంకర్ కొత్త, సాయి కిరణ్ కట, సువర్ణ సుంకరి, సందీప్ హర్ష, సుబ్బారెడ్డి
పీఆర్వో: వంశీశేఖర్
మార్కెటింగ్: విష్ణు తేజ్ పుట్ట.

# 'హిట్: ది థర్డ్ కేస్' నుంచి సాంగ్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మేకర్స్ తను అనే స్పెషల్ సాంగ్‌ని విడుదల చేశారు. ఇది రొమాంటిక్, ఇంటెన్స్, పూర్తిగా ఒకే టేక్‌లో షూట్ చేశారు. మిక్కీ జె మేయర్ కంపోజిషన్, అనిరుధ్ రవిచందర్ వాయిస్ మెస్మరైజ్ చేశాయి. రాఘవ్ రాసిన సాహిత్యం నాని పాత్ర భావోద్వేగాలను డీప్‌గా చూపిస్తుంది. సినిమాలోని క్రైమ్ వరల్డ్ నేపథ్యానికి భిన్నంగా ఉండే సున్నితమైన విజువల్స్ కట్టిపడేశాయి. శ్రీనిధి శెట్టి పాత్రను కలవడానికి వెళ్తున్న నానిని హ్యాపీ మూమెంట్ లో చూడటం, కేఫ్ రీయూనియన్ సన్నివేశం మనసు ఆకట్టుకుంది. సాను జాన్ వర్గీస్ కెమెరా వర్క్ ప్రతి విజువల్‌ని మ్యాజికల్‌గా ప్రజెంట్ చేసింది. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. 'హిట్: ది థర్డ్ కేస్' మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను
నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్, డీవోపీ: సాను జాన్ వర్గీస్
సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్



ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం: డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలరిస్ట్: ఎస్ రఘునాథ్ వర్మ, పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# పిల్లలకు డబ్బు విలువ తెలపాలి



చాలామంది తల్లిదండ్రులు పిల్లలు కోరిన వెంటనే అడిగినవి సమకూరుస్తున్నారు. పిల్లల్ని అలా పెంచడమే గొప్ప అని ఫీలవుతున్నారు. తాము పడిన ఇబ్బందులు తమ పిల్లలు పడకూడదని భావిస్తున్నారు. అయితే పిల్లలకు ఇలా అవసరాలకు మించిన సౌకర్యాలను కల్పించడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కష్టం విలువ తెలియకుండా పెంచడం వల్ల వారిలో సర్దుకుపోయే స్వభావం తగ్గిపోతుందని చెబుతున్నారు. ఇలాగే పెరిగితే వారి భవిష్యత్తుపైనా ప్రభావం పడుతుందని అంటున్నారు. పిల్లలు అడగకముందే అన్ని కొనివ్వడం కాదు. వాళ్లు అడిగింది కొనివ్వడానికి కూడా ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. అది చిన్న ఆటబొమ్మ అయినా పెద్ద వస్తువైనా అవసరమైతేనే తీసుకోవాలి. అది కూడా కొన్ని షరతులు విధించి మరీ అందివ్వాలి. పిల్లలు కోరిన వస్తువు దక్కాలంటే వారికి కొన్ని లక్ష్యాలను నిర్దేశించాలి. ఇంటి పనులు చేసి పెట్టడమో పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకోవడమో ఇలాంటి టార్గెట్లు విధించాలి. వాటిని పూర్తి చేస్తేనే ఆయా వస్తువులు కొనిస్తామని చెప్పాలి. అప్పుడే ఏదైనా కావాలంటే కష్టపడాల్సిందే అన్న విషయం పిల్లలకు అర్థమవుతుంది. ఇక కొందరు పిల్లలు మరీ మంకుపట్టు పడుతుంటారు. తమకు అవసరం లేదని తెలిసినా కొనివ్వాల్సిందేనని భీష్మించుకుంటారు. వారి అల్లరి భరించలేకో, ఏడుపు ఆపాలనో కొనివ్వడం మొదలుపెట్టారో వాళ్లు దాన్నే అలుసుగా తీసుకుంటారు. మీ బలహీనతను తమకు అనుకూలంగా మలుచుకుంటారు. అందుకే, ఇలాంటి సందర్భాల్లో ఖచ్చితంగా నో చెప్పేయండి! ఏడ్చినా, మంకుపట్టుపట్టినా కొద్దిసేపే ఉంటుంది. మరీ శ్రుతిమించితే వారికి అవసరమైన వేరే వస్తువును కొనివ్వండి. ఖరీదైన వస్తువుల విషయంలోనూ ఇదే విధంగా ఉండండి. తక్కువధరలోనూ ఎక్కువ సంతృప్తిని ఇచ్చే విధానాలను వారికి పరిచయం చేయాలి. అప్పుడే పిల్లలకు డబ్బు విలువ, జీవితం విలువ తెలిసొస్తుంది.

## అతిశయం మంచిది కాదు!



'అతిశయించువాడు దేనినిబట్టి అతిశయింపవలెననగా, భూమి మీద కృపచూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటనుబట్టియే అతిశయింపవలెను, అట్టి వాటిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు' (యిర్మీయా 9:24). కొందరు తమ తెలివితేటల్ని బట్టి, మరికొందరు తమ ఆస్తిఅంతస్తులనుబట్టి, ఇంకొందరు హోదాను బట్టి అతిశయిస్తుంటారు. నిజమే తమకు అన్ని కలిగినప్పుడు వాటి విషయంలో గర్విస్తుంటారు. సమాజంలో తామే గొప్పవారంగా భావిస్తుంటారు. కానీ భూమిపై కృపను చూపిస్తూ, నీతిన్యాయాలను జరిగించే దేవుడిని బట్టి మనం అతిశయించాలని దేవుడి కోరిక. అసలు దేవుడు మనల్ని జ్ఞాపకం చేసుకోవడమే గొప్ప ధన్యత. ఇలాంటి దేవుడిని మనం ఆరాధిస్తూ, ఆయన నీతిలో జీవించడం బట్టి దేవుడు సంతోషించేవాడుగా ఉన్నాడు. కానీ మనం చాలాసార్లు మనకున్న తలాంతులను బట్టి అతిశయించేవారంగా, ఇతరులను తృణీకరించేవారంగా ఉంటాం. మన నీతిక్రియలు మురికిపేలికలు వంటివి. అయినా ఆ మురికిలోనే మునిగితేలిపోతుంటాం. దేవుడిని పరిశీలించం. ఆయన గుణగణాలను ధ్యానించం. అవును మనల్ని మనం చూసుకుంటే ఎలాంటి మార్పు ఉండదు. కానీ దేవుడి నీతిలో, న్యాయంలో నిత్యం మనల్ని మనం పరిశీలించుకుంటే, దేవుడి భక్తిలో వృద్ధి చెందగలం. ఎంతైనా మనల్ని మనం తగ్గించుకుంటాం. అతిశయించే మనసుభావనకు ఏమాత్రం చోటు ఇవ్వం. నిత్యం దేవుడిని క్షమాపణలు వేడుకుంటూ, మంచి విశ్వాసంలో జీవించగలం.

అందుకే మన కన్నులు ఎప్పుడూ దేవుడిపై ఉంచాలి. మనసులో ఆయనను ఆరాధిస్తూ ఉండాలి.

ఇలాంటివారి విషయంలో దేవుడు సంతోషిస్తాడు. ఈవిధంగా జీవిస్తూ, మనమూ అన్ని విషయాల్లో వృద్ధి చెందుదాం.

**- పి.వాణిపుష్ప**

అంతర్వాణి

## చాక్లెట్లలో పోషకాలు



చాక్లెట్ పేరు చెబితే చిన్నా, పెద్దా ఎవరికైనా నోరూరుతుంది. కానీ తిన్న తర్వాతే, మనసులో ఎక్కడో చిన్న ఇబ్బంది మొదలవుతుంది. అందులో చక్కెరలూ, కెలోరీలు గుర్తొచ్చి, ఆరోగ్యానికి మంచిది కాదేమో అనిపిస్తుంది. ఇక నుంచి అలా ఆలోచించాల్సిన పనిలేదు. ఎందుకంటే చాక్లెట్‌లో మన జీర్ణ వ్యవస్థకి మేలు చేసేలా ప్రోబయాటిక్స్ రూపంలో అదనపు పోషకాలని కలుపుతున్నారు. మనదేశంలోని జెపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (జిట్) శాస్త్రవేత్తలు. అదేమంత కష్టమైన పని కాద్ను అని అనుకోవచ్చు. కాని పెరుగూ, మరి కొన్ని రకాల పులిసిన పదార్థాలు మాత్రమే లభించే ప్రోబయాటిక్స్ ఏ ఇతర పదార్థాలతో కలిపినా మారిపోతుంది... ఇష్టంగా తినలేరు. అలా కాకుండా ఉండేందుకు ప్రోబయాటిక్స్ మన పొట్టలోకి చేరి చక్కగా పని చేసేందుకు కొన్ని ప్రియాటిక్స్ కూడా కలిపి ఈ చాక్లెట్‌ని తయారుచేస్తున్నారు. ప్రోయబాటిక్స్‌ని ఆరోగ్యంగా ఉంచే ఆహారమే ఈ ప్రియాటిక్స్. పవర్ హౌస్‌గా మారిన ఈ చాక్లెట్లు అనేక అనారోగ్యాలకి చెక్ పెట్టడంతోపాటు, మునుపటి కంటే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లని కలిగి రోగ నిరోధకశక్తిని పెంచుతాయిఅంటున్నారు.

# ఇన్‌ఫ్లమేషన్‌కు పచ్చని పదార్థాలు

శరీర భాగాల్లో తలెత్తే ఇన్‌ఫ్లమేషన్ లేదా మంటని తగ్గించేందుకు ఈ పసుపు పచ్చని పదార్థాలు ఎంతో సహాయ పడతాయి. ఇంకా మన శరీరం మీద ఏర్పడిన గాయాల్నీ ఇవి త్వరగా మాన్పుతాయి. సూపర్ ఫుడ్స్‌గా పిలిచే వీటిని తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ బాగా అందుతుంది. చెడు కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. అందుకే గుండె జబ్బులొచ్చే అవకాశం తక్కువేనట. ఆరు నెల పాపాయికీ ఇచ్చే పోషకాలపండు అరటి. అందరికీ బాగా తెలిసిన ఈ పసుపు రంగు పండుతో విటమిన్లతో పాటు పొటాషియం కూడా అధికంగా వస్తుంది. దీంతో శరీరంలోని నాడీ వ్యవస్థ, కండరాలూ ఆరోగ్యంగా ఉంటాయి. ఇంకా రక్తపోటు నియంత్రణలో ఉంటుందట. ఆరోగ్యానికి అవసరమైన విటమిన్‌సికి ఎల్లో సూపర్ ఫుడ్స్ పెట్టింది. పేరు అని చెప్పొచ్చు. కమలాలూ, నిమ్మకాయలూ,



పైనాపిల్, పొడిబారకుండా ఉంటుంది. వీటితో కొలాజిన్ ఉత్పత్తి హృద్రోగాలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను అడ్డుకుంటుంది. కమలా పండులోని పాలీఫినాల్స్.. వైరల్ ఇన్‌ఫెక్షన్లనీ రానీయవు. అందుకే తరచూ జలుబూ జ్వరంతో బాధ పడేవాళ్లకి ఇవి ఎంతో మేలు చేస్తాయి.

చిలగడ దుంపతోపాటు క్యారెట్లలోని బీటీ కెరొటిన్ -వృద్ధాప్య ఛాయల్ని త్వరగా రాకుండా అడ్డుకుంటాయి. నిత్యం రెండు ఎల్లో కివీ పండ్లను తింటే శరీరంలోని అధిక కొవ్వు తగ్గిపోతుంది. బంగారు వర్ణంలో నోరూరించే పనసని పండులా తినడమే కాకుండా కూరల్లోనూ భాగం చేస్తున్నారు. మసాలాల్ని పీల్చుకుని శాకాహారుల ఐస్‌క్రీము ల్లోనూ చేరి పోయింది. అన్ని చోట్ల డిమాండు రావడానికి కారణం అధిక పీచు, ప్రోటీన్లూ ఇంకా కాపర్, పొటాషియం లాంటి ఖనిజాలూ అందుతాయి. అంతే కాదు, ఇది రక్తంలోని చక్కెర స్థాయిల్ని అదుపులో ఉంచుతుంది. టొమాటా, వంకాయ, క్యాప్సికమ్, బీన్స్, కాలీఫ్లవర్, యాపిల్ కివీ, పుచ్చకాయ, డ్రాగన్‌ఫ్రూట్ లాంటివీ పసుపు ఛాయతో దొరుకుతూ ఎన్నో పోషకాల్ని అందిస్తున్నాయి. పసుపు రంగు పండ్లూ కూరగాయల్ని యాంటీ ఆక్సిడెంట్ కారకం. ఇది రోగాల్ని దరిచేరనివ్వదు. వీటిల్లోని అధికపీచు బరువు తగ్గాలనుకునేవారికీ ఉపయోగపడు తుంది. పీచుతో జీర్ణరసాలు పెరిగి మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణాశయమూ

ఆరోగ్యంగా ఉంటుంది ఈ ఆహారపదార్థాల్లోని కెరొటినాయిడ్స్ రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడతాయని ఎన్నో పరిశోధనల్లో బయట పడింది. ఇతర వాటితో పోలిస్తే ఈ రంగు పండ్లూ,కూరగాయల్లో సహజ చక్కెరలు ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందుకే ఇవి ఎనర్జీ బూస్టర్లుగా పని చేస్తూ రోజంతా చురుగ్గా ఉంటాయి. అందుకే ఇవి ఎనర్జీ బూస్టర్లుగా పని చేస్తూ రోజంతా చురుగ్గా ఉంచుతాయి. .విటమిన్ కె. మాంగనీస్‌లు అధికంగా ఉండే వీటిని రోజూ తీసుకోవడం వల్ల దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ప్రకాశవంతమైన ఈ పసుపు రంగు సానుకూల దృక్పథాన్ని పెంచుతుంది. అందుకే ఈ పదార్థాల్ని తీసుకోవడం వల్ల మానసిక ఉల్లాసం కల్గుతుంది. ఒత్తిడీ తగ్గుతుందట. ఈ పసుపు రంగు పదార్థాలు వంటకాలకు చక్కని రంగుతోపాటు రుచినీ ఇస్తాయి. సలాడ్లు, సూపులతో పాటు పిజ్జా, పాస్తా ల్లాంటి వాటిల్లో గార్నిష్ చేయడానికి ఉపయోగిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే .. అరటి, బొప్పాయి లాంటి ఏడాది పొడవునా దొరికే పండ్ల దగ్గర్నుంచీ వేరు వేరు సీజన్లలో మాత్రమే అందుబాటులో ఉండే మామిడి, కమలా ల వరకూ రకరకాల పసుపు రంగు పండ్లనూ- దోసకాల, కాప్సికకం లాంటి ఎల్లో కలర్ కాయగూరల్నీ రోజూ తినే ఆహారంలో చేర్చుకున్నామంటే.. ప్లేటే కాదు మన ఆరోగ్యమూ కలర్‌ఫుల్‌గానే ఉంటుంది.

# మొక్కల ఎదుగుదలకు..

ఇళ్లల్లో మొక్కలు పెంచడం చాలా చోట్ల చూస్తున్నాం. ఇళ్లు చిన్నమైనప్పటికీ ఏవో ఒక మొక్కలను పెంచుతున్నారు. వీటిలో కొన్ని ఆలంకరణ కోసం అయితే, మరికొన్ని ఆరోగ్యం కోసం. మనల్ని సంరక్షించే ఈ మొక్కలను కాపాడేందుకు సహజ ఎరువులను ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు.



✓ ఇంట్లో అరటి పండ్లు తిన్న తొక్కలను ముక్కలుగా కోసి ఒక బకెట్ లేదా బాటిల్‌లో వేసి నిండుగా నీటిని నింపాలి. వీటిని ఒక రాత్రంతా నిల్వ చేసి మరుసటి రోజు మొక్కలపై పిచికారీ చేసినా.. మొక్క ఉండే కుండీలో వేసినా అవి ఆరోగ్యంగా పెరుగుతాయి. క్రిమికీటకాలు దరిచేరవు. ఇంట్లో వాడేసిన నిమ్మ చెక్కలను బకెట్‌లో వేసి రెండురోజుల తరవాత తొక్కలను వడకట్టాలి. ఈ నీటిని మొక్కలకు పోయాలి. ఇలా చేయడం వల్ల నేలలో పిహెచ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. వేర్లకు పురుగు పట్టకుండా మొక్కలను కాపాడుతుంది. నిమ్మకి బదులు నారింజ తొక్కలను కూడా వాడవచ్చు. ఇలా ఇంట్లో కూరగాయల తొక్కలను, గుడ్ల పెంకులను, ఉల్లిపొట్టును మొక్కలకు వేస్తూ ఉంటే మొక్కల ఎదుగుదలకు బాగా ఉపయోగపడతాయి. ఏవి వేసినా మొక్కల పై భాగంలో చెత్త పేరుకుపోకుండా చూడాలి.

---

## బ్యాంక్ ఉద్యోగులతో సమానంగా
# గోల్డ్ అప్రైజర్స్‌లకు గౌరవం ఇవ్వాలి
### ఎఐఇబిఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** బ్యాంకు ఉద్యోగులతో సమానంగా గోల్డ్ అప్రైజర్స్ గౌరవం ఇవ్వాల్సిందేనని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం (ఎఐఈబిఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు అన్నారు. శనివారం నగరంలోని కర్మన్‌ఘాట్, ఏపిఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ ప్రథమ మహాసభ ఘనంగా జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు టి.రవీందర్‌నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలకు బి.ఎస్.రాంబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల అర్థిక వృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజర్స్ అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంతో పాటు గోల్డ్ అప్రైజర్స్ వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డులను అందజేయాలన్నారు. అదేవిధంగా వారికి కమిషన్ వేతనం రూపంలో అందజేసి గౌరవ ప్రదమైన జీవితాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల రిజర్వుబ్యాంక్ విడుదల చేసిన మార్గ దర్శకాలు గోల్డ్ అప్రైజర్స్ పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయని వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంక్‌ల్లో రుణాలు ఏగవేసిన బడా కార్పొరేట్లకు లక్షల కోట్లను మాఫీ చేసిన ఆర్‌బిఐ, అదే బ్యాంక్ ఆర్థిక వృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజ ర్స్కు మాత్రం అన్యాయం చేస్తోందని విమర్శించారు. సుదీర్ఘ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు గోల్డ్ అప్రైజర్స్ సంసిద్ధంగా ఉండాలని నాయకులకు దిశా నిర్దేశనం చేశారు. పహేల్గాంలో మరణించిన వారికి మహాసభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శులు పి.వి.కృష్ణరావు, నల్లపరెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శులు సమద్ ఖాన్, అజయ్‌కుమార్, మధుసూదన్, తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్రోజు రాఘవచారి, ఆంధ్రప్రదేశ్ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




**ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ మహాసభలో మాట్లాడుతున్న అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు**

# విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో పారిశుధ్య పనుల టెండర్లు రద్దు

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వాసుపత్రుల్లో పారిశుధ్య పనులకు పిలిచిన టెండర్లు వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో వాటిని రద్దు చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. భోధనాసుపత్రులు, జిల్లా,ప్రాంతీయ,సామాజిక ఆస్పత్రులను 3 జోన్లుగా విభజించి, వాటిలో పారిశుధ్య పనులకు రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ టెండర్లు పిలిచింది. వాటిని దకి్కంచుకునేందుకు ప్రైవేటు సంస్థల నుండి తీవ్ర పోటీ నెలకొంది. టెండరులో పేర్కొన్న కొన్ని నిబంధనలను సవాల్ ఏస్తూ పలు సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి. మరో వైపు ముగ్గురు ఎంఎల్ఏలు పోటీలో ఉన్న పలు కంపెనీల పేర్లను ఉదహరిస్తూ, వారు గత ప్రభుత్వ హయాంలో అవకతవకలకు పాల్పడినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఓ కంపెనీ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేసినట్లు టెండర్ ధరఖాస్తుతో సమర్పించిన ధృవపత్రం బోగస్‌దని తేలింది. ఈ టెండర్ల విషయంలో రాజకీయ జోక్యం కూడ చోటు చేసుకుంది.

ఈ నేపథ్యంలో సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన బీఎఫ్‌సీ(బిడ్ ఫైనలైజేషన్)లో పారిశుధ్య టెండర్లను రద్దు చేయాలని దాదాపు నిర్ణయం తీసుకున్నారు.

రాయలసీమలో పెస్ట్ అండ్ రొడెంట్ కంట్రోల్ పనుల టెండరును కూడ రద్దు చేయాలని నిర్ణయించారు. దీని విలువ రూ.220 కోట్లు ఉంటుంది. మిగిలిన టెండర్లు ఖరారయ్యాయి.

## డిప్యూటీ సిఎంపవన్‌తో తమిళనాడు నేత కె.ఎస్. రాధాకృష్ణన్



**పవన్ కళ్యాణ్‌కు కరుంగాలి కంబు(దండం)ను బహూకరిస్తున్న కె.ఎస్. రాధాకృష్ణన్**

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రచయిత, పర్యావరణ పోరాట నాయకుడు కె.ఎస్.రాధాకృష్ణన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వర్తమాన తమిళనాడు రాజకీయాలు, భాష సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలు చర్చకు వచ్చాయి. పర్యావరణపరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై కేరళ ప్రభుత్వంతో సాగిన న్యాయ పోరాటంలో తన పాత్రను రాధాకృష్ణన్ తెలియచేశారు. పశ్చిమ కనుమలలో పర్యావరణ పరిరక్షణకి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో చేసిన పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాజకీయంగా తమిళనాడు ముఖ్యమంత్రి దివంగత కరుణానిధి, నెడుమారన్, ఈవీకే సంపత్ లాంటి నాయకులతో ఉన్న అనుబంధాన్ని ఆయన ప్రస్తావించారు. పవన్ కళ్యాణ్‌ని సత్కరించి కరుంగాలి కంబు(దండం)ను బహుకరించారు. కరుంగాలి కంబుకి ఇరువైపులా పవిత్రమైన పంచలోహాలతో కూడిన క్యాప్స్ ఉంటాయని రాధాకృష్ణన్ వివరించారు. పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతును ఇస్తుందని పవన్ కళ్యాణ్‌కు కె.ఎస్.రాధాకృష్ణన్‌తో తెలిపారు. పర్యావరణ పరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయంలో తమ సహకారం ఉంటుందని తెలిపారు.

# సిబిఐ వలలో రైల్వే చీఫ్ ఇంజనీర్
## మరో ముగ్గురు అరెస్టు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 26,ప్రభాతవార్త** కేంద్ర అవినీతి నిరోధక శాఖ నిఘా సంస్థ(సిబిఐ) ఈసారి ఆగ్నేయ మద్య రైల్వేపై పంజా విసిరింది. ఈ దాడుల్లో రైల్వేకి చెందిన ఓ చీఫ్ ఇంజనీర్, మరో ముగ్గురు సహా మొత్తం నలుగురు నింధితులు సిబిఐ వలలో పడ్డారు. దీంతో రైల్వే కార్యాలయాల్లో విషాద చాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే ఆగ్నేయ మద్య రైల్వే బిలాస్‌పూర్‌లో ఐఆర్ఎస్ఇ-2000బ్యాచ్‌కు చెందిన ఇంజనీరింగ్ అధికారి చిన్న,పెద్ద వంతెనలు,ఆర్ఓబి,ఆర్‌యుబి, రైలు మార్గం సామర్థ్యం పెంపుదల,ట్రాక్ లైనింగ్ పనులను ఓ ప్రైవేట్ కంపెనీకి పనులు అప్పగించేందుకు సానుకూలంగా వ్యవహరించిన సదరు రైల్వే చీఫ్ ఇంజనీర్ వర్క్ ఆర్డర్ మంజూరు చేసి అప్పగించేందుకు గాను,సదరు ప్రైవేటు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఉద్యోగిలను సిఇ స్వస్థలమైన ఝార్ఖండ్‌లోని రాంచీ పట్టణంలో తన కుటుంబ సభ్యుడుకి రూ.32లక్షల మొత్తాన్ని ఇవ్వమని ఆదేశించినట్లు ఆరోపణలు రావడంపై దృష్టి సారించారించిన సిబిఐ వలసన్ని చాకచక్యంతో రెడ్‌హ్యాండెడ్‌గా రైల్వే సిఇతో పాటు అతని కుటుంబ సభ్యుడు, లంచం ఇచ్చిన సదరు ప్రైవేటు కంపెనీ ఎండి, ఉద్యోగులను సిబిఐ అరెస్టుచేసి సిఇ కుటుంబ సభ్యుల నుంచి రూ.32లక్షల లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. ఇదే సమయంలో చత్తీస్‌ఘడ్, బిలాస్ పూర్, రాంచీ సహా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి పలు నేరారోపణలకు సంబంధించిన పలు కీలక పత్రాలను, నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని సిబిఐ వర్గాలు తెలిపాయి.

# ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

**విజయవాడ, ఏప్రిల్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి పర్యటన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం వెనుక ఏర్పాటు చేస్తున్న సభా వేదిక ప్రాంగణంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ సంబంధిత అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈసందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ వివిధ టాస్కులు కేటాయించిన అధికారులు ఆయా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. టెంటటివ్ కార్యక్రమం ప్రకారం ప్రధాని మోడి మే 2న మధ్యాహ్నం 3గం.లకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయానికి చేరుకుని 1.4కి.మీల మేర రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. తదుపరి సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి శంఖుస్థాపనతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నట్లు చెప్పారు. సభ అనంతరం సా.5.గం.లకు సభా ప్రాంగణం నుండి హెలీకాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ బయలు దేరుతారని చెప్పారు. ప్రధాని సభకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ప్రముఖులు చేరుకునేలా 8 రూట్లను సిద్ధం చేయడం జరుగుతోందని, వాహనాలు పార్కింగ్ కోసం 9 పార్కింగ్ స్థలాలను గుర్తించి అక్కడ తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు వంటివి వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ వేగవంతుగా పూర్తి చేయాలని వివిధ టాస్క్ లు కేటాయించిన అధికారులను వీరపాండ్యన్ ఆదేశించారు. ఈనెల 30వ తేదీన రిహార్సల్ ఉంటుందని,



తదుపరి ఎస్పిజి రిహార్సల్స్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాని సభకు వచ్చే ప్రజలందరికీ పూర్తి స్థాయిలో ఆహారం అందించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఆయా పార్కింగ్ ప్రాంతాల్లో సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంకా పలు ఏర్పాట్లకు సంబంధించి ఆయా నోడలు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో అదనపు డిజిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని సభకు 100 మందికి పైగా వివిఐపిలు, 15 మంది వరకు ఎంఐపిలు, 5వేల మంది వరకు విఐపిలు రానున్నారని అందుకు అనుగుణంగా పార్కింగ్ ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతంలో నిరంతరం మైక్ అనౌన్స్మెంట్ చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి డ్యూటీ సంబంధించి ఆయా శాఖలు జాబితా ఇవ్వాలని కోరారు.

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరి వన్యప్రాణుల అభయారణ్యంపై మరోసారి తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అయితే,కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై సుప్రీం కోర్టును ప్రైవేటు మత్సకారుల సంఘం ఆశ్రయించిన విషయం విదితమే. ఇక,కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలను ఏపీ నెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సరిగ్గా అమలు చేస్తుందో,లేదో నివేదిక ఇవ్వాలని జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం సూచించింది.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా కాన్పూర్ సెంట్రల్-బెంగళూరు మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 26,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ కాన్పూర్ సెంట్రల్-బెంగళూరు-కాన్పూర్ సెంట్రల్ మద్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాన్పూర్ సెంట్రల్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 04131ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27నుంచిజూన్ 1వరకు ప్రతి ఆదివారం సాయంత్రం 7.50గంటలకు కాన్పూర్ సెంట్రల్ నుంచి బయలుదేరి మంగళవారం సాయంత్రం 6.30గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి కాన్పూర్ సెంట్రల్ వెళ్లే నెంబర్ 04132ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30నుంచి జూన్ 4వరకు ప్రతి బుధవారం ఉదయం 7.10గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి శుక్రవారం తెల్లవారుజామున 2గంటలకు కాన్పూర్ సెంట్రల్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో తెలుగు రాష్ట్రాల్లో సిర్పూర్,కాగజ్ నగర్, బెల్లంపల్లి, చిర్యాల,వరంగల్లు,ఖమ్మం,విజయవాడ,చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు స్టేషన్లతో పాటు ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్,మహారాష్ట్ర,తమిళనాడు రాష్ట్రాల్లోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.






# ప్లే ఆఫ్స్‌పై ఉత్కంఠ

## టీమ్‌ల మధ్య పోటా పోటీ పోరు.. వెనకబడిన జట్లు అదుకునేనా!

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజను అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఈ ఐపీఎల్‌లో 74 మ్యాచ్‌లకు గాను ఇప్పటి వరకూ 49 మ్యాచ్‌లు జరిగాయి. ఇక ఐపీఎల్‌లో సాధారణంగా ఏవైనా జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే కనీసం 8 మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది. ఇక దీని ప్రకారం చూసినట్టయితే శనివారం రాత్రి జరగాల్సిన మ్యాచ్‌ను మినహాయిస్తే ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ 8 మ్యాచ్‌లకు 6 మ్యాచ్‌లు గెలిచి 1.104 నెట్ రన్ రేటుతో పాయింట్ల పట్టికలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ కూడా 8 మ్యాచ్‌లకు 6 మ్యాచ్‌లలో విజయం సాధించింది. రెండు మ్యాచ్‌ల్లో మాత్రం ఓడిపోయింది. రన్ రేట్ కాస్త తక్కువగా ఉండటంతో 0.657 తో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు 9 మ్యాచ్‌లకు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి మూడింటిలో ఓటమి పాలైంది. ముంబై ఇండియన్స్ 9 మ్యాచ్‌ల్లో ఐదింటిలో విజయం సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ఈ నాలుగు జట్లు టాప్ 4లో కొనసాగుతున్నాయి. ఇక పంజాబ్ కింగ్స్ 8 మ్యాచ్‌లు ఆడి 5 మ్యాచ్‌ల్లో విజయంతో ప్రస్తుతం 5వ స్థానంలో కొనసాగుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ 9 మ్యాచ్‌లు ఆడి 5 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. కోల్‌కతా నైట్ రైడర్స్ 8 మ్యాచ్‌ల్లో 3 మాత్రమే విజయం సాధించి మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఫలితంగా 7వ స్థానంలో కొనసాగుతోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ చివరి నుంచి మూడో స్థానానికి చేరింది. అంటే పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్‌రైజర్స్ ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, 3 మ్యాచ్‌లు గెలిసి 6 మ్యాచ్‌ల్లో ఓడి -1.103 నెట్ రన్ రేట్‌తో కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్ 9 మ్యాచ్‌లకు కేవలం 2 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించి పాయింట్ల పట్టికలో 8 వ స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ 9 మ్యాచ్‌లు ఆడి కేవలం 2 మ్యాచ్‌ల్లో ఆధిక్యం కనబరచి, -1.302 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో మాత్రం చిట్టచివరగా కొనసాగుతోంది. కాగా వాస్తవానికి చివరి నుంచి నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ అవకాశాలకు దాదాపు దారులు మూసుకుపోయనట్లే. కానీ గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తొలి 7 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. ఆ తరవాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించింది. ఈ సీజన్ లో కూడా ఆర్సీబీ మాదిరిగానే ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధిస్తామని హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ ధీమా కనపరుస్తుండటం గమనార్హం. ఈ సీజన్‌లో ఇప్పటికే గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, ముంబై ఇండియన్స్ జట్లు ముందంజలో ఉన్నాయి. వీటిని దాటి పంజాబ్ మినహా ఏ జట్టు కూడా అర్హత సాధించే అవకాశాలు లేనట్లేనని లెక్కలు కడుతున్నారు. వీటిలో ఏయే జట్లు ఎన్ని మ్యాచ్ లు గెలిచి ప్లే ఆఫ్స్ కి వెళ్తాయనేది ఆసక్తికరంగా తయారయింది.

## ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌కు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఎఫ్‌ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్ కోసం రంగం సిద్ధమైంది. థాయ్ లాండ్ వేదికగా ఈనెల జరుగనున్న 27వ రేసింగ్ కోసం హోండా ప్రకటించిన జట్టులో భారత్ నుంచి జోహాన్ రీవ్స్, కెవిన్ కింటాల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆసియాలోనే అత్యంత పోటీ ఉండే రేసింగ్ సర్క్యూట్లలో ఒకటైన ఛజాయ్‌లాండ్ రేసింగ్‌లో జోహాన్, కెవిన్..అంతర్జాతీయ రేసర్లతో పోటీపడనున్నారు. 2025 ఎఫ్‌ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొత్తం ఆరు రౌండ్లు జరుగనున్నాయి. థాయ్‌లాండ్‌లోని చాంగ్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో తొలి రౌండ్ మొదలుకానుంది. కెవిన్ ఇప్పటికే ఏఆర్‌ఆర్‌సీ సీజన్లలో అనుభవం పొందిన రైడర్ కాగా, జోహాన్ మాత్రం తొలిసారి అంతర్జాతీయ టోర్నీలో పోటీపడుతున్నాడు. సీజన్ ఏడు రౌండ్లు కలిగి ఉంటుంది, ప్రతి రౌండ్‌కు రెండు రేసులు నిర్వహించబడతాయి. కాగా ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను మొదటిసారిగా 1996లో నిర్వహించారు, ఇది మోటార్ సైకిల్ రేసింగ్ క్రీడ అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఆసియావ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ 1997లో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోస్కైక్లిస్మ్ (ఇంటర్నేషనల్ మోటార్ సైక్లింగ్ ఫెడరేషన్) ఆమోదం పొందింది. అప్పటి నుండి ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోస్కైక్లిస్మ్ ఆసియా ఖండాంతర ఛాంపియన్‌షిప్‌గా గుర్తించబడింది.

## భారత యువ బాక్సర్ల జోరు.. 43 పతకాలు ఖరారు

**న్యూఢిల్లీ:** జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు పంచ్‌లతో చెలరేగుతున్నారు. ప్రత్యర్థులను అలవోకగా చిత్తు చేస్తూ పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే 39 పతకాలు ఖరారు కాగా శనివారం మరో నలుగురు సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లారు. దాంతో, ఈసారి దాదాపు 43 పతకాలు భారత బాక్సర్ల ఖాతాలో చేరనున్నాయి. జోర్డాన్ వేదికగా ఆసియా బాక్సింగ్ సమాఖ్య నిర్వహిస్తున్న అండర్ 15, అండర్ 17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత కుర్రాళ్లు, అమ్మాయిలు తమ పంచ్ పవర్ చూపిస్తున్నారు. అండర్ 17 పురుషుల విభాగంలో అమన్ సివచ్ (63 కిలోలు), దేవాన్ష్ (80 కిలోలు) తమ తడాఖా చూపించారు. ఐదో రోజు జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఫిలిప్పీన్స్, జోర్డాన్‌కు చెందిన ఆటగాళ్లను మట్టికరిపించారు. మహిళల 60 కిలోల విభాగంలో సిమ్రన్‌జీత్ కౌర్ పంచ్‌కు జోర్డాన్ బాక్సర్ అయా అల్హసనత్ చేతులెత్తేసింది. కనీస పోరాటం చేయకుండానే 50తో చిత్తుగా ఓడిపోయింది. ఇక 70 కిలోల ఫైట్‌లో హిమాన్షు పాలస్తీనా బాక్సర్ చేతిలో పోరాడి ఓడిపోయింది.





## వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో..

# భారత్ క్రీడాకారిణుల ఓటమి

### ముగిసిన శ్రీజ, మనిక, యశస్వి పోరు

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ ట్యూనిస్ కంటెండర్ టోర్నమెంట్‌లో భారత్ రెండో ర్యాంకర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ పోరాలం ముగిసింది. మహిళల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో తొలి రౌండ్‌లోనే ఓటమి పాలైన శ్రీజ, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కే చెందిన సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి క్వార్టర్ ఫైనల్లో ఓటమిపాలైంది. ఇక సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 35వ ర్యాంకర్ శ్రీజ 6-11, 9-11, 8-11తో ప్రపంచ 76వ ర్యాంకర్, స్వీడన్‌కు చెందిన క్రిస్టినా కాల్‌బెర్గ్ చేతిలో పరాజయం చెందింది. 23 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీజ తన సర్వీస్‌లో 12 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 11 పాయింట్లు సాధించింది. భారత్ నంబర్ వన్, ప్రపంచ 30వ ర్యాంకర్ మనిక బత్రా కూడా అనూహ్యంగా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. భారత్‌కే చెందిన దియా చిటాలె 12-10, 5-11, 9-11, 11-4, 11-4తో మనికను బోల్తా కొట్టించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. క్వాలిఫయింగ్ ద్వారా మెయిన్ డ్రాలో అడుగు పెట్టిన దియా 38 నిముషాల్లో మనికను ఓడించింది. తన సర్వీస్ 29 పాయింట్లను సాధించిన దియా ప్రత్యర్థి సర్వీస్‌లో 19 పాయింట్లు సొంతం చేసుకుంది. భారత్‌కే చెందిన మరో ప్లేయర్ యశస్విని ఘోర్పడే తొలి రౌండ్‌లో 7-11, 6-11, 9-11తో జపాన్‌కు చెందిన అనె యుసెవా చేతిలో ఓటమి చవిచూసింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ-సుతీర్థ ముఖర్జీ భారత్ ద్వయం 11-7, 8-11, 8-11, 10-12తో చైనా జంట జు కిహు-యంగ్ హుజి చేతిలో పరాజయం చెందింది. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ-సత్యన్ జ్ఞానశేఖరన్ ద్వయం 11-6, 11-9, 11-9తో సెర్బియి జోడీ దిమిత్రి లెవాజెక్-ఇజబెలాపై గెలిచింది. అయితే అనంతరం క్వార్టర్ ఫైనల్లో శ్రీజ-సత్యన్ 6-11, 11-2, 18-16, 2-11, 4-11తో భారత్‌కే చెందిన మనుష్ షా -దియా చిటాలె చేతిలో ఓడిపోయారు.

## అజ్లాన్ షా కప్‌లో పాక్‌కు నో

### కోలుకోలేని దెబ్బతీసిన మలేసియా హాకీ సమాఖ్య

**న్యూఢిల్లీ:** సుప్రసిద్ధ హాకీ టోర్నమెంట్ అజ్లాన్ షా కప్‌లో పాకిస్థాన్‌కు ఘోరమైన ఎదురు దెబ్బ తగలింది. ఈ టోర్నీలో పాకిస్థాన్ జట్టు ఈసారి పోటీ పడే అవకాశాన్ని కోల్పోయింది. టోర్నీ నిర్వహకులకు పాకిస్థాన్ హాకీ సమాఖ్య (పీహెచ్‌ఎఫ్) బకాయిలు పడటంతో మలేషియా హాకీ సమాఖ్య (ఎమ్‌హెచ్‌ఎఫ్) అహ్వానాన్ని నిలిపివేసింది. దీంతో పాకిస్థాన్ హాకీ జట్టుకు కోలుకోలేని పరాభవం చవిచూసినట్లయింది. రెండేళ్ల క్రితం 2023లో జరిగిన హాకీ టోర్నమెంట్‌కు సంబంధించిన 10,349 డాలర్లు (8,83,582 రూపాయలు) బకాయిలను జోహార్ హాకీ సంఘం (జేహెచ్‌ఏ)కు ఇంకా చెల్లించ లేదు. అందుకే ఈసారి పాకిస్థాన్‌కు అహ్వానాన్ని పంపడం లేదనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు నిర్వహకులు ప్రకటించారు. జోహార్ హాకీ సంఘం నిబంధనల ప్రకారం ఆ లోర్నమెంట్‌లో పాల్గొనే జట్ల సభ్యులకు మాత్రం ఆతిథ్య ఏర్పాట్లు చేస్తారు. అంతేకాని వారి వెంట వచ్చే కుటుంబ సభ్యులు, హాకీ సమాఖ్య ఉన్నతాధికారులు వస్తే బస, స్థానిక రవాణా, ఇతరత్రా ఖర్చులన్నీ వారే భరించాల్సి ఉంటుంది. 2023 అక్టోబరులో జరిగిన టోర్నమెంట్కుఉ సంబంధించి ఆటగాళ్ల కుటుంబ సభ్యులు, హాకీ అధికారులకు అయిన ఖర్చులను చెల్లించ లేదు. ఇందుకు సంబంధించి ఇది వరకే మలేషియా హాకీ, జేహెచ్‌ఏ వర్గాలు పాకిస్థాన్ సమాఖ్యకు లేఖ రాసినప్పటికీ చెల్లింపులు మాత్రం చేయలేదు. కుటుంబ సభ్యులు, సమాఖ్య అధికారులు ఆటగాళ్లకు బస కల్పించిన లగ్జరీ హోటల్స్‌లోనే గడిపారు. దీనిపై జోహార్ సంఘం మలేషియా సమాఖ్యకు తెలపడంతో బకాయిలు రాబట్టేందుకు పాకిస్థాన్ హాకీ సమాఖ్యకు అహ్వానం పంపకూడదని కీలక నిర్ణయం తీసుకుంది.

# రూ.57.5 టన్నుల బంగారం కొనుగోలు చేసిన ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 26:** బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో 2025 ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ విధంగా ప్రపంచ మార్కెట్లో కొనసాగుతున్న అస్థిరత మధ్య రిజర్వ్ బ్యాంక్ తన సురక్షి త ఆస్తుల మొత్తాన్ని పెంచుకుంది. 2017 తర్వాత ఆర్‌బిఐ ఒక సంవత్సరంలో ఇంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేయడం ఇది రెండోసారి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, యుఎస్ డాలర్‌లో హెచ్చుతగ్గులు, యుఎస్ ప్రభుత్వ బాండ్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక కేంద్ర బ్యాంకులు భవిష్యత్తులో ఎటువంటి ప్రమాద పరిస్థితిని నివారించడానికి తమ బంగారు నిల్వలను పెంచుకోవడం అవసరమని భావించ డానికి కొన్ని కారణాలు ఉన్నాయి.



కొత్త డేటా ప్రకారం, మార్చి 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం మొత్తం 879.6 టన్నులకు చేరుకుంది. గత సంవత్సరం ఇదేకాలంలో ఇది 822.1 టన్నులు. ఇటి నివేదిక ప్రకారం, 2021-22లో ఆర్‌బిఐ 66 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీని తరువాత 2023, 2024లలో వరుసగా 35 టన్నులు, 27 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ముఖ్యంగా నవంబర్ 2024లో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డాలర్‌లో చాలా అస్థిరతలు ఏర్పడ్డాయి. ఇది బంగారానికి డిమాండ్‌ను పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గుతున్న దృష్ట్యా, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నా యని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్ర బ్యాంకులు యూఎస్ ట్రెజరీపై ఆధార పడటాన్ని తగ్గించుకుని, బంగారు నిల్వలను పెంచుతున్నాయని నువామా కరెన్సీ, వస్తువుల విభాగాధిపతి సజల్ గుప్తా అన్నారు. భారతదేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా గత సంవత్సరం 8.7 శాతంగా ఉండగా, 2025 ఏప్రిల్ 11 నాటికి 11.8 శాతానికి పెరిగింది. ఈ కాలంలో బంగారం ధరలు 30 శాతానికి పైగా పెరగడంతో రిజర్వ్ బ్యాంక్ తన పెరిగిన బంగారు నిల్వల నుండి ప్రయోజనం పొందింది.

# డిసిబి లాభాలు అప్, ఆర్‌బిఎల్ లాభాలు డౌన్..

**ముంబై, ఫిబ్రవరి 26:** ప్రైవేట్ రంగ డిసిబి బ్యాంకు మార్చితో ముగిసిన త్రైమాసికంలో మెరుగైన పనితీరు చూపించింది. లాభం క్రితం యేడాది ఇదే కాలంతో పోలిస్తే 14శాతం పెరిగి రూ.177 కోట్లకు చేరుకుంది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.156 కోట్లుగానే ఉండడం విశేషం. మొత్తం ఆదాయం రూ.1,581 కోట్ల నుంచి రూ.1,961కోట్లకు వృద్ధి చెందింది. బ్యాంకు స్థూల నిరర్థక రుణ ఆస్తులు (ఎన్‌పిఎలు) 2.99 శాతంగా నమోదయ్యాయి. క్రితం యేడాది ఇదే త్రైమాసికం చివరికి ఇవి 3.23 శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు పెద్దగా మార్పు లేకుండా 1.12 శాతానికి పరిమితమయ్యాయి. క్రితం యేడాది ఇదే కాలంలో ఇవి 1.11 శాతంగా ఉన్నాయి. వాటాదారుల వద్దనున్న ప్రతి షేరుకు రూ.1.35 చొప్పున డివిడెంట్ ఇవ్వాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది. ఇందుకు కంపెనీ వార్షిక సమావేశంలో (ఎజిఎం) వాటాదారులు ఆమోదం తెలిపాల్సి ఉంటుంది. ప్రైవేట్ రంగ ఆర్‌బిఎల్ బ్యాంకు కన్సాలిడేటెడ్ లాభం గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో గణనీయంగా అంటే 76శాతం తగ్గిపోయింది. రూ.89 కోట్ల లాభం నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం రూ.364 కోట్లుగా ఉండగా, 2024 డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.47 కోట్లుగా ఉండడం విశేషం. నికర వడ్డీ ఆదాయం 2 శాతం తగ్గి రూ.1,563 కోట్లుగా నమోదైంది.



రుణాల్లో 7 శాతం వృద్ధి కనిపించింది. ముఖ్యంగా ప్రొవిజన్లు, కంటింజెన్సీలకు కేటాయింపులు రూ.785 కోట్లకు పెరిగిపోవడం లాభాలకు కోత పెట్టింది. క్రితం యేడాది ఇదే త్రైమాసికంలో ఇవి రూ.414 కోట్లుగానే ఉన్నాయి. నికర వడ్డీ మార్జిన్ 5.54 శాతం నుంచి 4.89 శాతానికి తగ్గింది. బ్యాంకు రుణ ఆస్తుల నాణ్యతను గమనిస్తే, స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు)2.6 శాతంగా నమోదయ్యాయి. క్రితంయేడాది ఇదేకాలంలో ఇవి 2.65శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు కూడా 0.74 శాతం నుంచి 0.29 శాతానికి తగ్గాయి. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.695 కోట్ల లాభం నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.1,168కోట్లుగా ఉంది. ప్రతీ షేరుకు రూ.1 చొప్పున డివిడెండ్ పంపిణీకి బోర్డు సిఫారసు చేసింది.

# వాణిజ్యం

# మారుతి రాబడులు రూ.40,920 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకి ఇండియా గతేడాది చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం స్వల్ప వెనకడుగుతో రూ.3,911 కోట్లకు పరిమితమైంది. అధిక వ్యయాలు ప్రభావం చూపాయి. అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.3,952 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.38,471 కోట్ల నుంచి రూ.40,920 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు 8శాతానికిపైగా పెరిగి రూ.37,585 కోట్లకు చేరాయి. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ.135 డివిడెండ్ ప్రకటించింది. ఈ కాలంలో 3శాతం అధికంగా 6,04,635 యూనిట్ల అమ్మకాలు సాధించింది. ఒక త్రైమాసికంకు ఇది కంపెనీ చరిత్రలోనే అత్యధికం. దేశీయ విక్రయాలు 3శాతం వృద్ధితో 5,19,546 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు 8శాతం పెరిగి 85,089గా నమోదయ్యాయి. మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి మారుతీ కన్సాలిడేటెడ్ నికర లాభం 7.5శాతం పుంజుకుని రూ.14,500 కోట్లయింది. 2023-24లో రూ.13,488 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.1,41,858 కోట్ల నుంచి రూ.1,52,913 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో మొత్తం 22,34,266 వాహనాలను విక్రయించింది. వెరసి గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధిక విక్రయాలు, ఎగుమతులను నమోదు చేసింది. దేశీయంగా మందగమనం ఉన్నప్పటికీ పటిష్ట ఫలితాలు సాధించినట్లు కంపెనీ చైర్మన్ ఆర్‌సి భార్గవ్ పేర్కొన్నారు.




# పత్యక్ష పన్ను వసూళ్లు రూ.27.02 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ప్రత్యక్ష పన్ను వసూళ్లలో భారతదేశం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గణనీయమైన వృద్ధిని సాధించింది. స్థూల వసూళ్లు 15.59శాతం పెరిగి రూ.27.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అధిక కార్పొరేట్, నాన్-కార్పొరేట్ పన్ను ఆదాయాలు, సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ (ఎస్‌టిటి) రాబడుల్లో పెరుగుదల నమోదైంది. ఈ పెరుగుదల దేశం బలమైన ఆర్థిక కార్యకలాపాలు, మెరుగైన పన్ను విధానాన్ని ప్రతిబింబిస్తుంది. కార్పొరేట్ పన్ను వసూళ్లు 2024-25లో రూ.12.72 లక్షల కోట్లకు చేరాయి. అంతకు ముందు యేడాది ఇది రూ.11.31 లక్షల కోట్లుగా ఉంది. నాన్ కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.11.68 లక్షల కోట్ల నుంచి 2024-25లో రూ.13.73 లక్షల కోట్లకు పెరిగాయి. కేపిటల్ మార్కెట్లలో కార్యకలాపాలు పెరగడంతో ఎస్‌టిటి రాబడులు రూ.34,192 కోట్ల నుంచి రూ.53,296 కోట్లకు పెరిగాయి. రిఫండ్లను పరిగణనలోకి తీసుకుంటే నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.22.26 లక్షల కోట్లతో 26.04 శాతం పెరిగి రూ.4.76 లక్షల కోట్లకు చేరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.19.60 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 13.57శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఇది ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ చట్టబద్ధమైన రీఫండ్ క్లెయిమ్‌లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేస్తుంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరగడం భారత ఆర్థిక వృద్ధికి సానుకూల సంకేతం. ప్రభుత్వ ఆదాయాన్ని బలోపేతం చేయడం, రుణాలపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు ఇది తోడ్పడుతుంది. అధిక పన్ను ఆదాయాలు మౌలిక సదుపాయాలు, సాంఘిక సంక్షేమం, ఇతర కీలక రంగాలపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడానికి వీలు కల్పిస్తాయి.



# విమాన సంస్థలకు డిజిసిఎ అడ్వైజరీ

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య ద్వైపాక్షిక ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈక్రమంలో భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇటీవల పాకిస్థాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యం లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియే షన్ (డిజిసిఎ) విమానయాన సంస్థలకు పలు సూచనలు జారీ చేసింది. పాక్ గగనతలం మూసి వేత కారణంగా ఎయిర్‌లైన్ కార్యకలాపాలు ప్రభా వితమయ్యాయని డీజీసీఏ పేర్కొంది. అంతర్జాతీయ విమానాల రాకపోకల కు ప్రయాణ సమయం పెరగనున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే విమాన యాన సంస్థలకు పలు అడ్వైజరీలు జారీ చేసింది. విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రయాణికులకు అందించాలని సూచించింది. అంతేకాక విమానాల్లో ప్రయాణికులకు భోజనం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సదుపాయం, కస్టమర్‌కేర్ సర్వీసులతో సహా ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది దేశం అక్కసు వెళ్లగక్కుతూ.. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కన బెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు



# 'ఇవి' విడిభాగాల తయారీలోకి హిండాల్కో..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) విడిభాగాల తయారీ విభాగంలోకి ప్రవేశించినట్లు హిండాల్కో వెల్లడించింది. ఇందుకు సంబంధించి పుణెలోని చకాన్‌లో రూ.500 కోట్లతో తేలికపాటి బ్యాటరీ సొల్యూషన్స్ ఉత్పత్తి కోసం తయారీ ప్లాంటును ప్రారంభించింది. ఎంఅండ్ఎం సంస్థకు 10వేల అల్యూమినియం బ్యాటరీ ఎన్‌క్లోజర్లను కూడా అందించినట్లు కంపెనీ సందర్భంగా తెలిపింది. మహీంద్రాతో కలిసి అభివృద్ధి చేసిన ఈ బ్యాటరీ ఎన్‌క్లోజర్, సాధారణ ఉక్కు డిజైన్లతో పోలిస్తే 40శాతం తక్కువ బరువు ఉంటుంది. వాహన రేంజి సుమారు 8-10 శాతం మెరుగుపడుతుంది. దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకుని దేశీయంగానే అత్యంత నాణ్యమైన అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు చకాన్ ప్లాంటు తోడ్పడగలదని హిండాల్కో ఇండస్ట్రీస్ ఎండి సతీష్ పాయ్ తెలిపారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.